ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 272, పేజీలు : 12 వెల : 6.50

మఠాధిపతి ఆత్మహత్య కేసు: ఇంజినీరింగ్ యువతి అరెస్టు 9లో

భూమివైపుగా దుసుకొస్తున్న ఉపద్రవం

# గ్రామీణ వికాసమే లక్ష్యం



మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్

## ప్రతి పల్లెలో ఇంటి ముంగిటకే ప్రభుత్వం

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఎం జగన్

## 'అమరజీవి' పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహాత్మా గాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే గ్రామీణ వికాసానికి అనేక సంస్కరణలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అవి నీతి,వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు.ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం జగన్‌కు రాష్ట్రాభివృద్ధి నేపథ్యం అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని సాంస్కృతికశాఖ సంచాలకులు మల్లిఖార్జునరావు అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.ప్రతి ఇంటికి ఏదోక ప్రయోజనం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.సమస్యలు,సవాళ్లు ఉన్నా కర్తవ్యం పవిత్రమైందన్నారు. సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. చదువు,వైద్యం, ఆరోగ్యం,వ్యవసాయం కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. వివక్ష,అవినీతికి తావులేకుండా 40 నెలలుగా తమ పాలన కొనగుతోందన్నారు.కులం,మతం,ప్రాంతం,వర్గం పార్టీలనే తేడా చూడకుండా సేవలందిస్తున్నామన్నారు.ప్రతి గ్రామం రూపురేఖలు మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ క్రమంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి దిశగా ≫2





# 'అమరావతి' నుంచి వైదొలగిన సిజెఐ

## విచారణ బాధ్యత నుంచి విత్‌డ్రా అయిన జస్టిస్ లలిత్

## పిటిషన్లు మరో ధర్మాసనానికి పంపాలని సూచన

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పిటిషన్లపై సుప్రీం కోర్టులో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. ఫిర్యాదులపై విచారణకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి(సిజెఐ) విముఖతను వ్యక్తం చేసారు.ఈ పిటిషన్లపై విచారణను మరో ధర్మాసనానికి పంపాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి ఆయన సూచన చేసారు. రాజధాని అంశానికి సంబంధించి ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.తీర్పుపై స్టే కోరింది.దీనిపై కెవియట్ పిటిషన్‌ను రైతులు దాఖలు చేసారు.ఈ పిటిషనులపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ) జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.విచారణ ప్రారంభం కాగానే గతంలో వివిధ అంశాల్లో ఏపీ సీఎం జగన్‌కు జస్టిస్ యుయు లలిత్ తన అభిప్రాయం ఇచ్చిన అంశాన్ని రైతుల తరపు న్యాయవాది ఆర్యమ సుందరం ప్రస్తావించారు.2014లో రాష్ట్ర విభజన సమయంలో సీనియర్ న్యాయవాదిగా ఉన్న సమయంలో జస్టిస్ లలిత్ అమరావతిపై జగన్‌కు ఇచ్చిన అభిప్రాయాన్ని గుర్తు చేసారు.ఈ అంశంపై సిజెఐ స్పందిస్తూ అవునా! ఈ విషయం తనకు తెలియదని, ఏ అభిప్రాయం ఇచ్చానో చెప్పగలరా ? అని రైతుల తరపు న్యాయవాదిని ప్రశ్నించారు.గతంలో జగన్‌కు జస్టిస్ లలిత్ ఇచ్చిన అభిప్రాయం నకళును ధర్మసనానికి రైతుల తరపు న్యాయవాది అందజేసారు.దానిని పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి తాను ఈ కేసును విచారించబోనని తెలిపారు.తమరు కేసును విచారించినా మాకు అభ్యంతరం లేదని సీజెఐకి రైతుల తరపు న్యాయవాది స్పష్టం చేసారు.అయితే ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకుని వచ్చి రైతుల తరపు న్యాయవాది చాలా మంచి పనిచేసారని సిజెఐ వ్యాఖ్యానించారు.ఈ కేసు విచారణ నుంచి తాను వైదొలుగుతున్నట్లు సిజెఐ స్పష్టం చేసారు. పిటిషన్లను తాను సభ్యుడిగా లేని మరో ధర్మాసనానికి పంపించాలని సిజెఐ రిజిస్ట్రీకి సూచించారు.ఈ కేసు తదుపరి విచారణ తేదీని ప్రకటించాలని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు సిజెఐకి విజ్ఞప్తి చేసారు.తాను కేసు విచారణకు విముఖత తెలిపిన తాను తదుపరి విచారణ తేదిని నిర్ణయించడం సరికాదన సిజెఐ వా ఖ్యానించారు.ఈ కేసు విచారణ తేదిని రిజిస్ట్రీ వీలు చూసుకుని ప్రకటిస్తోందని వ్యాఖ్యానించారు.

# పలు జిల్లాల్లో కుండపోత

## నెల్లూరు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతం, ఉత్తర శ్రీలంక తీరంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించిన ఆవర్తన ప్రభావం మరో రెండు రోజులు పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. మంగళవారం నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ≫2



పురస్కార గ్రహీతలతో గవర్నర్ హరిచందన్, సిఎం జగన్ తదితరులు

# మంచి సమాజం కోసం..

## కళలు, సంస్కృతి, వ్యవసాయం, పాత్రికేయ ప్రముఖులకు సత్కారం

## వైఎస్సార్ జీవిత సాఫల్యఅవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న గవర్నర్ హరిచందన్, సిఎం జగన్

## ప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్,ప్రజానటుడు ఆర్.నారాయణమూర్తికి జీవిత సాఫల్య అవార్డులు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబాటు, అణచివేత,పెత్తందారీ పోకడలపై దండయాత్రచేస్తున్న సామాజిక ఉద్యమకారులు, కళాకారులు,పాత్రికేయులు,మహిళా సాధికారత,పారిశ్రామిక దిగ్గజాలకు అవార్డు లను ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు.వారికి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు.మంచి సమాజం కోసం శ్రమిస్తున్న,త్యాగాలు చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందనా న్నరు.రాష్ట్రంలోని ప్రతిభావంతులకు గుర్తింపు నిచ్చేందుకు వీలుగా ప్రతి ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య అవార్డులను అందజేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కళా సాంస్కృతిక,సామాజిక,వైద్య, విద్యాసేవారంగాల్లో అసమాన సేవలను అందించి అతి సామాన్యులుగానే మిగిలి వున్నవారికి తగిన గౌరవం అందిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా స్ధానిక ఎ 1 కన్వెషన్ హాలు రాష్ట్రంలో వరుసగా రెండవ ఏడాది వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు(జీవనసాఫల్య), అచీవ్‌మెంట్(సాఫల్య) అవార్డుల ప్రధానోత్స కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో కలిసి ఈ అవార్డులను సీఎం జగ న్మోహనరెడ్డి ఆయారంగాల్లో ప్రతిభావంతులకు అందజేసారు,వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 30మందికి ప్రభుత్వం అవార్డులనప్రకటించింది.వారికి 20మందికి జీవనసాఫల్య అవార్డులను,మిగిలిన వారికి సాఫల్య పురస్కారాలను అందించింది,రంగాల వారిగా వ్యవసాయంలో అయిదుగురికి, సంస్కృతి సంప్రదాయలకు సంబంధించి అయిదుగురికి, మహిళాసాధికారత,రక్షణ రంగానికి సంబంధించి మూడు,తెలుగుభాషా రంగానికి సంబంధించి ముగ్గురికి,విద్యారంగానికి సంబంధించి నలుగురికి, మీడియా రంగం నుంచి నలుగురికి, వైద్యరంగానికి సంబంధించి అయిదుగురికి,పారిశ్రామికరంగంలో ఒక్కరి అవార్డులను అందిస్తున్నారు.సీఎం జగన్మోహనరెడ్డి ఈఅవార్డులను గత ఏడాదినుంచి మన గ్రామం,వ్యవసాయం, కళలు,సాహిత్యం. సంస్కృతి-సంప్రదాయాలు, సమాజ సంక్షేమం, అభివృద్ధి వంటి రంగాల్లో నిష్ణాతులకు ఈ అవార్డులకు ఎంపిక చేసారు. వ్యవసాయం రంగం,మన గ్రామంవిభాగంలో అచీవ్‌మెంటు అవార్డులు ఆదివాసీ కేష్యునట్ ఫార్మర్స్ ప్రోడ్యూసర్ కంపెనీకి చెందిన ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం వాసి సోడం ముక్కయ్యకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కుశలవ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనీకి చెందిన ఎ.గోపాలకృష్ణ, సీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన అన్నమయ్య మ్యూచువల్ ఎయిడెడ్ సహకార లిమిటెడ్‌కు చెందిన జయబ్బ నాయుడు,అనకాపల్లి ≫2

# పాదయాత్రలకు, సర్కార్‌కు ఏకకాలంలో హైకోర్టు షాక్



## యాత్రను నిలుపుదల చేయాలన్న ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత

## గతంలో ఇచ్చిన తీర్పును సవరించలేమన్న సిజె

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మహా పాదయాత్ర అంశంలో ఇటు ప్రభుత్వానికి, అటు రైతులకు ఏపీ హైకోర్టు ఏక కాలంలో షాకిచ్చింది.గతంలో ఇచ్చిన తీర్పు సవరణ కోరుతూ రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను,పాదయాత్ర నిలిపివేయాలని ప్రభుత్వం తరుపున డీజీపీ వేసిన ఫిర్యాదును ఏపీ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది.రైతులు పాదయాత్రకు సంబంధించి హైకోర్టుకు కొన్ని అభ్యర్ధనలను చేసారు.గతంలో హైకోర్టు సంఘీభావం తెలిపే వారి విషయంలో మినహాయింపులను కోరింది.పోలీసులు గుర్తింపుకార్డులు కావాలని కోరుతున్నారని వివరించింది.పాదయాత్రలో రైతులు వెసులుబాటును అనుసరించి మారుతుంటారని తెలిపింది.అయితే తాము ఇచ్చిన ఆదేశాలను సవరించేది లేదని హైకోర్టు రైతులకు తెలిపింది.తామిచ్చిన తీర్పుకు షరతులుకులోబడి పాదయాత్రజరగాలని హైకోర్టు చెప్పింది.పాదయాత్రలో పాల్గొనే రైతులు డీజీపీ ఇచ్చిన గుర్తింపు కార్డులు లేదా ఇతర అధీకృత గుర్తింపు కార్డునైనా పోలీసులు వచ్చినప్పుడు చూపించాలని రైతులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. సంఘీభావం తెలిపేవారు పాదయాత్రలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వలేమని తెలిపింది.అయితే పాదయాత్రలో మరే రకంగానైనా సంఘీభావం తెలపొచ్చునని సూచించింది. రైతులు కోర్టు నిబంధనలను ≫2

# సచివాలయాలే కేంద్రంగా అభివృద్ధి లక్ష్యాలు



## ఎంపి విజయసాయి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో గ్రామ, వార్డు సచివాలయాలను యూనిట్గా తీసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రగతి అనేది వాస్తవ రూపంలో ఉండాలని, అందమైన అంకెల రూపంలో చూపడం కాదని సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్ధేశం చేశారని అన్నారు. క్షేత్ర స్థాయిలో నిశితపరిశీలన, పర్యవేక్షణ జరగాలని,సమస్యలనుపరిష్కరిస్తూ సిబ్బంది సామర్ధ్యం పెంచేలా పర్యటనలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ 66వ అవతరణ ≫2

# సిఎం ఇంటి ముట్టడి కేసులు 'విత్‌డ్రా'

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన సీఎం జగన్ ఇంటి ముట్టడి కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై నమోదు చేసిన కేసులను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. మంగళవారం ఇందుకు సంబంధించిన కీలక ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తాము అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు వైకాంగ్రెస్ పార్టీ అధినేత హోదాలో సీఎం జగన్మోహనరెడ్డి వాగ్దానం చేసారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సీపీఎస్ రద్దు కాలేదు.దీనిపై ఉద్యోగులు ఉద్యమం కొనసాగిస్తునే ఉన్నారు.ఈ క్రమంలో సెప్టెంబరు1 తాడేపల్లిలోని సీఎం జగన్‌ను ఇంటిని ముట్టడికి ఉద్యోగ సంఘాలు పిలుపును ఇచ్చాయి. ≫2



మంగళవారం మోర్బీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# మోర్బీ బ్రిడ్జి ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన ప్రధాని

## ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మోడీ, సహాయక చర్యలపై సమీక్ష

**మోర్బీ:** గుజరాత్‌లోని మోర్బీలో తీగల వంతెన ప్రమాద స్థలాన్ని మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయకచర్యలను మోర్బీ ఎస్పి కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం మోర్బీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఉన్నారు. ప్రమాదం తనను కలిచివేసిందని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారు. గుజరాత్‌లో పర్యటిస్తున్న ప్రధాని తీగల వంతెన ప్రమాదంతో తన ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌ను మార్చుకున్నారు. అహ్మదాబాద్ రోడ్‌షోను ఇప్పటికే రద్దు చేసుకున్నారు.ప్రధాని రాకకు ముందే ఆ బ్రిడ్జికి మరమ్మతులు చేసిన సంస్థపేరును కనిపించకుండా ప్లాస్టిక్ షీట్‌తో కప్పేయడం గమనార్హం. అది ≫2

# ఎందరో త్యాగాల ఫలితం ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం

## గవర్నర్ హరిచందన్

**విజయవాడ, నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** త్యాగధనులు, స్వాతంత్ర్య సమరయోధులు,సాహిత్యవేత్తలు,కళాకారులకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అనేకమంది కళాకారులు ఉన్నారన్నారు.ఎన్నో కళలు ఉన్నాయన్నారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తదితరుల త్యాగాలు మరువలేని వన్నారు. మధురమైన తెలుగు భాష కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజల సంస్కృతి, సంప్రదాయం ఎంతో విశిష్టత కలిగినవన్నారు.వైఎస్సాఆర్ జీవన సాఫల్య, వైఎస్సాఆర్ సాఫల్య అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ హరి చందన్ మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఎల్లలు దాటా యన్నారు.ఆయా శతాబ్దాల్లో తెలుగు రాజులు సాగించిన వీరోచిత పాలన,పరాయిదేశాల వారిని ఎదుర్కొన్న ఘటనలు మరువలేనివన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసారన్నారు.వారి త్యాగాలకు తగినట్లుగా,వారు ఆశించిన రీతిగా ప్రభుత్వం రాష్ట్రాభ్యున్నతికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రావతరణకు సుదీర్ఘకాలం అమరణ దీక్షను చేసి అశువులు బాసిన అమరజీవి పొట్టిశ్రీరాములు అమరత్వం స్పూర్తిదాయకమన్నారు.



అమరజీవులు పొట్టి శ్రీరాములు,వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

వైద్యవృత్తిని చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విశేషకృషి చేసారన్నారు.ఆయన వ్యవసాయం,విద్యారంగాల అభ్యున్నతికి చేపట్టి అమలు చేసిన కార్యచరణ ఎన్నటికి మరువలేనిదన్నారు.ఆరోగ్యశ్రీ,108 అత్యవసరవైద్యసేవల కార్యక్రమం మరువలేనివన్నారు.ఆయన జలయజ్ఞం కార్యక్రమం ద్వారా సాగునీటి వనరులఏర్పాటుకు అంకితభావంతో కృషి చేసా రన్నారు. ఆయన పేరిట వివిధరంగాల్లో అసమాన సేవలు ≫2

# మోర్బీ బ్రిడ్జి దుర్ఘటనపై 'సుప్రీం'లో పిటిషన్ 9లో



సిఎం జగన్‌కు తాను స్వయంగా చిత్రీకరించిన అమరజీవి పొట్టిశ్రీరాములు,రాష్ట్రాభివృద్ధి చిత్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు అందిస్తున్న సాంస్కృతిశాఖ డైరెక్టర్ మల్లిఖార్జునరావు

# గ్రామీణ వికాసమే లక్ష్యం

≫ అడుగులు వేస్తున్నామన్నారు.గతంలో చదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయన్నారు.విద్య ప్రతి ఒక్కరి హక్కుగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ప్రతి పేదవాడు చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.పేదలకు అమ్మఒడి పథకం తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా పథకం,ఆరోగ్య,పెన్షన్లు పెంపు తీసుకున్నా ఇవన్నీ అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు.30లక్షల కుటుంబాలకు ముందుగా చెప్పుకున్నట్లే ఇళ్ళస్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు.ఇందుకు కొందరు అడ్డంకిగా మారుతున్నారు.పేదలు ఎప్పటికి పేదలుగా మిగిలిపోవాలని ఆలోచిస్తున్నారన్నారు.అయినప్పటికి వారిఇళ్ళ స్థలాల పట్టాలను ఇస్తున్నామన్నారు.గ్రామ,వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కుడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు.పూర్తి ఫీజు రీయింబర్సుమెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కుడా అప్పులు పాలు కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు..గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కూడా ఎవ్వరికి మిస్‌కాకుండా అమలు జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇప్పటికి 65 ఏళ్ళుగా రాష్ట్రంలో 32 లక్షల నిరుపేదకుటుంబాలున్నాయి.గతంలో పిల్లల చదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం నుంచి వారికి హక్కుగా దక్కాల్సిన సేవలను కుడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నా యన్నారు.ఇప్పుడు పేదలు రాష్ట్రంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు కల్పించామన్నారు.వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్,హెచ్‌యుఎల్,ఐటీసీ, రిలయెన్స్,అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు.ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్ళవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు.ఈబీసీ నేస్తం ద్వారా ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ఆరోగ్యశ్రీలో 3500 వరకు సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు.వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఆ మహిళలకు సహాయం అందిస్తున్నామన్నారు.వారి రుణాలు నాలుగేళ్ళలో పూర్తిగా చెల్లిస్తామన్నారుఇవన్నీ ఒక వైపు చేస్తూనే వారు భావితరంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టామన్నారు. ప్రతి పాఠశాల్లోను ఇంటర్నెట్,డిజిలైటేజన్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ప్రతి పాఠశాలల్లో 10 రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచినీరు. టాయిలెట్లు. ప్రహరీలు,లైట్లు,కిచెన్,ఇంగ్లీషు ల్యాబ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు, తొలి దశలో 15,715 పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు..ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వాటిలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడుతో పూర్తిమార్పులు చేయబోతున్నామన్నారు.సమగ్ర సర్వే,భూరక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.దిశ యాప్‌కు విస్తృతంగా ప్రచారం ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత,ఆర్కే రోజా,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిసమీర్‌శర్మ,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంచి సమాజం కోసం..

≫ జిల్లా సబ్బవరం గ్రామాని చందిన అమృతఫల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చందిన కెఎల్ఎన్ మౌక్తికకు, చిత్తూరు జిల్లా కట్టమంచి బాలకృష్ణారెడ్డికి లభించాయి,కళలు,సాంస్కృతిక విభాగంలో కళా తపస్వి కె.విశ్వనాథ్, నటుడు ఆర్,నారాయణమూర్తికి జీవిత కాల పురస్కారాలను ప్రకటించారు. రంగస్థల కళాకారుడు నాయుడు గోపికి కలంకారీ నిపుణుడు పిచుక శ్రీనివాస్.ఉదయగిరి ఉడెన్ కట్లరీ తయారీ దారిలో ప్రసిద్ధి చెందిన షేక్ గౌసియా బేగంకు అచివ్‌మెంటు అవార్డులను ప్రకటించారు.సాహిత్య సేవలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఎమెస్కో ప్రచురణాలయానికి,రచయిత శాంతి నారాయణకి జీవిత కాల సాఫల్య పురస్కారాలు లభించాయి. మహిళా సాధికారత- రక్షణ విభాగంలో ఉయ్యూరుకు చెందిన ప్రజ్వల ఫౌండేషన్ సునీతా కృష్ణన్‌కు జీవిత కాల పురస్కారం లభించింది,.దిశ-పోలిసింగ్‌లో రవాడ జయంతి,ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ,రాయుడు సుబ్రహ్మణ్యం, హజత్రయ్య, పి.శ్రీనివాసులకు ఉమ్మడిగా అచివ్‌మెంట్ అవార్డు లభించింది.వీరు దిశ యాప్‌కు సమాచారం అందిన వెంటనే నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకుని ఒక బాలికను కాపాడినందుకు ఈ అవార్డు లభించింది.విద్యారంగంలో మదనపల్లి రిషివ్యాలీ విద్యాసంస్థకు,కావలి జవహర్ భారతీ విద్యాసంస్థకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి,వ్యక్తిత్వ వికాసం,ఆలోచనా విధానంలో బివి పట్టాబిరామ్‌కు జీవన సాఫ్యల పురస్కారం లభించింది.బ్యాంకింగ్ రంగంలో నంద్యాలకు చెందిన దస్తగిరి రెడ్డికి అచివ్ మెంట్ అవార్డు లభించింది.మీడియారంగంలో సీనియర్ పాత్రికేయులు బండారు శ్రీనివాస రావు, సతీష్‌చందర్,మంగు రాజగోపాల్,ఎంఈవీ ప్రసాద్‌రెడ్డికి జీవనసాఫల్య పురస్కారాలు లభించాయి, వైద్యరంగంలో ఏఐజీకి చెందిన డాక్టర్ బి,నాగేశ్వరరెడ్డికి,భారత్‌బయెటిక్‌కు చెందిన డాక్టర్ కృష్ణా ఎల్లా,సుచిత్ర ఎల్లాలకు,శాంతా బయోటిక్‌కు చెందిన డాక్టర్ వర ప్రసాద్‌రెడ్డికి,.అపోలో ఆస్పత్రుల వ్యవస్థాపకుడు ప్రతాన్,సి,రెడ్డి,ఎల్‌విప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూటకు చెందిన గుళ్ళపల్లి నాగేశ్వరరావుకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. జీవన సాఫ్యలతా అవార్డు గ్రహీతలకు జ్ఞాపికతో పాటుగా రూ.10లక్షలు,అచివ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.అయిదు లక్షల నగదు అందజేసారు.అవార్డులు పొందిన వారిలో దాదాపు అందరు నేరుగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సీఎం జగన్‌లచేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.కళా తపస్వి కె.విశ్వనాథ్ తరపున ఆయన కుమారుడు అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసీయ గవర్నర్,తన అమ్మ (శ్రీమతి వైఎస్ విజయమ్మ), ఎందరో మహానుభావుల మధ్య, సామాన్యులుగా ఉన్న అసామాన్యులు మధ్య సమయం గడుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందరో మహానుభావులు అందరికి వందనాలంటూ సభికులకు సీఎం జగన్ అభినందనలను తెలిపారు. తన తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున, తెలుగు జాతి తరపున అందరికి వందనాలన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.దేశ అత్యున్నత అవార్డుల తరహాలోనే ఇక పై ఏటా జీవన సాఫల్య,సాఫల్య అవార్డులు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏటా వివిధ రంగాల్లో గొప్పవారిని, మంచివారిని దేశంలోని అత్యున్నత అవార్డులైన పద్మశ్రీ, పద్మభూషణ్, భారతరత్న వంటి అవార్డులిచ్చి సత్కరిస్తుందన్నారు. మనందరి ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమమే చేపట్టిందన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి అవార్డులు కూడా ఇస్తే బాగుంటుందని పలు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ అవార్డులను నెలకొల్పడం జరిగిందన్నారు. డా. వైఎస్సార్ రాజశేఖరరెడ్డి నిండైన తెలుగుదనంతో కూడిన హుందాతో వ్యక్తిత్వమన్నారు. ఆయన పేరుమీద రాష్ట్ర స్థాయిలో అత్యున్నత పౌర పురస్కారాలను ఇవ్వాలని వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులు ఇస్తున్నామని ప్రకటించామన్నారు. ఇందులో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించిన వారికి రూ.10లక్షలు, కాంస్య విగ్రహం, మొమెంటో, యోగ్యతాపత్రం ఇస్తున్నాం. అచీవ్‌మెంట్ అవార్డులు పొందిన వారికి రూ.5 లక్షలు, కాంస్యవిగ్రహం, ప్రతిపనిలోను పారదర్శకతతోగర్వంగా మరోసాని ఇంకో విషయం చెబుతున్నాను. ఈ అవార్డుల ఎంపికలో కూడా కులం చూడలేదు. మతం చూడలేదు. ప్రాంతం చూడలేదు. చివరికి వారి రాజకీయ పార్టీలను రాజకీయ భావాలను కూడా చూడలేదన్నారు. మీ అందరి కుటుంబ సభ్యుడిగా,మీ వాడిగా తెలుగుజాతిలో మాణిక్యాలను, మకుటాలను, మహానుబావుల్ని ఈ రకంగా సత్కరించడాన్ని దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మీ అందరికి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను అని సిఎం వైఎస్ జగన్ తన ప్రసంగం ముగించారు.

# సచివాలయాలే కేంద్రంగా అభివృద్ధి లక్ష్యాలు

≫ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర సాధనకై అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని అన్నారు. ఆ మహనీయుని గుర్తు చేసుకుంటూ అభివృద్ధి, శ్రేయస్సు, సంక్షేమం, సామాజిక న్యాయంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. కేసీఆర్ పై ఎత్తుకు నారా బాబు పిరికితనంతో లొంగిపోయాడని, పలాయనం చిత్తగించాడని రామోజీ తన సొంత పేపర్లోనే కీర్తించారని గుర్తుచేశారు. తప్పు చేయకపోతే నక్కజిత్తుల నారా భయపడాల్సిన అవసరం ఏముంది అన్నారు. ఫోన్ సంభాషణల్లో చంద్రబాబు అడ్డంగా పట్టుబడ్డా, ప్రత్యక్ష ఆధారాలు లేవని కొత్త పలుకు లో సరికొత్తగా సమర్థింపులు చేశారని అన్నారు. ఇంత జరిగినా అప్పుడప్పుడు పుట్టల్లో నుంచి కలుగుల్లో నుంచి తలలు బయటపెట్టి విషనాలుకలు చాచే ప్రయత్నం మాత్రం ఇంకా తెలంగాణలో మానుకోవడం లేదని అన్నారు.



పురస్కారాలు అందుకుంటున్న ఆర్.నారాయణమూర్తి, కళా తపస్వి విశ్వనాథ్ తరపున అవార్డు స్వీకరిస్తున్న ఆయన కుమారుడు

# ఎందరో త్యాగాల ఫలితం ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం

≫అందించిన వారికి పురస్కారాలను,నగదు బహుమతిని అందించడం అభినందనీయమన్నారు.ఈ అవార్డులు అందుకున్న వారందరికి అభినందనలు తెలుపుతున్నానన్నారు.ఆయా రంగాల్లో ఎంతో కాలం నుంచి గుర్తింపు పొందని వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులను ప్రభుత్వం ఇప్పుడు గుర్తించడం అభినందనీయమన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ వేదికపై నుంచి వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య అవార్డులను పోందిన వారికి గవర్నర్ హరిచందన్ అవార్డులను అందజేసారు.రాష్ట్రంలో విద్యా,వైద్య,వ్యవసాయరంగాల్లో అనేక సంస్కరణలను చేపట్టినట్లు తెలిపారు,గవర్నర్ ప్రసంగానికి ముందు సభావేదికపై నున్న అమరజీవులు పొట్టి శ్రీరాములు,వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు.రాజ్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాల్లోను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పాల్గొన్నారు.అమరజీవి పొట్టిశ్రీరాముల చిత్రపటానికి ఆయన నివాళిని అర్పించారు.

# సిఎం ఇంటి ముట్టడి కేసులు 'విత్‌డ్రా'

≫ సీఎంజగన్ ఇంటి ముట్టడికి ఉద్యోగులు రాకుండా పోలీసులు ఎక్కడిక్కడ ఉద్యోగులను అరెస్ట్ చేసారు. కొందరు ఉద్యోగులపై కేసులు నమోదు చేసారు.ఈ కేసులపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ కేసుల వ్యవహారంపై ఉద్యోగుల కోరికపై రాష్ట్ర ప్రభుత్వం పునారాలోచన చేసింది.అందులో భాగంగానే కేసులను ఉపసంహారించుకుంటున్నట్లుగా మంగళవారం ప్రకటించింది.

# పలు జిల్లాల్లో కుండపోత

≫ పలుచోట్ల వర్షాలు దంచి కొడుతున్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి, గూడూరు, సుళ్లూరుపేటలో కుండపోత వర్షం, అద్దంకిలో ఓ మోస్తరు వర్షం కుర వడంతో పలు ప్రాంతాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. సోమవారం రాత్రి నుంచి నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కావలి, వెంకటాపురం, కొవ్వూరు, గూడూరు, ఆత్మకూరు, సుళ్లూరుపేటలో అత్యధికంగా వర్షాలు పడ్డాయి. దీంతో జనజీవనం స్థంభించిపోయింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరోరెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. నెల్లూరు జిల్లాకు ఆరంజ్ అలెర్ట్ ప్రకటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. రేపల్లె, నిజాంపట్నం మండలాలు కుండపోత వర్షాలకు చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. బాపట్ల జిల్లాలోని చీరాల, పర్చూరు, చిన్న గంజాం, ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అద్దంకిలో ఓమోస్తరు వర్షం కురిసింది. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అటు గుంటూరులోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి.

# హైకోర్టు షాక్

≫ పాటించకుంటే పాదయాత్ర రద్దుకు డీజీపీ తమను సంప్రదించవచ్చునని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఇదే సందర్భంలో రైతుల పిటిషన్‌తో పాటుగా మహా పాదయాత్రను నిలుపుదల చేయాలని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు కొట్టేసింది.

## వారం - వర్జ్యం

2-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి

నవమి రా.10-24; ధనిష్ఠ తె.3-39

వర్జ్యం ఉ.08-56 ల 10-25

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** వ్యవసాయదారులకు సామాన్యం. విద్యార్థులకు బాగుంటుంది.

**కర్కాటకం:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలు.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. తీర్థయాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది.

**కన్య:** ఆలోచనలు అస్థిరంగా ఉంటాయి. కుటుంబంలో వివాదాలకు ఆస్కారం.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృథా కాలక్షేపం మంచిది కాదు.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ఆలోచనలు ఫలిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

ప్రపంచంలో

మొత్తం బాధితులు 63.58కోట్లు

మరణాలు-65.95 లక్షలు

దేశంలో

తాజా కేసులు - 1043

మరణాలు - 50

తెలంగాణలో

తాజా కేసులు- 71

మృతులు -0

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:159 | DAY - KUIL SERIES Dr No:159 |
| 1st Prize Rs.100000/- 854671 | 1st Prize Rs.100000/- 326309 |
| 2nd Prize Rs.7000/- 59274 | 2nd Prize Rs.7000/- 29606 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07233 23146 44915 54742 60577 | 05019 16215 23564 37340 42861 |
| 66259 69672 80237 83802 94679 | 53183 59296 67127 82232 95196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0980 1477 3133 3189 4288 4965 5657 | 1549 1640 2352 3421 3866 5581 6317 |
| 6472 7375 7813 | 7099 7663 8820 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0179 0656 1939 4656 5005 5822 6450 | 1243 1877 1913 3206 3268 3914 5715 |
| 7164 7280 8709 | 5731 6087 7931 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 0816 1692 3618 4905 6685 8917 | 0081 1586 2807 4171 6047 7956 9393 |
| 0051 0847 1980 3733 4988 6708 8945 | 0137 1607 2964 4388 6124 7957 9419 |
| 0076 0857 2048 3748 5073 6811 9034 | 0255 1674 3020 4825 6162 8168 9614 |
| 0093 0887 2084 3769 5167 6909 9102 | 0367 1758 3181 4925 6163 8303 9621 |
| 0121 1097 2633 3951 5234 7193 9167 | 0388 1771 3440 5009 6256 8492 9625 |
| 0169 1193 2639 4036 5372 7410 9211 | 0469 1825 3468 5158 6279 8538 9731 |
| 0200 1231 2643 4079 5434 7438 9250 | 0625 1871 3495 5187 6310 8539 9758 |
| 0217 1284 2800 4179 5470 7597 9353 | 0715 1892 3526 5353 6436 8760 9772 |
| 0243 1491 2861 4295 5940 7621 9525 | 0926 2039 3635 5500 6478 8926 9903 |
| 0250 1501 2915 4477 6030 7757 9600 | 0948 2070 3695 5537 6742 9050 9987 |
| 0325 1620 3174 4534 6071 8448 | 1136 2178 3881 5567 7050 9072 |
| 0389 1626 3184 4753 6113 8588 | 1163 2257 3970 5721 7138 9178 |
| 0501 1634 3267 4794 6190 8637 | 1222 2442 4093 5816 7231 9229 |
| 0694 1640 3271 4862 6227 8789 | 1251 2658 4101 5849 7474 9278 |
| 0728 1659 3540 4899 6618 8792 | 1560 2797 4136 5870 7904 9392 |

## ROSA DEER SUPER TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:159 | DAY - DEER SERIES Dr No:159 |
| 1st Prize Rs.100000/- 647835 | 1st Prize Rs.100000/- 785493 |
| 2nd Prize Rs.7000/- 61575 | 2nd Prize Rs.7000/- 10902 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04125 04207 06468 34620 36371 | 04166 19349 26973 44802 56950 |
| 50740 57848 66065 67541 90453 | 58768 60616 72784 78025 97521 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0299 1421 2554 4341 5843 6399 7217 | 1701 2214 2409 3349 6338 6610 8556 |
| 7846 7951 9951 | 8963 9788 9976 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0087 0529 1491 3800 4663 4814 5330 | 0390 0576 0581 0895 1901 3485 5148 |
| 7288 8079 9671 | 6891 8747 8796 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1840 3096 4693 6497 7995 9093 | 0004 1158 2357 4009 5262 7341 9026 |
| 0083 1867 3121 4735 6716 8032 9175 | 0044 1167 2421 4046 5303 7399 9054 |
| 0136 2230 3234 4815 6899 8066 9625 | 0170 1437 2428 4070 5551 7449 9076 |
| 0390 2246 3285 4894 6949 8262 9637 | 0196 1515 2749 4131 5757 7653 9130 |
| 0451 2361 3337 5127 7055 8332 9672 | 0218 1567 2803 4236 5850 7862 9300 |
| 0483 2399 3396 5238 7096 8396 9705 | 0248 1617 2822 4390 6056 7882 9517 |
| 0512 2430 3421 5248 7164 8409 9777 | 0395 1642 2944 4447 6312 8233 9582 |
| 0909 2582 3570 5281 7402 8504 9792 | 0614 1673 3021 4536 6493 8270 9664 |
| 0967 2586 3603 5354 7424 8601 9922 | 0623 1763 3135 4574 6494 8277 9734 |
| 1001 2747 3715 5361 7644 8741 9986 | 0690 1772 3176 4613 6671 8638 9803 |
| 1018 2785 3847 5374 7657 8840 | 0714 1800 3483 4779 6822 8668 |
| 1345 2928 4002 5512 7825 8897 | 0770 1891 3754 4909 6828 8673 |
| 1350 2979 4164 5514 7858 8929 | 1033 1955 3844 4924 7059 8770 |
| 1572 3031 4213 6062 7910 9076 | 1040 1956 3911 5035 7130 8798 |
| 1612 3082 4515 6409 7943 9079 | 1143 2238 4003 5188 7186 8955 |

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:159 | DAY - VAIRAM SERIES Dr No:18 |
| 1st Prize Rs.100000/- 416132 | 1st Prize Rs.50000/- 198217 |
| 2nd Prize Rs.7000/- 96574 | 2nd Prize Rs.7000/- 89119 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00379 01518 09046 23880 54847 | 02884 43176 45115 52457 62238 |
| 77875 86567 95632 96747 98765 | 65096 70153 85750 91150 94916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0759 1218 1394 1489 1528 1554 3529 | 0812 1929 2374 3782 4336 5082 8931 |
| 6043 7402 9507 | 9062 9218 9887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1018 4031 4952 5688 5722 5807 6882 | 1254 1570 1591 2944 3217 5236 5333 |
| 7517 7896 9718 | 5421 5663 8877 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 0986 2472 4483 6284 7555 9149 | 0096 0875 2461 3840 5660 7272 8733 |
| 0098 1272 2555 4629 6588 7558 9234 | 0120 1350 2712 4311 5706 7339 8938 |
| 0316 1307 2619 4693 6602 7769 9254 | 0123 1388 2789 4392 5713 7470 9120 |
| 0328 1436 2849 4927 6662 7929 9296 | 0204 1536 2949 4490 6159 7498 9127 |
| 0353 1505 2878 5087 6746 7956 9484 | 0221 1552 3026 4698 6416 7506 9401 |
| 0375 1584 3021 5094 6864 7978 9674 | 0311 1569 3110 4699 6525 7704 9600 |
| 0426 1632 3277 5314 6867 8184 9707 | 0451 1623 3150 4851 6550 7802 9618 |
| 0475 1764 3549 5593 7006 8327 9807 | 0499 1780 3258 4972 6565 7897 9661 |
| 0495 1765 3693 5599 7021 8427 9847 | 0604 1846 3297 5044 6614 8007 9701 |
| 0581 1876 3787 5719 7072 8578 9852 | 0612 1866 3405 5077 6831 8039 9953 |
| 0607 1923 3958 5729 7102 8697 | 0733 2216 3672 5299 6972 8290 |
| 0672 1978 3986 5790 7373 8726 | 0831 2330 3711 5404 7096 8323 |
| 0721 2091 4153 5921 7384 8810 | 0841 2395 3735 5543 7097 8426 |
| 0847 2271 4174 6134 7491 8836 | 0847 2412 3740 5551 7129 8460 |
| 0936 2347 4235 6188 7533 8952 | 0849 2448 3817 5598 7156 8675 |

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:159 | DAY - MANI SERIES Dr No:18 |
| 1st Prize Rs.50000/- 185787 | 1st Prize Rs.50000/- 523900 |
| 2nd Prize Rs.7000/- 01779 | 2nd Prize Rs.7000/- 69096 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00305 05057 25899 42775 50205 | 02902 09808 23402 36428 44026 |
| 50466 60974 81167 85193 94093 | 64373 65080 69069 71973 87102 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0706 1218 1356 6493 6843 7145 8263 | 1273 1800 2086 2781 2800 2821 4395 |
| 8265 8442 9002 | 4812 7262 9056 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1416 3836 3857 5136 5233 6260 6731 | 2052 2272 2777 3873 4521 6094 8637 |
| 6801 7499 8989 | 9313 9425 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0200 1377 3377 4437 5342 7476 8208 | 0032 1266 3797 5253 6065 8179 9394 |
| 0478 1692 3430 4444 5577 7670 8335 | 0035 1456 3821 5267 6245 8223 9400 |
| 0486 1825 3583 4551 5713 7689 9179 | 0145 1649 3827 5291 6347 8301 9498 |
| 0521 1917 3603 4565 6082 7743 9201 | 0251 1767 3847 5430 6376 8558 9516 |
| 0541 2114 3638 4594 6151 7747 9243 | 0388 1788 3886 5561 6738 8625 9697 |
| 0600 2134 3731 4643 6170 7918 9307 | 0453 1917 4046 5575 6817 8693 9748 |
| 0625 2314 3750 4662 6182 8019 9415 | 0532 2184 4048 5640 6925 8729 9793 |
| 0656 2413 3864 4669 6578 8023 9511 | 0586 2193 4470 5660 7371 8885 9833 |
| 0685 2492 3949 4806 6620 8029 9715 | 0784 2500 4670 5731 7547 8899 9843 |
| 0696 2534 3970 4907 6624 8043 9874 | 0831 2569 4828 5734 7594 8907 9971 |
| 0702 2587 3987 4946 6652 8058 | 0991 2630 5043 5747 7757 9044 |
| 0843 2801 4181 5128 6793 8136 | 1005 3063 5084 5804 7902 9260 |
| 1033 3044 4220 5175 7120 8156 | 1215 3113 5115 5828 7983 9265 |
| 1127 3253 4255 5179 7141 8191 | 1242 3312 5149 5952 8139 9362 |
| 1187 3301 4306 5293 7165 8199 | 1254 3315 5206 6013 8150 9386 |

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:159 | DAY - VISHNU SERIES Dr No:159 |
| 1st Prize Rs.50000/- 754301 | 1st Prize Rs.50000/- 838406 |
| 2nd Prize Rs.7000/- 34895 | 2nd Prize Rs.7000/- 56130 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01548 09129 15851 24797 26795 | 31830 50015 58834 62911 65962 |
| 54454 55095 88615 92086 98594 | 84031 87126 88934 89613 92799 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0931 1362 3518 3750 4861 5064 5420 | 1248 1754 4504 5420 7409 7800 8129 |
| 5548 5558 5710 | 8760 9596 9634 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0989 1655 1738 3003 4921 4966 5183 | 0007 0010 0649 1492 3021 4309 5195 |
| 5862 6782 9959 | 5308 6919 8350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1444 2438 4074 6089 7678 9322 | 0014 1873 3101 5068 6611 7725 9461 |
| 0144 1465 2442 4478 6480 7806 9338 | 0152 1895 3546 5451 6654 7746 9554 |
| 0327 1706 3392 4562 6481 8028 9344 | 0222 1987 3641 5594 6833 7849 9597 |
| 0391 1753 3400 4569 6574 8087 9356 | 0245 2059 3664 5607 7007 7891 9604 |
| 0581 1818 3455 4640 6622 8109 9397 | 0286 2117 3698 5859 7027 7916 9699 |
| 0651 1843 3459 4804 6631 8248 9423 | 0666 2199 3808 5887 7066 7943 9708 |
| 0898 1923 3484 4978 6766 8314 9497 | 0807 2489 3933 5925 7135 8127 9754 |
| 0901 1952 3623 5099 6824 8428 9677 | 0937 2556 4273 5932 7153 8322 9807 |
| 0973 1984 3730 5417 6826 8462 9846 | 1081 2619 4399 6040 7284 8332 9842 |
| 1063 2048 3807 5608 7089 8583 9921 | 1158 2627 4494 6199 7292 8385 9903 |
| 1075 2052 3831 5730 7271 8941 | 1425 2723 4500 6250 7298 8404 |
| 1124 2214 3849 5944 7306 8953 | 1644 2862 4592 6289 7314 8667 |
| 1247 2270 3872 5950 7381 9049 | 1655 2916 4648 6424 7356 8923 |
| 1317 2355 4021 5954 7449 9059 | 1747 2993 4726 6481 7420 9080 |
| 1349 2393 4026 6073 7629 9151 | 1838 2994 5062 6512 7426 9179 |

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:01/11/22

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:159 | DAY - LION SERIES Dr No:18 |
| 1st Prize Rs.50000/- 735122 | 1st Prize Rs.50000/- 612218 |
| 2nd Prize Rs.7000/- 68200 | 2nd Prize Rs.7000/- 45913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13454 24603 35620 46204 57802 | 12831 23500 34737 45365 56594 |
| 68728 79902 81229 81644 92317 | 67822 78325 78779 89447 91562 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1893 2229 4873 5119 5261 6766 7397 | 0131 1310 2828 3089 4074 6045 6101 |
| 8901 8940 9628 | 7701 8208 8606 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2805 3121 4247 4534 4902 5899 9135 | 0059 1552 3822 4563 5284 5374 5828 |
| 9245 9468 9472 | 6609 8126 9214 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0545 2001 3166 5028 6028 7668 9413 | 0051 1046 2346 4134 5752 7439 9029 |
| 0572 2029 3190 5041 6184 7874 9415 | 0062 1202 2670 4239 5754 7488 9090 |
| 0731 2108 3460 5044 6376 7927 9426 | 0076 1270 2832 4434 5772 7632 9211 |
| 1049 2345 3548 5074 6465 8067 9469 | 0123 1354 2908 4554 6061 7664 9267 |
| 1104 2415 4006 5167 6503 8177 9627 | 0147 1517 2932 4668 6159 7781 9522 |
| 1124 2423 4081 5225 6612 8231 9760 | 0407 1648 3005 4729 6312 7802 9704 |
| 1125 2514 4190 5325 6623 8247 9910 | 0412 1680 3028 4793 6346 7860 9728 |
| 1167 2532 4231 5539 6639 8305 9913 | 0415 1770 3387 4928 6500 8032 9730 |
| 1223 2789 4579 5665 6662 8734 9964 | 0545 1844 3459 4944 6558 8283 9884 |
| 1271 2802 4673 5804 6908 8823 9967 | 0575 1957 3542 4981 6571 8342 9956 |
| 1289 2941 4790 5878 7080 8944 | 0731 2040 3632 5055 6832 8371 |
| 1535 2974 4800 5937 7206 8949 | 0822 2064 3744 5150 6922 8424 |
| 1725 3034 4859 5970 7288 8959 | 0883 2093 3745 5610 7026 8597 |
| 1788 3052 4910 5975 7488 9195 | 0908 2327 3872 5693 7414 8866 |
| 1895 3094 4925 6003 7612 9382 | 1019 2334 4109 5720 7424 8994 |

# మోర్బీ బ్రిడ్జి ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన ప్రధాని

≫ పసిగట్టిన ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. మరోవైపు వంతెన ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి ప్రధాని వస్తున్నారని తెలిసి మోర్బీ ప్రభుత్వ ఆస్పత్రికి హుటాహుటిన మరమ్మతులు చేయించారు.

**మరమ్మతుల కంపెనీపై కేసు నమోదు, 9మంది అరెస్ట్ :** తీగల వంతెన మరమ్మతుల బాధ్యతను 2022 నుంచి 2037 వరకు ఒరేవా అనే వాచ్‌ల తయారీ కంపెనీకి చెందిన అజంతా మాన్యుఫ్యాక్షరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు మోర్బీ మున్సిపాలిటీ అప్పజెప్పింది. ఆ కంపెనీ ఈ ఏడాది మార్చిలో మరమ్మతులు ప్రారంభించి అక్టోబర్ 26న పూర్తి చేసింది. ఒప్పందంమేరకు మరమ్మతుల ఖర్చులను రాబట్టుకునేందుకు సందర్శకుల నుంచి రూ.17 చొప్పున టికెట్ల రూపంలో వసూలు చేస్తోంది. త్వరగా ఖర్చులు రాబట్టుకోవాలన్న ఉద్దేశంతో 125మందిని మాత్రమే మోయగలిగే సామర్థ్యమున్న వంతెనపైకి 500మందికి అనుమతించడం వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. అంతేగాక కొందరు ఆకతాయిలు వంతెనను అటూఇటూ ఊపేందుకు ప్రయత్నించడంకూడా సిసిటివి ఫుటేజీల్లో రికార్డయింది. మరమ్మతులు చేపట్టిన సంస్థలపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. నిర్వాహకులు మరమ్మతులు సరిగా చేపట్టలేదని, నాణ్యతా పరీక్షలు నిర్వహించలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 9మందిని అరెస్ట్ చేశారు. వారిలో ఒరేవా కంపెనీ మేనేజర్లు ఇద్దరు, ఇద్దరు టికెట్ల విక్రేతలు, ఇద్దరు మరమ్మతుల కాంట్రాక్టర్లు, ముగ్గురు సెక్యూరిటీ గార్డులున్నారు.

**141కి చేరిన మృతులు, మరో 100మందికిపైగా గల్లంతు :** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై బ్రిటీష్ కాలంనాటి తీగలవంతెన ఆదివారం సాయంత్రం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 141మంది మరణించారు. వందలమంది గాయపడ్డారు. పలువురు నదిలో కొట్టుకుపో యారు. వారి ఆచూకీ కోసం రాష్ట్ర,జాతీయ విపత్తు సహాయక సిబ్బంది ఇంకా గాలిస్తున్నారు. గాలింపు పూర్తయ్యే సరికి మరోవందమంది వరకూచనిపోయినట్లు నిర్ధారణఅయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు.

# శరణార్థుల వలసలను దండయాత్రగా అభివర్ణించిన బ్రిటన్ హోంమంత్రి బ్రేవర్మన్

**లండన్:** బ్రిటన్ హోంమంత్రి, భారత సంతతికి చెందిన సుయెలా బ్రేవర్మన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. బ్రిటన్ దక్షిణ తీరంలో శరణార్థుల వలసలను ఆమె దండయాత్రగా వర్ణించడంపై ప్రతిపక్షాలు దుమారం రేపుతున్నాయి. ఇంగ్లాండ్ దక్షిణ తీరంలోని ఓ శరణార్థుల కేంద్రంపై పెట్రోల్ బాంబు దాడి జరిగిన మరుసటి రోజే పార్లమెంట్ దిగువసభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆమె వ్యాఖ్యలపై ప్రతిపక్షాలతోపాటు శరణార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

దేశంలోకి అక్రమ వలసలపై నియంత్రణ లేకుండా పోయింది. ఇంగ్లీష్ ఛానల్ ద్వారా చిన్న పడవల్లో పెద్ద సంఖ్యలో వలసదారులు ఇక్కడికి చేరుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే 40 వేలమంది దక్షిణ తీరానికి చేరుకున్నారు. నేర ముఠాల సాయంతో వారు ఇక్కడికి వస్తున్నారు. వారిలో కొందరు ఆ ముఠాల సభ్యులే. అందువల్ల వారందరినీ కష్టాల్లో ఉన్నవారిగా భావించొద్దని బ్రేవర్మన్ అన్నారు. వలసదారుల దండయాత్రను కట్టడి చేయడంలో ఏ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందో ప్రజలకు తెలియాలి అని బ్రేవర్మన్ వ్యాఖ్యానించారు. దండయాత్ర అనే పద ప్రయోగాన్ని

## తప్పు పట్టిన ప్రతిపక్షాలు

ప్రతిపక్ష లేబర్ పార్టీ తప్పు పట్టింది. ప్రధాని రిషి సునాక్ చెప్పే దయాపూరిత సంప్రదాయాన్ని ఇలాంటి భాష అపహాస్యం చేస్తుందని స్కాటిష్ నేషనల్ పార్టీ విమర్శించింది. బ్రిటన్ శరణార్థుల మండలి కూడా బ్రేవర్మన్ మాటలను ఖండించింది. శరణార్థుల దుస్థితిని దండయాత్రగా వర్ణించడం తగదంది. యుద్ధం, ఘర్షణల వాతావరణం నుంచి బయటపడేందుకే వారు వస్తున్నారని తెలిపింది.

బ్రేవర్మన్ ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలనెదుర్కొన్నారు. వీసా పరిమితి దాటినా బ్రిటన్‌లోనే ఉండిపోతున్నారంటూ భారతీయులను ఉద్దేశించి సైతం ఆమె వ్యాఖ్యలు చేశారు. లిజ్‌ట్రస్ ప్రభుత్వంలోనూ హోంమంత్రిగా పని చేసిన బ్రేవర్మన్ వృత్తిపరమైన తప్పిదాలతో ఓసారి పదవి కోల్పోయారు.

నూతన ప్రధాని రిషి సునాక్ ఆమెను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. దేశ సరిహద్దులను కాపాడటంపై ఆమె దృష్టి సారిస్తారంటూ సమర్థించారు.

# పోలీసులకు లొంగిపోయిన దేవక్క



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ విజయారావు,పక్కన మావోయిస్టురాలు శ్రీరామోజు రాజేశ్వరి అలియాజ్ దేవక్క

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 1, ప్రభాతవార్త:** సిపిఐ, ఎంఎల్, పిడబ్ల్యూజి మావోయిస్టు గతంలో తూర్పు డివిసి, ఎల్లవరం దళంలో ఏరియా కమిటీ సభ్యురాలిగా పని చేసిన శ్రీరామోజు రాజేశ్వరి అలియాస్ దేవక్క అలియాస్ లక్ష్మీ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లోని కాన్ఫరెన్స్ హాల్ వద్ద లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన శ్రీరామోజు రాజేశ్వరికి నాలుగు లక్షల రూపాయల రివార్డును అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆమె గుంటూరు జిల్లాలోని తాడికొండ మండలం శివాలయం వీధిలో పుట్టి పెరిగారని, 1974 సంవత్సరంలో శ్రీరామోజు నరేంద్ర అలియాస్ సుబ్బన్న, నెల్లూరు జిల్లాలోని కావలి మండలం, సత్యవోలు అగ్రహారం గ్రామానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంది. 1984 సంవత్సరంలో సీనియర్ నాయకుల సూచనల మేరకు భర్తతో కలిసి రాజేశ్వరి అజ్ఞాతంలోకి వెళ్లాలని నిర్ణయించుకుని వాళ్ల ఇద్దరు కొడుకులను గుంటూరు హాస్టల్‌లో వదిలిపెట్టి డెన్స్ నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాలకు వెళ్లడన్నారు. భర్తతో కలిసి ముందుగా తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో, తరువాత విశాఖపట్నంలో పార్టీకి డెన్ కీపర్లుగా పని చేసే సమయంలో సీనియర్ కేడర్‌లకు ఆశ్రయం ఇవ్వడం, పార్టీ రహస్య సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం, దళ సభ్యులకు, నాయకులకు వైద్య సహాయం అందించడం, ఆయుధాల నిర్వహణ, పార్టీ నిర్వహణ లాంటి కార్యకలాపాల్లో పాల్గొంటూ వచ్చారని పేర్కొన్నారు. 1987లో నరేంద్ర, దేవక్క టీసీ నిర్వహణలో ఉన్నప్పుడు మరో ఐదుగురు నక్సలైట్లతో పాటు అధిక మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రితో కాకినాడలోని 2 టౌన్ పోలీసులు 15.12.1987న అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని వివరించారు. ఈ అరెస్టు జరిగిన 12 రోజుల్లో 27.12.1987న నక్సలైట్లు గుర్తేడు ప్రాంతంలో 8 మంది ఐఎఎస్ అధికారులను కిడ్నాప్ చేసి వారిని విడిపెట్టడానికి బదులుగా ఈ ఏడు మంది కేడర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారని తెలియజేశారు. 1987 డిసెంబరులో నరేంద్ర, రాజేశ్వరితో కలిపి మొత్తం 7 మంది నక్సలైట్లను విడుదల చేసి గుర్తేడు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారని, వెంటనే నరేంద్ర, రాజేశ్వరి అటవీ ప్రాంతం యుజిలుగా మారి తూర్పు డివిసి ఎల్లవరం దళంలో చేరారు. నరేంద్ర సుబ్బన్న పేరు మీదు, రాజేశ్వరి దేవక్క పేరు మీద ఎల్లవరం దళంలో ఎసిఎం (ఏరియా కమిటీ సభ్యులు) హోదాలో కూడా పని చేశారని వెల్లడించారు. రాజేశ్వరి అలియాస్ దేవక్క హత్య, బస్సు దహనం, ప్రభుత్వాస్తులు ధ్వంసం లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాలు పంచుకుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమె పేరు మీద రూ.4 లక్షలు రివార్డును ప్రకటించిందని స్పష్టం చేసిందన్నారు. ఆమె భర్త శ్రీరామోజు నరేంద్ర అలియాస్ సుబ్బన్న 2018న గుండెపోటుతో మరణించారన్నారు. భర్త చనిపోవడం, ఇటీవల కాలంలో కొంత మంది సీనియర్ మావోయిస్టు కేడర్లు లొంగిపోవడం చూసి లొంగిపోయి స్వేచ్ఛా జీవితం గడపడానికి నిర్ణయించుకుందని, అలాగే వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా లొంగిపోయారని ఆమె తెలిపిందని పోలీసు అధికారులు తెలిపారు.

## ఆరోగ్య వర్సిటీకి ఇక వైఎస్సార్ పేరు

### బిల్లుకు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారింది. ఈ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మంగళవారం నుంచి డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వర్సిటీగా మారుతుంది. ఆ మేరకు ఏపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన బిల్లుకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి గవర్నర్ హరిచందన్ ఆమోదించటంతో ప్రభుత్వం నిన్ననే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విశ్వవిద్యాలయం పేరును మార్పు చేయాలని ఏపీ ప్రభుత్వం సెప్టెంబరు 21 అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానాన్ని శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. దాంతో బిల్లును ఆమోదం నిమిత్తం గవర్నర్‌కు పంపించారు. బిల్లుకు గవర్నర్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మారింది. ఈ పేరు మార్పుపై ఎన్టీఆర్ కుటుంబసభ్యులు, విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. పేరు మార్పుబిల్లుకు అసెంబ్లీఆమోదం తెలపడంతో గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలిపారు.



కొల్లేరును పరిశీలించిన జిల్లాకలెక్టర్

## కొల్లేరు భూముల్లో కలెక్టర్ ప్రశాంతి

**నరసాపురం (ఆకివీడు) - ప్రభాతవార్త :** ఆకివీడు మండలం పెదకాపవరం కొల్లేరు సరస్సును జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి మంగళవారం పరిశీలించారు. 5వ కాంటూరు దాటి లోపలకు వెళ్లారు. ఆ ప్రాంతంలోని చెరువులను పక్షులను చూసారు. 5వ కాంటూరు వరకువున్న భూముల వివరాలను చెరువుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. కొల్లేరు సమస్యలను కొల్లేరు వాస్తవ పరిస్థితిని అధికారుల నుండి ఆమె సేకరించారు. ఇందుకు సంబందించిన మ్యాప్‌లను కూడా కలెక్టర్ చూసారు. కొల్లేరు గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెదకాపవరం కాపురస్తులు వారికున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి. మురళి, జిల్లా నీటివనరుల అధికారి పి.నాగార్జున, తహశీల్దారు ఎన్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో ఎస్.శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతంపై న్యాయ సమీక్ష



**విశాఖపట్నం (అల్లిపురం), నవంబరు 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఈపీడిసిఎల్) పరిధిలోని శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు, సర్కిళ్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లను వేరు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా నష్టాల తగ్గింపు విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సంబం ధించిన పనులకు, విపత్తు సంభవించే ప్రాంతాల్లో యుజి (అండర్ గ్రౌండ్) కేబులింగ్ పనులకు టెం డర్లను పిలవడానికి ముందుగా సంబంధిత డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ పంపిణీ పునర్వ్య వస్థీకరణ పథకం (ఆర్‌డిఎస్ఎస్)లో భాగంగా సంస్థ పరిధిలో అధికలోడ్ కలిగి వున్న 11కెవి ఫీడర్లను విభజించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మకరుగుపరచడం, వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు నాణ్యమైన నిరంత రాయ విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను అభి వృద్ధి చేయడం గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలకు నిరంతరం త్రీఫేజ్ విద్యుత్ సర ఫరా కోసం ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటు పనులకు, విపత్తు సంభవించే ప్రాంతాల్లో యుజి (అండర గ్రౌండ్) కేబులింగ్ పనులకు టెండర్లను ఆహ్వానించడం జరుగు తోందన్నారు. వీటికి సంబంధించిన పనుల్లో పారదర్శకత కోసం వినియోగదారుల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు వీలుగా ఈ డాక్యు మెంట్లను న్యాయ సమీక్షకు పంపినట్టు తెలియజేశారు. ఈ డాక్యుమెంట్లను జ్యూడిషియల్ కమిషన్ అధికారిక వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జ్యూడిషియల్ ప్రీవ్యూ. ఏపి.జీవోవి.ఇన్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. ఈ అంశంపై ప్రజలు, వినియో గదారులు తమ సలహాలు, సూచనలు, అభ్యంత రాలను 7పని దినాల్లోగా జ్యూడిషి యల్ కమిషన్ ఈ మెయిల్ ఐడి జెడ్జి-జెపిపిఅట్‌దిరేట్ ఆఫ్ఏపి.జీవోవి.ఇన్‌లేదా ఏపిజ్యూడిషియల్‌ప్రీవ్యూ అట్‌దిరేట్ ఆఫ్‌జీమెయిల్. కమ్‌నకు పంపించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





# కన్నుల పండువగా పుష్పయాగ మహోత్సవం

## భక్తితో పుష్పాల ఊరేగింపు

**తిరుమల,నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు మంగళవారం సాయంత్రం పుష్పయాగమహోత్సవం వేడుకగా జరిగింది. సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి,భూదేవిసమేత మలప్పస్వామికి వేదోక్తంగా పుష్పార్చన నిర్వహించారు.రంగురంగుల పుష్పాల మధ్య స్వామి అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపంలో మంగళవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వారికి స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు. మల్లె, ముల్లెలు, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు,మానససంపంగి పుష్పాలు, తులసీ, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి అమ్మవార్లకు అర్పించారు. వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం,కృష్ణయజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం పఠించారు.అంతకుముందు తిరుమలలోని పాపవినాశనం మార్గంలో ఉన్న ఉద్యానవనం నుంచి పలురకాల సువాసన పుష్పాల బుట్టలు శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, ఉద్యోగులు భక్తితో మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకువచ్చారు. ఏడుకొండలవానికి 9టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, శ్రీవారి ఆలయడిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, విజిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఏవిఎస్ఓలు సాయిగిరిధర్, శివయ్య, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాను కర్ణాటకలోకి చేర్చండి:ఆనంద రంగారెడ్డి

### విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపార రంగాలకు కర్ణాటకతోనే సత్సంబంధాలు

### ఏ రాజధాని వద్దు కర్ణాటక రాజధాని బెంగళూరు కావాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద రంగారెడ్డి

**మడకశిర టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త:** అనంతపురం, సత్యజాయి జిల్లాలోని మడకశిర హిందూపురం, పెనుకొండ, పట్టపర్తి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, కదిరి నియోజకవర్గాలను కర్ణాటక రాష్ట్రంలో కలపాలని మాజీ ఏడిసిసి బ్యాంకు ఉపాధ్యక్షుడు ఆనంద రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా ఆయన మడకశిరలో పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారతదేశంలో 8రాష్ట్రాలు రాష్ట్రఅవతరణ దినోత్సవం జరుపుకుంటున్నాయి. వారితోపాటు 5కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా వాటి ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకుంటున్నాయి. అంటే దేశంలో మూడింట ఒకవంతు రాష్ట్రాలు ఈదివానే అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నాయి. ఈ రాష్ట్ర అవతరణ జరు పుకుంటున్న రోజే ప్రజలకు పత్రికల ద్వారా ఒక చారిత్రాత్మక అవసరాన్ని తెలియ జేయదలచినాను అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఒక రాజధాని ముద్దు..మూడు రాజధా నులు వద్దు అని కొందరు. మూడు రాజధానులు ముద్దు ఒకరాజధానివద్దు అని కొందరు వాదనలు ప్రతివాదనలు చేస్తున్న విషయం విదితమే. పుట్టపర్తి అనం తపురం కర్నూలు జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు బెంగుళూరు రాజధానిగా ఉంటనే కర్ణాటకలో విలీనం అయితేనే ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు. ఈ విషయం 1953, 1956 సంవత్సరాల్లోనే చాలా మంది పెద్దలు ఆనాడే ఈ డిమాండ్ చేశారన్నారు. మడకశిర ప్రథమ శాసనభ్యులు స్వర్గీయ రెడ్డి సిద్దన గౌడ్ ఆనాడే దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేకపోయినా ఢిల్లీకి వెళ్లి ఈ డిమాండ్ చేశారు. ఆయన ఢిల్లీకి వెళ్లి నెలల తరబడి మడకశిరకు రాకపోతే ఆనాడు ఆయన బ్రతికే ఉన్నాడా?అనిఇక్కడి ప్రజలు అనుమానాలు కూడా వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా నాయకులు మేధావులు విద్యార్థులు ఈ విలీనాన్ని బలప రిచి ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## చంద్రగ్రహణం ఎఫెక్ట్ !

### 8న మళ్లీ 12గంటలు తిరుమల ఆలయం మూత

**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 8వతేదీ మంగళవారం మరోసారి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతబడనుంది. అన్నిరకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 8వతేదీ ఏకంగా 12గంటలపాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం కారణంగా 8వతేదీ మధ్యాహ్నం 2.39గంటలనుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణంఉంటుంది. ఈకారణంగా మంగళవారం ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటలవరకు ఆలయ తలుపులు మూసిఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలు, అన్నిరకాల ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ,ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుతినిస్తారు.

# అక్టోబర్‌నెలలో వందకోట్లకు పైగానే హుండీ ఆదాయం

## రూ.122కోట్లు దాటిన రాబడి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి ఆదాయం కానుకల రూపంలో ఏనెలకానెల రికార్డుస్థాయిలో చేకూరుతోంది. ప్రతినెలలో రోజువారీగా హుండీకి సరాసరి 4కోట్ల రూపాయలు వరకు చేకూరుతోంది. గత ఆరునెలల్లో నెలవారీగా 120కోట్లరూపాయలుపైగానే హుండీ ఆదాయం రావడం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో రికార్డునెలకొల్పింది. గడచిన అక్టోబర్ నెలకు సంబంధించి 122.89కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. గతనెలలో ఏడుకొండలస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజుల పాటు జరిగి ముగియడంతో నెలరోజుల హుండీ ఆదాయం 122కోట్లు రూపాయలు రికార్డు నెలకొల్పింది. తొమ్మిదిరోజులు జరిగిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అక్టోబర్ 1వతేదీ నుంచి 5వరకు ఐదురోజుల హుండీ ఆదాయం అంతంతమాత్రంగారోజువారీగా 3కోట్ల రూపాయలు దాటలేదు. అక్టోబర్ 5రోజుల హుండీ ఆదాయం 13.15కోట్లు రూపాయలు లభించింది. ఇక 3.78 లక్షలమంది భక్తులు ఆరోజుల్లో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. నెల రోజులకుగాను స్వామివారికి భక్తులు మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం 122.89కోట్లు రూపాయలు చేకూరింది. 22,43,105మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. ఈనెల 31న 70,560మంది, 30న 80,131మంది, 29న 84,878మంది, 28న 63,512మంది, 27న 67,439మంది భక్తులకు దర్శనం చేయించారు. కాగా 30వతేదీ 4.47కోట్లు రూపాయలు, 27న 4.60కోట్లు, 31న 4.18 కోట్లు రూపాయలు, 23నహుండీ ద్వారా 6.31కోట్లు రూపాయలు ఆదాయం వచ్చింది. ఈనెలలో అత్యల్పంగా 5వతేదీ హుండీ ఆదాయం 1.95కోట్లు రూపా యలు లభించింది. 9వతేదీ 5కోట్లు,13న 5.65కోట్లు,20వతేదీ 5.85కోట్లు రూపాయలు, 16న 4.67కోట్లు హుండీకి కానుకలు రాగా మిగిలిన రోజుల్లో సరాసరి 3నుంచి 4కోట్ల రూపాయలు మధ్యే ఆదాయం చేకూరింది. ఇక రోజువారీగా భక్తుల సంఖ్య 80వేలమంది వరకు తిరుమలేశుని దర్శించుకున్నారు. గత ఆరునెలల హుండీ ఆదాయం నెలవారీగా 130కోట్లు రూపాయలు వరకు చేకూరింది. వరుసగా గత ఐదు నెలలుగా నెలవారీ హుండీ ఆదాయం పరిశీలిస్తే మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు, మేమాసంలో 130.5కోట్లు రూపాయలు హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాడికి ఆదాయం చేకూరింది. ఇక జూన్‌నెలకు సంబంధించి 123.76కోట్లు రూపాయలు,జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం విశేషం. ఆగస్టులో 123కోట్లురూపాయల వరకు చేకూరింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ఆదాయం లభించింది. ఆరునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైమాటగానే ఆదాయం హుండీ ద్వారా రావడం విశేషం.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## అలసత్వం వీడండి.. ఎన్నికలు ఎంతో దూరం లేవు

### రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, నవంబరు 1 ప్రభాతవార్త బ్యూరో:** సార్వత్రిక ఎన్నికలకి ఇక ఎన్నో రోజులు లేవు.. సమయం దగ్గర పడుతోంది.. ఇక నుంచి నాయకులు అలసత్వం వీడి జనంలోకి విస్తృతంగా వెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలుగు దేశం పార్టీ నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండల నాయకులతో మంగళవారం పరిటాల సునీత తన స్వగృహంలో సమావేశయ్యారు. ఈ కార్యక్రమంలోపార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిపై సునీత ఆరాతీశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం మనమందరం కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓటరు నమోదుపై దృష్టి సారించాలనిచెప్పారు. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు కూడా ఎక్కువ సమయం లేదని మనం ఇప్పటి నుంచే జనంలోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా చిన్న చిన్న విబేధాలను పక్కనపెట్టి నాయకులంతా సమిష్టిగా కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచిం చారు. రానున్న ఒకటిన్నర సంవత్స కాలం మనకి చాలా కీలకమైనదని అది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఓటరు నమోదు ప్రక్రియలో నకిలీ ఓట్లు అలాగే టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు మీద ప్రత్యేకంగా దృష్టి సారిచాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొలగించి ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకెళి మళ్లీ నమోదు చేయించాల్సిన బాధ్యత కూడామనమే తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో మన ఏజెంట్లు పక్కాగా రికార్డులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు చాలా కీలకమని పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు.

## అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**గుంతకల్లు రైల్వే, నవంబరు 1 ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలనకు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని వక్తలు పేర్కొన్నారు. అవినీతినిర్మూలన వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలోదక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ అధికారి అనితా బరీక్, అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, మురళీ కృష్ణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లు మాట్లాడుతూ దేశంలో అవినీతి వటావృక్షంగా పెరుగుతున్నదని, అక్రమంగా డబ్బులు ఇవ్వడం, తీసుకోవడం హక్కుగా భావించడాన్ని నిర్భయంగా ఎదుర్కొని నిలదీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవినీతికి పాల్పడుతూ ఆడంభరాలను ప్రదర్శించడం ద్వారా వ్యవస్థ అవినీతితో కుళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి రహితంగా ఆదర్శవంతంగా జీవించడం ద్వారా సమాజం మొత్తం ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. యూరప్ లాంటి దేశాల్లో



విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఆర్ఎం మురళీ కృష్ణ

అవినీతిని నిష్క్రతంగా భావిస్తారని, మన దేశంలో కూడా అలాంటి పరిస్థితి వస్తేనే అవినీతి నిర్మూలన సాధ్యమన్నారు. అవినీతి రహిత నిర్మూలన సాధ్యమన్నారు. అవినీతి రహిత సమాజాన్ని హక్కుగా భావించి అందులో మన బాధ్యత ఏంటో తెలుసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయా విభాగాలకు చెందిన వెండర్లు తదితరులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, సెల్వకుమార్, కిశోర్‌కుమార్, తులసీరాం, రాజేంద్రప్రసాద్, రామస్వామి, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్స్ సదస్సులు

### 3నుంచి 6వ తేదీ వరకు సైంటిఫిక్ సెషన్స్

### 3న ఎపి గవర్నర్,మంత్రులు,ఎమ్మెల్సీల రాక,ఇస్రో డిఏఈ ఆధ్వర్యంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్




**మంగళగిరి, నవంబరు 1, ప్రభాతవార్త :** ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వవార్షిక సమావేశాలకు ఏపిఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వేదికగా మారింది. ఈనెల 3నుంచి 6వతేదివరకు అకాడమీ వార్షిక సదస్సులు జరుగనున్నాయి. వీటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఘనంగా ఏర్పాట్లు చేస్తుంది.ఈ సందర్భంగా 3వ తేది ఉదయం 11.30గంటకు ఇస్రో,డిపార్ట్మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీలు ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక సైంటిఫిక్ ఎగ్జిబిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ హరిచందన్ ప్రారంభించనున్నారు.రాష్ట్ర అటవీ,పవర్,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గౌరవ అతిధిగాను,ముఖ్యమంత్రి సలహాదారు ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమానికి విచ్చేస్తున్నారు.బెంగళూరుకు చెందిన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంస్థ ఏటా 3రోజులపాటు అకాడమీ వార్షిక సమావేశాలను నిర్వహిస్తుంటుంది.1934లో బెంగళూరు కేంద్రంగా ఈ సమావేశాలు మొదలయ్యాయి.కాగా ఈ ఏడాది మన రాష్ట్రంలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటికీ అరుదైన నిర్వహణ బాధ్యతలు లభించాయి.నవంబర్ 4,5,6తేదీల్లో సమావేశాలు యూనివర్సిటీలో జరగనున్నాయి.

**నూతన పరిశోధనల ఆవిష్కరణలే సదస్సుల లక్ష్యం:** బోధన,పరిశోదనల్లో నాణ్యతే ఏ విద్యా సంస్థకైనా కీలకం,ఈ రెండు అంశాల్లోనూ భారత్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలు ప్రపంచ యవనికపై సత్తా చాటుతున్నాయి.ఫలితంగా దేశీయంగా ఎన్నో నూతన ఆవిష్కరణలు తెరమీదకు వస్తున్నాయి.ఈ తరహా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాని న్ని యువతకు ఆలవర్చి కొత్త సృజనకు ప్రాణం పోయడమే ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లక్ష్యం.ఇందుకోసం ఏడాదికోసారి దేశంలోని వివిధ పట్టణాల్లో మూడు రోజులపాటు వార్షిక సదస్సులు నిర్వహించి శాస్త్రవేత్తల సూచనలు,ఆలోచనలను ఔత్సాహిక -పరిశోధకులకు అందిస్తుంది.ప్రస్తుతం అకాడమీ ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ యువి వాగ్మరే కోరిక మేరకు 88వ వార్షిక సదస్సులను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించేందుకు ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ముందుకొచ్చింది.పరిశోధనా రంగంలో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు,కేంద్ర ప్రభుత్వ పండింగ్ ఏజేన్సీలైన డిఎస్టీ,డిబిటి,సీఎస్ఆర్, డిఆర్వో తదితర సంస్థల నుంచి ఎమినెంట్ సైంటిస్టులు సుమారు 300మంది వరకూ హాజరవుతున్నారు.వీరందరికీ అవసరమైన అన్ని సదుపాయాలును ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటుచేసి బాధ్యతలను ఆయా కమిటీలకు అప్పగించింది.

**ప్రతిష్టాత్మకంగా సైంటిఫిక్ ఎగ్జిబిషన్ :** ఈ సందర్భంగా జాతీయస్థాయిలో సైంటిఫిక్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తున్నారు.ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ సంస్థలు దీనికి సహకారం అందిస్తున్నాయి.ఉపగ్రహ ప్రయోగాల పరికరాలు మెడల్ శాటిలైట్లు,ఇతరత్రా కీలక పరికరాలు,మెషీన్లను ప్రదర్శనలో ఉంచుతున్నారు.నాలుగురోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ ను అందుబాటులో ఉంచుతారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ళు,కాలేజి విద్యార్థులను యూనివర్సిటీ ఆహ్వానిస్తుంది.వీరికి అవసరమైన రవాణా సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తుంది.

**ఏర్పాట్లుపూర్తి:** ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ వార్షిక సదసుస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను యూనివర్సిటీ పూర్తి చేసింది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ కె.ఆరోరా,ప్రొఫెసర్ వైస్ చానస్లర్ ఆచార్య నారాయణరావులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ బి.రాజశేఖర్,టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నాగరాణి,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా బాస్కర్లతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి లు హాజరవుతున్నారు.



రైల్వే క్రూ లాబీ బుకింగ్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

# రైలు ప్రమాదాలను అప్రమత్తతతోనే నివారించాలి

## రైల్వే సేఫ్టీ సెమినార్‌లో డిఆర్ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, నవంబరు 1 ప్రభాతవార్త:** రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండడం ద్వారానే రైలు ప్రమాదాలను నివారించగలమని ఇఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్ర్యూ బుకింగ్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఆయన అదనపు డిఆర్ఎం మురళీ కృష్ణ, సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, డిఇఇ (టిఆర్ఎస్ఓ) ప్రశాంత్ కృష్ణసాయిలతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం లోకోరన్నింగ్ సిబ్బందితో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా, రైళ్ల నడిపేసమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకా కుండా ఏకాగ్రతతో విధులను నిర్వర్తించాలన్నారు. ఈ మధ్య తరచుగా సంభవించిన ఆయిల్ ట్యాంకర్ల ప్రమాదాల సమయంలో తమ డివిజన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండటం ద్వారానే ఘోర ప్రమాదం తప్పిందన్నారు. గూడ్స్ రైళ్లు, ఆయిల్ ట్యాంకర్, దూరంతో వంటిప్రత్యేక రైళ్లు నడిపే ముందు సదరు రైలు ఫార్మేషన్‌ను ఇరువైపులా ఒకసారి పరిశీలించడం /తనిఖీ చేసుకోవాలని సూచించారు.

వార్త

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.

-జాన్ లాసెటర్

-సెనెకా

# ప్రాణాలనే మింగేస్తున్న ప్రమాదాలు

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో, వీరస్వర్గమో అన్నట్లుగా కదన రంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం, అర్థంపరమార్థం ఉంటుంది. వీటన్నింటికంటే మించి దేశం కోసం ప్రాణ త్యాగం చేశామనే మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన వీర జవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేని, అర్థంపరమార్థం అంతకంటే ఉండదు, అన్నెం పున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. ఒకరో ఇద్దరో కాదు. ఒకరోజో, రెండురోజులో కాదు. యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి.సోమవారం తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అరడజన్ మందికిపైగా మరణించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన ఒక కుటుంబం బంధుమిత్రులతో కలిసి శ్రీశైలంవెళ్లి స్వామివారిని దర్శించుకొని ఆదివారం సాయంత్రం తిరిగివస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనం ట్రక్కును ఢీకొట్టడంతో డ్రైవర్‌తోసహా ముగ్గురు మరణించగా, మరో తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ఇక వికారాబాద్‌జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మోటార్ సైకిల్‌పై ఉపాధ్యాయుల సంఘ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో కొడంగల్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా మరొకరు తీవ్రగాయాలతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. అంతకుముందు రోజు జరిగిన మరో ప్రమాదంలో కారు నేరుగా బావిలో పడిపోవడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లోనే యేటా పదిహేనువేల మందికిపైగా రోడ్డు ప్రమాదాల్లో అసువులుబాస్తున్నారు. యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు.దేశవ్యాప్తంగాచూసినా రోడ్డు ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు లక్షల మంది చనిపోతున్నారు. మరో ఐదు కోట్ల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. భారతదేశంలో సగటున రోజూ రెండువందల యాభై మందికిపైగా మృతిచెందుతున్నట్లు అంచనా. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్, చైనా యుద్ధంలో కూడా ఇంత మంది మరణించి ఉండరేమో. చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్పైఏళ్ల వయసులో ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో, లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి.వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ద్రవించని హృదయం ఉండదు. ప్రమాదాల్లో ఇంతపెద్దఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారిగురించి ఏమాత్రం నేతలు పట్టించుకోకపోవడం బాధాకరం.ప్రకృతి బీభత్సానికి గురైనవారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. కానీ యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యంకాదు. ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. చర్యలు తీసుకోవడం లేదని కూడా చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. సవరణలు చేస్తున్నారు. భారీఎత్తున జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవి ఆగడం లేదు. ఎన్నో అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి. సిఫారసులు ప్రభుత్వాలకు అందుతున్నాయి. అయినా ఆచరణకు నోచుకోవడం లేదు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను గుర్తించిన కేంద్రప్రభుత్వం 2005 లోనే కేబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత ట్రాఫిక్ నిర్వహణ అనే అంశంపై ఎస్ సుందర్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆ కమిటీ 2017 ఫిబ్రవరిలో ఒక నివేదికను సమర్పించింది. ఎనభై శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, మద్యం సేవించడం తదితర కారణాల వల్లనే జరుగుతున్నాయని చాలాస్పష్టంగా ఆ నివేదికలో పేర్కొంది. రహదారుల వెంట ఉండే మద్యంషాపులు వాహన డ్రైవర్లను మద్యం మత్తులో ముంచుతున్నాయి.మద్యం ద్వారా జరుగుతున్న ఈఅనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా ఆదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి తీసుకోవడం లేదు. భారత్‌లో నడిచే వాహనాల సంఖ్య ప్రపంచ వాహనాల్లో ఒకశాతమే. దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాలు మొత్తంప్రపంచరోడ్డు ప్రమాదాల్లో పదకొండు శాతాన్ని ఆక్రమిస్తున్నాయంటే ఏస్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. భారత్‌లో అతి పెద్ద రహదారి వ్యవస్థ ఉన్నట్లు పేరున్నా రోడ్లనిర్మాణాలు, డిజైన్లు అన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయనే విమర్శలను కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ఈ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి. మద్యం మత్తులో వాహనాన్ని నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలు శిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనాన్ని నడపడానికి వీలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి. అంతేకానీ సమీక్షలు, సమావేశాలు, ప్రకటనలతో కాలం గడిపితే ఈ ప్రమాదాలు మరింత పెరుగుతాయి.

పుస్తకాలు చదివినంత మాత్రాన జ్ఞాని కావడం అన్నది, రాజుగారి ఖజానాలోని ధనాన్ని లెక్కపెట్టేవాడు ధనవంతుడు కావడం వంటిది.



స్వామి తపోవన్ మహరాజ్

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### నివారింపదగ్గ విషాదం

గుజరాత్‌లోని మోర్బి పట్టణంలో ఒనదిపై ఉన్నపురాతన రోప్ బ్రిడ్జి కూలినఘటనలో 141మంది ప్రాణాలుకోల్పోవడం, వంద మందికిపైగా గాయాల పాలవ్వడం తీవ్ర విషాదకర ఉదంతం. మనసును కలచివేసిన దుర్ఘటన. ఈదుర్ఘటనకు మూలకారణం ఏదైనప్పటికీ మానవ నిర్లక్ష్యం మాత్రంపెద్ద పాత్ర వహించింది. ఇది నివారింపదగిన పెను విషాదం. దాదాపు నూటయాభై ఏళ్ల వయస్సున్న ఈబ్రిడ్జి ఓ పర్యాటకఆకర్షణ. ఆరు నెలలుగా మరమ్మతుల కోసం మూసివేశారని, నాలుగు రోజుల క్రితమే తెరిచారని వార్త. అదికూడా అధికారుల నుండి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే తెరిచారట.ఎంత బరితెగింపు పర్యాటక ప్రాంతంలో దీపావళి పండుగ సందర్భంగా పెరిగే పర్యాటకుల తాకిడి, లాభాలు దృష్టిలో ఉంచుకున్నారు తప్పితే ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని లెక్కలోకి తీసుకోలేదు. బ్రిడ్జిపై అనుమతించిన కెపాసిటీని మించి యాత్రికులు రాకుండా చూడాల్సింది. ప్రమాదం పొంచి ఉన్న సందర్భాలను గుర్తించి అవి తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భృతిని రద్దు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవచర్చిల్లో ఆధిపత్యంకోసం, ఆస్తుల కోసం ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, దేవాలయాల్లో ఆధ్యాత్మిక భావనపోయి పెత్తనం, వ్యాపార సరళి పెరిగిపోతున్నది. ఈక్రమంలో కొంత మంది దొంగ సన్నాసులు కూడా పీఠాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు. పాలకుల అండదండలతో భూముల కైంకర్యం కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు వీరికి ఇస్తున్న నెలవారి భృతులు, ఇతర సౌకర్యాలు వెంటనే రద్దు చేయాలి. కేటాయించిన భూములను వెనక్కితీసుకోవాలి.ప్రజలు పన్నులు చెల్లించేది వీరికి ధారాదత్తం చేయడానికి కాదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పుస్తక పఠనం పెరగాలి

స్మార్ట్‌ఫోన్లు వచ్చినప్పటి నుంచి ప్రజలు దాదాపుగా పత్రికలూ, పుస్తకాలు చదవడంమానేశారు. ఏసమాచారం అయినా క్షణాల్లో ఫోన్లలో లభ్యమవుతుండడంతో ఒంటరిగా ఫోన్లకే అతుక్కుపోతున్నారు. రోజూ ఉదయం కాఫీ తాగుతూ దినపత్రికలు చదవడంలో ఉన్న మాధుర్యాన్ని ఆస్వాదించలేక సెల్‌ఫోనులో బంధీ అయిపోతున్నారు. ఇప్పటికైనా మేల్కొని వారానికి ఒక్కసారి అయినా గ్రంథాలయానికి వెళ్లి వివిధ పత్రికలూ పుస్తకాలు చదువుతూ నలుగురిలో బతకాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పెరుగుతున్న నేరాల సంఖ్య

దేశంలో బాలలపై నేరాలసంఖ్య పెరుగుతోందన్న నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2016-21 మధ్య అయిదేళ్ల కాలంలో ఈ తరహా నేరాల సంఖ్య 22 శాతం పెరగడం, అందునా పోక్సో చట్టం తీసుకువచ్చాక కూడా నేరాలలో పెరుగుదల నమోదు కావడం క్షేత్రస్థాయిలో పోక్సో చట్టం వైఫల్యం అయిందనడానికి ప్రత్యక్ష నిదర్శనం. బాలబాలికలపై జరుగుతున్న నేరాలలో 33 శాతం లైంగిక నేరాలే కావడం, అందునా బాలికలపై లైంగిక నేరాలలో 56 శాతం పెరగడంవంటి గణాంకాలుమనమెంతటి దౌర్భాగ్యపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నామో తెలుస్తోంది. అతి తక్కువ వయస్సు అంటే రెండేళ్ల వయస్సులో కూడా బాలికలపై లైంగిక నేరాలు జరుగుతున్నాయంటే కామపిశాచుల తీవ్ర మానసిక ప్రవృత్తికి అద్దం పడుతోంది.

- సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### వంచనా రాజకీయాలకు కాలం చెల్లింది!

బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి అనిపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అంటున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత బిజెపి పాత్రను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. విభజన హామీల అమలు విషయంలో బిజెపి కుంటిసాకులు చెబుతూ దొంగ నాటకాలాడుతుంది. నిబద్ధతలేని లాలూచీ రాజకీయాలు చేయడం కూడా ప్రజలు ఓ కంట కనిపెడుతున్నారు. ప్రత్యేక హోదా దగ్గర నుంచి రాష్ట్ర రాజధాని వరకు బిజెపి పాత్ర మోసపూరితంగా ఉంది. రాష్ట్ర రాజధాని విషయం మాకు సంబంధం, బాధ్యత లేదని కోర్టుకు కేంద్రం తెలియపరచినప్పుడు బిజెపికి రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి స్పష్టమైంది. కనీసం అమరావతిలో కేంద్ర కార్యాలయాలకు భూమి కేటాయిస్తే వాటి నిర్మాణం కూడా చేపట్టలేదు. ఆదిశగా రాష్ట్ర నాయకులు కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదు. ఇంత జరిగాక, బిజెపికి అంటకాగిన వాళ్లు కూడా భ్రష్టు పట్టిపోవడం ఖాయం.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పార్టీలు మారడం సమంజసంకాదు

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హయాం నుంచి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉండి కుడి భుజాలుగా వ్యవహరించి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడి సేవ చేసిన గులాంనబీ ఆజాద్, కెప్టెన్ అమరీందర్‌సింగ్, కపిల్ సిబాల్ వంటి వారు పార్టీ మారటం, సొంత పార్టీ పెట్టుకోవడం సమంజసంగా లేదు. ముదిరిన వయసులో ఇలాంటి పనులు చేసి వారు సాధించేది ఏదీ ఉండదు.

-బి. పెంటయ్య, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకలి చావులకు కారకులెవరు?

**దేశ ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి ఆశించిన స్థాయిలో ఫలితాలనివ్వకపోవడం వల్లనే మనదేశానికి ఈదుర్గతి దాపురిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ సక్రమంగా ఉండకపోవడం, గర్భస్థ మహిళలకు పుష్టికరమైన ఆహారం లేకపోవడం, పౌష్టికాహార లోపం అరికట్టేందుకు సమగ్రమైన ప్రణాళికలు లేకపోవడం, జనాభా పెరిగిపోతుండడంవంటి కారణాలే ఈ పరిస్థితికి కారణమని నిపుణుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు, పాలకులు, అధికార యంత్రాంగం మేధావులు అందరూ కలసికట్టుగా ఆలోచించి ప్రజలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలి. ముఖ్యంగా పేదరికం నుంచి ఆకలి బాధల నుంచి విముక్తి చేసేందుకు కృషిచేయాలి.**

మోటె చిరంజీవి

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు, ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలుకాదు. ఆకలి ఎరుగని సమాజం. పస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమి మీద ప్రతి ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీ కడుపుతోనే నిద్రపోతుండడం కలవరపెట్టే అంశం. కొవిడ్ మహమ్మారి ఈ పరిస్థితులను మరింత జఠిలం చేయగా, పేదరికం,ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం, చిక్కిపోయినపిల్లలు (ఎత్తుకు తగ్గ బరువులేని ఐదేళ్లలోపు పిల్లలు), ఎదుగుదలలేని పిల్లలు (వయస్సుకు తగ్గ ఎత్తులేని ఐదేళ్లలోపు పిల్లలు), పిల్లల మరణాలు (ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు) వంటి నాలుగు పారామీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థ చేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహారలోపాన్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లలసంఖ్యలో మొత్తం 121 దేశాల్లో భారతదేశం టాప్ ర్యాంక్‌లోఉంది. వ్యవసాయ రంగంలో వినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలి బాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి.ఒకవైపు కరోనా విపత్తు, మరోవైపు పర్యావరణ విధ్వంసం, వీటికితోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడం లేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేదదేశాలతో పాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికీ ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రత అనేది అత్యంత ప్రాధాన్యత గల సమస్యగా పరిణమించింది. మలేరియా, క్షయ, హెచ్ఐవి వ్యాధులకంటే పోషకాహార లోపంతో నీరసించి మృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండటం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తి లేని పేదవర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల వల్లనే గత దశాబ్దకాలంలో ఆకలి సమస్య కారణంగా పేద దేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలుపోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీస మానవహక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహారపదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకు లోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 11శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా మరోవైపు 40 శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం. పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం. నేడు ప్రపంచ జనాభాలో 30 శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు. దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు 'ఖరీదైన' వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజల నాణ్యత లేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనకతప్పడం లేదు.సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తి పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓప్రహసనంగా మారింది. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడం లేదు. అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారిలో కొనుగోలు శక్తి పెంచేలా,నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మనదేశం రెండవ స్థానంలో ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహార లోపంతో



అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్ తొలిస్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.2021అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో,3 శాతం జనాభాకు తగిన ఆహార దొరక్కపోవడం గమనించారు. కరోనా విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది.2020-21లో 311మిలియన్‌టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19 285 మిలియన్ టన్నులు. భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిస్థాయికి చేరినా పోషకాహార లోపం 2018లో 18.8 శాతం ఉండగా 2020లో 15.8 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. భారత్‌లో దాదాపు 14 శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహార లోపంతో, 20శాతం ఐదేళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతం పిల్లలు స్టంటెడ్ గ్రోత్, 52 శాతం 15-40 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు. ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలి చావులు ఎక్కువ ఉన్నాయని నివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతిరోజూ దాదాపు 19కోట్లమంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500 మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆ విధంగా ఏటా మూడులక్షల మంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక నిగ్గు తేల్చింది. పోషకాహార లేమి ఉన్నమాట నిజమేనని కేంద్రం అంగీకరించినా ఆకలిచావుల సమాచారం తమవద్ద లేదంటున్నది. పేదల కోసం ఇప్పటికే చాలా చేశామంటున్నది. ఏ చావు మీద ఆకలిచావు అని రాసిఉండదు. పేదరికం, పోషకాహారలేమి, సరైన విద్య, చికిత్స చేయించుకోలేని స్థితి. అలాగే సామాజిక న్యూనతను అనుభవించే నేపథ్యం తప్పనిసరిగా అకాలఆకలి చావులకు దారితీస్తాయి. అన్నపూర్ణగా విరాజిల్లిన భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడకుండా, అన్నమోరామచంద్రా అనిఅందరూ పిలిచే స్థాయికి దిగజారింది అనిచెప్పడంలో అతిశయోక్తికాదు. రేషన్ కార్డులున్న వారిలో 90శాతంమంది ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలో చెప్పారు. కనుక ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహార ధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతా చట్టం కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది.మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సివస్తోంది. మొత్తంగా చూస్తే సుమారు 40కోట్లమంది ప్రజలు ప్రజాపంపిణీ వ్యవస్థకు వెలుపలనేఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలు చేయడం మానేసి 'ఒక దేశం ఒకే రేషన్' కార్డు వంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. దేశ ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి ఆశించిన స్థాయిలో ఫలితాలనివ్వకపోవడం వల్లనే మనదేశానికి ఈదుర్గతి దాపురిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ సక్రమంగా ఉండకపోవడం,గర్భస్థ మహిళలకు పుష్టికరమైన ఆహారం లేకపోవడం, పౌష్టికాహార లోపం అరికట్టేందుకు సమగ్రమైన ప్రణాళికలు లేకపోవడం,జనాభా పెరిగిపోతుండడంవంటి కారణాలే ఈ పరిస్థితికి కారణమని నిపుణుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు,పాలకులు,అధికార యంత్రాంగం మేధావులు అందరూ కలసికట్టుగా ఆలోచించి ప్రజలను ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలి. ముఖ్యంగా పేదరికం నుంచి ఆకలి బాధల నుంచి విముక్తి చేసేందుకు కృషిచేయాలి. పేదప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించడం, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషిచేయడం, ఆహారపథకాలను విస్తరించడం,పేదల ఆర్థికాభ్యున్నతికి అన్ని విధాలా చేయూతనివ్వడం ప్రభుత్వాల కనీసధర్మం. ఆ ధర్మాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చాలి.దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం, వీటన్నింటిని అరికట్టిన నాడే ప్రజలకు మేలు జరుగుతుంది. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ●

# నిబంధనలు అతిక్రమించిన కళాశాలలపై చర్యలేవీ?

డా.యం.అఖిల మిత్ర

ఓ సమాజం ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి, లేదా అభివృద్ధి చెందాలి అంటే విద్య అత్యవసరం. సిద్ధాంతాల ప్రకారం అభివృద్ధి చెందిన దేశాల కంటే పేద దేశాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయి. కారణం అభివృద్ధి చెందిన దేశాలు ప్రయోగాత్మకంగా ఉపయోగించే విధానాలు. కానీ కొందరు ఆర్థికవేత్తలు దీన్ని అంగీకరించరు. వారి దృష్టిలో అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. వాటికున్న వనరులలాంటివి. పేద దేశాలు పేద దేశాలుగానే ఉండిపోతాయి. వాటికున్న వనరులలాంటివి. సమాజానికి చెందిన బలహీనతల నుంచి సమాజాన్ని రక్షించాలంటే కేవలం విద్య మాత్రమే మార్గం. విద్యముఖ్య ఉద్దేశ్యం సమాజ నిర్మాణమే. దశాబ్దకాలంలో విద్యని విస్మరించిన ప్రభుత్వంఎక్కువగా ప్రైవేట్ పరం చేసింది. ప్రభుత్వకళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలతో పోల్చుకుంటే వెయ్యోవంతు కూడా ఉండరు. అత్యధికంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్నారు. మరి వీరికి చదువు చెబుతున్న అధ్యాపకుల పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రైవేట్ అధ్యాపకుల బతుకు అగమ్యగోచరంగా తయారైంది. చాలా కళాశాలల్లో అధ్యాపకులకు పొమ్మనక పొగపెడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వని కళాశాలలు, పాఠాలు చెప్పించుకొని, చాకిరీ చేయించుకొని అర్ధజీతంతో సరిపెట్టిన కళాశాలలు.కొన్ని కళాశాలల్లో పిహెచ్‌డి పూర్తి కాలేదని కొందరిని ఇంటికి పంపారు. మరికొన్నికళాశాలల్లో సీనియర్లకు జీతాలు ఎక్కువ ఇస్తున్నామని ఇంటికి పంపారు. మరికొన్ని కళాశాలలు ఆరునెలలు జీతాలు ఇవ్వక రాబోవు నెలల్లో జీతాలు ఇవ్వలేమని మీ దారి మీరు చూసుకోండి అని హెడ్స్ ప్రిన్సిపాల్‌తో మీటింగులు పెట్టి చెబుతున్నారు. అసంఘటిత రంగంలో ఉండే కార్మికుల కన్నా హీనమైన బతుకు. రోడ్డెక్కుదాం అనుకుంటే రెక్కాడితే కానీ డొక్కాడని జీవితం. బోధన తప్ప వేరేపని తెలియని వైనం.ప్రభుత్వ అధ్యాపకుల అజమాయిషీ పెత్తనం భరించలేక ఉద్యోగం వదులుకోలేక సతమతమవుతున్నారు. ఇప్పుడు



సాంకేతిక విద్యలో ఎక్కువగా మూక్స్ విధానం అవలంబించడం వలన ఉపాధ్యాయులను తొలగిస్తున్నారు. ఆన్‌లైన్ కోర్సుల ద్వారా విద్యాభ్యాసంలో కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ట్యాబ్ ద్వారా దేశంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ విద్య ఓ రకంగా దూరవిద్య. ఈ విధానంలో అభ్యసన, అవగాహనల కొరకు ఓ ప్రత్యేక అనుకూల స్థితి కలుగుతుంది. ఇది చాలా లాభదాయకంగానూ నిరూపించబడుతుంది. దీని నష్టాలు కూడా నేటి ప్రపంచం గమనిస్తూ ఉంది. విద్యార్థులలో పాఠశాలల పట్ల అనాసక్తి ఉపాధ్యాయుల పట్ల అనాదరణ, విద్యావిధానం పట్ల సరైన పట్టు లేకుండాపోతున్నది. భౌతికంగా అభ్యసన జరుగుతుంది కానీ మానసికంగా విద్యాభ్యాసం జరగడం లేదు.విషయ సంగ్రహణ జరుగుతున్నది కానీ విషయ పరిజ్ఞానం పెంపొందింపబడడం లేదు. విద్యలో ఇదే కీలకం. ఇదియే లోపిస్తున్నది. నిన్నమొన్నటివరకు విద్యార్థులకు పాఠాలునేర్పిన గురువులునేడు పొట్టకూటికోసం ప్రత్యామ్నాయ పనులకు వెళ్లే పరిస్థితి. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల ఆగడాలకు హద్దుపద్దు లేదు. బోధన నమ్ముకొని జీవనం సాగించిన వీరిని ఇప్పుడు తొలగించే పద్ధతి వెతుకుతున్నాయి.దీనికితోడు గత ఎనిమిది సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క అధ్యాపకపోస్టు భర్తీచేయలేదు. విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వకళాశాలలో అధ్యాపకులు లేక మూసివేతకు గురైనాయి. విశ్వవిద్యాలయాలలో కొలువులు భర్తీ చేద్దామన్న ఇంకితజ్ఞానం అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్రప్రభుత్వాలకు లేకుండాపోయింది. కొన్నివిశ్వవిద్యాలయాల్లో కీలకమైన పరీక్షల విభాగం కాలేజీ అభివృద్ధిమండలి అన్నీ ఔట్‌సోర్సింగ్ ద్వారా నడుస్తున్నాయి. పరీక్షల మూల్యాంకణం, పేపర్ సెట్టింగ్ అన్నీ ప్రైవేట్ వ్యక్తులచేతులలో ఉంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఎంసెట్, నీట్ పరీక్షలు పేపర్ లీక్ చేసిన వారిపై ఏ చర్యలు తీసుకున్నారో తెలియదు. గతంలో కరోనా ప్రభావంతో వచ్చిన లాక్‌డౌన్‌లో సగంజీతం ఇచ్చి ఇప్పుడు ఇస్తాం అప్పుడిస్తాం అని అంటున్నారు.సంవత్సరం నుంచి యాజమాన్యం జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలలపై విశ్వవిద్యాలయ అధికారులు చర్యలకు ఉపక్రమించాలి. విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలుచేస్తూ జీతాలు చెల్లించకుండా లెక్చరర్ల జీవితాలతో ఆడుకుంటున్న కళాశాలల యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. తక్షణమే యాజమాన్యాలు బకాయి జీతాలు చెల్లించి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నత విద్యాధికారులు చర్యలు చేపట్టకపోతే వీరిపైన క్రిమినల్ కేసులు పెట్టాలి. ●

# పోలవరం నిర్వాసితుల గోడును పట్టించుకోండి

సి.హెచ్.ప్రతాప్

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల భవితవ్యంపై ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు ఆరంభదశలోనే ముంపు సమస్య రాబోతుందని కాబట్టి నిర్వాసితుల పునరావాసం పట్ల జాగరూకతతో వ్యవహరించాలని పర్యావరణవేత్తలు హెచ్చరించారు. అయితే ప్రభుత్వాలు వీటిని పెడచెవిన పెట్టి తమదైన పంథాలో వ్యవహరించాయి. తాజాగా రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాల వైఖరి భూములు, ఊళ్లు, ఇళ్లు కోల్పోయి నిర్వాసితులైన లక్షలాది మంది గిరిజన నిర్వాసితులను భయాందోళనకు గురిచేస్తోంది. పర్యావరణ వేత్తలు చెప్పినట్లుగానే ప్రాజెక్టులో ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నిర్మాణం జరుగుతున్నప్పుడు గోదావరికి కొద్దిపాటి వరద వచ్చినా ముంపు గ్రామాలు మునిగిపోయి లక్షలాది మంది ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పరుగులు తీస్తున్నారు. ఇటీవలి వరదలకు కొండలపై, ఎగువ ప్రాంతాలలో పునరావాస క్యాంపుల్లో తలదాచుకుంటున్న నిర్వాసితులకు ఎప్పుడు తిరిగి తమ గ్రామాలకు వెళ్తామో తెలియని పరిస్థితి నెలకొంది.ముంపు గ్రామాలన్నీ బురదతో నిండి ఆవాసయోగ్యం కాకుండా ఉన్నాయి. చాలీచాలని వసతులతో నివసిస్తున్న వీరి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి చందనా ఉంది. ప్రాజెక్టు నిర్మాణానికి తమ ఊరిని, ఇంటిని భూములను ధారబోసినవారు ఇప్పుడు బతుకుజీవుడా అంటూ నానాపాట్లు పడుతున్నారు. తొలిదశ పునరావాసం కూడా మూడేళ్లుగా నత్తనడక సాగుతోంది. నిర్వాసితులకు ఇప్పటికీ పునరావాసం కల్పించలేకపోయారు. మూడేళ్లుగా వాళ్లు గోదావరి వరదల్లో చిక్కుకుని తాత్కాలికంగా ఎక్కడోఅక్కడ పునరావాసం ఏర్పాటు చేసుకుంటూ పడుతున్న అవస్థలు ఇన్నీ,అన్నీకావు. అనేక గిరిజన గ్రామాల ప్రజలు వారి ఊరి సమీపంలో ఉన్న కొండలెక్కి బతుకు జీవుడా అని వరద రోజుల్లో ఊపిరి తీసుకోవాల్సివస్తోంది. పూర్తి పునరావాసం ఏర్పాటు చేయకపోవడంతో ఆ కుటుంబాల వారు తమ ఊళ్లు ఖాళీ చేయలేకపోతున్నారు.డిపిఆర్ ప్రకారం 47.72 మీటర్ల ఎత్తులో డ్యాం నిర్మిస్తే లక్షాపదివేల మంది నిర్వాసితులవుతారు. అదే ప్రాజెక్టు ఎత్తును 41.145 మీటర్లకు తగ్గిస్తే 20వేల మంది మాత్రమే నిర్వాసితులవుతారని చెబుతోంది. అయితే ఇటీవలి వరదలకు లక్షమందిదాకా నిర్వాసితులవగా, ప్రాజెక్టుఎత్తు 38 మీటర్లు మాత్రమే ఉంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తిరిగి నిపుణుల కమిటీ చేత పునరావాస అధ్యయనం చేయించి, డిజైన్ ప్రకారం డ్యాం ఎత్తు నిర్మిస్తే ఎంతమంది నిర్వాసితులవుతారో లెక్కలు కట్టించి



తదనుగుణంగా ఆర్‌ఆర్ ప్యాకేజి వారికి వర్తింపచేయాలి.ఇటీవల పోలవరం నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలిసి పోలవరం నిర్వాసితులకు ఇప్పటివరకు పునరావాసం ప్యాకేజి అందలేదని మొరపెట్టుకున్నారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం పోలవరం ప్రాజెక్టు 45.72 కాంటూరు పరిధిలో ప్రభావితమయ్యే ఎనిమిది మండలాల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి, భూమికి భూమి పథకం అమలు, పునరావాసానికి సంబంధించి రూ.33వేల కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ రూ.ఏడున్నర కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయి. ఈ పరిధిలో 1,06,006 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉండగా 8,927కుటుంబాలకు మాత్రమే కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 41.15 కాంటూరు పరిధి వరకూ తన బాధ్యత అని చెబుతున్నారు.అయితే ఈ పరిధిలోనూ పూర్తిస్థాయిలో నిర్వాసితులకు పునరావాసం కల్పన, పరిహారం చెల్లింపులు జరగలేదు. 115 గ్రామాల్లో ఇప్పటివరకూ 27 గ్రామాలను మాత్రమే తరలించారు. మొత్తం పునరావాస కాలనీలు 75 నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 26 మాత్రమే పూర్తయ్యాయి. ఈ ఐదు మండలాల్లో 21వేల కుటుంబాలకు గాని తొమ్మిదివేల కుటుంబాలను మాత్రమే తరలించారు. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్చలు జరిపి నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం కనుక్కోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పోలవరానికి జాతీయ హోదా ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ చట్టం అమలులోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలైనా కేంద్ర ప్రభుత్వం కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించలేదు. జాతీయ హోదా ఇచ్చి మొత్తం ఖర్చు అంతా కేంద్రం భరిస్తే రాష్ట్రంపై ఎలాంటి ఆర్థికభారం పడకపోగా, లక్షలాది ఎకరాలు అదనంగా సాగులోకి వస్తాయని కోట్లాది మంది ఆంధ్రులు ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. కానీ ఆ దిశగా కేంద్రం సత్వర అడుగులు వేయలేనందున విభేదాలు పక్కన పెట్టి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమైక్యంగా నిలిచి కేంద్రంతో పోరాడైనా ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాబట్టడం ఎంతో అవసరం. ఆంధ్రులకు జీవనాడి అయిన పోలవరానికి ఊపిరి పోసింది లక్షలాది గిరిజన నిర్వాసితులే అనడంలో సందేహం లేదు. తరతరాల సంప్రదాయాలు, జీవన విధానం, జీవ సమైక్యతను గంగలోకి పోసి వారు ఈ ప్రాజెక్టు కారణంగా వేరే ప్రాంతాలకు వెళ్లవల్సివస్తోంది.ఈ గిరిజన జాతిని, వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. అప్పట్లో కొట్టుమిట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలను పెద్ద మనసుతో పెద్దన్నగా అండగా నిలిచి అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ●

## ఆంధ్ర రాష్ట్రం కోసం బలిదానం చేసిన
# మహనీయుడు పొట్టి శ్రీరాములు
### : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,నవంబరు 1,ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి, మహనీయుడు పొట్టి శ్రీరాములు అని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆయన మంగళవారం తన కార్యాలయంలో పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించి,'మా తెలుగు తల్లి' రాష్ట్ర గీతాన్ని అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 25 సంవత్సరాల వయస్సులోనే మహాత్మా గాంధి భోధించిన అహింస, సత్యం, హరి జనోద్ధరణ ఆశయాల కోసం కృషి చేసిన మహనీయుడని, భాషా ప్రయుక్త


పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

రాష్ట ఆటల ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమనాఁడు. అనంతరం సిబ్బందికి ఆయన తన చేతుల మీదుగా సిబ్బందికి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి శశికాంత్, సిసిఆర్బి ఏసిపి వెంకటేశ్వరరావు, హెడ్ క్వార్టర్ ఎసిపి చెంచిరెడ్డి, ఏఓ రంగారావు, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాపులు కాపులను విమర్శించద్దు : యర్రంశెట్టి

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్త**

కాపులు ఏ పార్టీలో ఉన్నా మరో కాపు కులానికి చెందిన వారిని విమర్శించవద్దని ప్రజా కాపునాడు సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు విజ్ఞప్తి చేశారు. కాపులు ఏ పార్టీలో ఉన్నా కులానికి ముడిపెట్టవద్దని, ఒక కాపు వ్యక్తి మరొక కాపు వ్యక్తిని విమర్శించి కాపుజాతిని అవమానపర్చవద్దని, తక్కువ చేయవద్దని, కాపు సంక్షేమం గురించి, వారి అభివృద్ధి గురించి కాపులు ఆలోచించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# మొబైల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించిన వారికి 29వేల200 జరిమానా
### - కక్షిదారులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించిన న్యాయమూర్తి యు.రామ్మోహన్

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్త**

ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-1కు సంబంధించిన శానిటరీ ఇనస్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై 40 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. వీటిలో ట్రైడ్ లైసెన్సు లేకుండా వ్యాపారం చేయడం, పశువులను రోడ్లపైకి వదిలివెయ్యడం, రోడ్ల పైన చెత్త వేయడం


కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్న న్యాయమూర్తి యు.రామ్మోహన్

నేరాల క్రింద వారికి న్యాయమూర్తి రూ.29వేల500ల జరిమానాను విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు కూడ ప్రతి రోజు ఆయా డివిజన్‌లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి అందరూ విధిగా ప్లాస్టిక్ బ్యాన్‌ను అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర -1 కెటి సుధాకర్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, ఎపిపి సిద్దిక్ అహ్మద్, బెంచి క్లర్క్ గేదెల కుమార్, ఎస్‌టిసి బెంచి క్లర్క్ కొత్వాల్ అఫ్జల్ ఆలి, మునీర్ భాషా, చారి, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొండి బకాయిల వసూళ్ళకు రెవెన్యూ రికవరీ యాక్టును ఉపయోగించండి
### --కమీషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 1, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థకు దీర్ఘకాలంగా పన్ను చెల్లించని మొండి బకాయిదార్లపై రెవెన్యూ రికవరీ యాక్టు నోటీసుల జారీకి చర్యలు తీసుకోవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనర్ చాంబర్‌లో పన్ను వసూళ్ళు, అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్ ద్వారా పన్ను విధింపు, షాప్స్ లీజులు, తదితర అంశాలపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమీషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌లో లేనివిధంగా గుంటూరు నగరపాలక సంస్థకు రెవెన్యూ రికవరి యాక్టు అమలుకు ప్రత్యేక అనుమతులు ఉన్నప్పటికీ 2000సంవత్సరంలో మాత్రమే అమలు చేశారని నగర పాలక సంస్థకు దీర్ఘకాలికంగా బకాయిలు చెల్లించిన మొండి బకాయిదార్లను



రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు వారీగా ఆస్తి పన్ను మరియు ఖాళీ స్థల పన్ను వారీగా మొదటి 10మంది బకాయిదార్లను గుర్తించి రెవెన్యూ రీకవరి నోటీసులను సిద్ధం చేసి, జారీకి చర్యలు తీసుకోవాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించారు. అనంతరం నగరంలో అండర్ అసెస్మెంట్లు, అన్ అసెస్మెంట్లు గుర్తించామని ఇకనుండి పన్ను విధింపు పై ఉపేక్షించమని, వినియోగం మేరకు పన్ను తప్పనిసరిగా ఉండాలని స్పష్టంచేశారు. 7రోజుల్లో గడువు కేటాయిస్తున్నామని, సచివాలయాల వారీగా అడ్మిన్లు ఉదయం 8గంటలకే వార్డుల్లో పర్యటించి అండర్ మరియు అన్ అసెస్మెంట్లు ప్రక్రియను డ్రైవ్‌మోడ్‌లో పూర్తిచేయాలని ఆదేశించారు. అదనపు కమీషనర్, డిప్యూటీ కమీషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, భవనాల వినియోగం మేరకు పన్ను ఉందీ లేనిదీ తనిఖీలు చేయాలన్నారు. టిడిఆర్ బాండ్ల జారీ సమయంలో సదరు స్థలయాజమాని నగరపాలక సంస్థకు బకాయిలన్నీ చెల్లించి రెవెన్యూ అధికారులతో దృవీకరణ ఎన్‌ఓసి ఇస్తేనే బాండ్లు జారీ చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. విభాగాధిపతులు, డిప్యూటీ కమీషనర్లు, అదనపు కమీషనర్లు సచివాలయాలను తనికీ చేయాలని ప్రతి సోమవారం స్పందనలో సచివాలయాల పనితీరు పై ప్రత్యేక సమీక్ష చేస్తామని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కమీషనర్ పి.రోజా, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావు, ఆర్‌ఓలు బాలాజీ బాష, రవికుమార్, పోలేశ్వరరావు, సూపరింటెండెంట్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

# మోటో వాల్డ్ నూతన ఆవిష్కరణ

**గుంటూరు విద్య, నవంబర్ 1, ప్రభాతవార్త :** మోటారు సైకిల్ ప్రయాణంలో ఒక నూతన అనుభూతిని కలిగించే లక్ష్యంతో అత్యాధునికమైన మోటో వాల్ట్ షోరూం వరణ్ జబఖ్ సారధ్యం ప్రసాదంపాడు వద్ద ఆవిష్కరించారు. వేర్వేరు బ్రాండ్లకు చెందిన విస్తృతశ్రేణి సూపర్ బైక్‌లు అన్ని ఒకచోట అందుబాటులో అందించే సదుపాయంతో మోటోవాల్ట్ ప్రారంభించారు. ఈ షోరూం బైకుల సర్వీసులతో పాటు మోటారింగ్‌కు అవసరమైన అన్ని రకాల విడిభాగాలు, ఉత్పత్తులు మరియు యాక్ససరీస్ అందుబాటులో ఉంచుతుంది. మోటోవాల్ట్ రవాణా రంగ వ్యవస్థలో కాలుష్య నివారణ ప్రారంభోత్సవ సందర్భంగా ఆదిశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ జబఖ్ మాట్లాడుతూ మోటోవాల్ట్‌ను ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ షోరూం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా నున్నవివిధ బ్రాండ్ల మోటారు సైకిల్స్‌ను ఉత్సాహపూరితులకు అందించాలనుకుంటున్నాము. మేము ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానంపైన మంచి పట్టు సాధించామని భారతదేశంలోని మా భాగస్వాములు కూడా ఈ గొప్ప సౌలభ్యతను మరియు ఉత్తమ ఖాతాదారుల సేవలను అందిపుచ్చుకుంటారు.

# గుంటూరు వార్త

# యార్డుకు 44వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,నవంబర్ 1,ప్రభాతవార్త :**

గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 44,831 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 43,814 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 11,814 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.7,200నుంచి 26,500వరకు, ఐదవ నంబర్ రకం రూ.20,000నుంచి 26,600 వరకు, 273 నంబర్ రకం రూ.25,000 నుంచి రూ.27,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,000 నుంచి 27,200 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.26,000వరకు, బాడిగి రూ.15,800 నుంచి 28,000వరకు, తాలురకం రూ.5,900 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# ఏపిఎంలు పూర్తిస్థాయిలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**బాపట్ల, నవంబర్1, ప్రభాతవార్త:**

విద్యాశాఖ కార్యక్రమాలపై ఏపిఎంలు పూర్తిస్థాయిలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. సెర్ప్‌లో పనిచేస్తున్న ఏపిఎంలను విద్యాశాఖకు బదలాయించిన నేపద్యంలో సమగ్ర శిక్ష అభియాన్ అద్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్య క్రమం బాపట్ల జిల్లాలోని విత్తనాభివృద్ధి సంస్థ శిక్షణా కేంద్రంలో మంగళవారం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఎపిఎంలకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

చేపడుతున్న నాడునేడు కార్యక్రమాలపై పర్యవేక్షణ పెరగాలన్నారు. నాడునేడు పాఠశాలల అభివృద్ధి పనులు నాణ్యతతోచేపట్టేలా ఏపిఎంలు బాద్యతగా పనిచేయాలన్నారు. అభివృద్ధికార్యక్రమాలు పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. భావితరాలకుఎంతో ప్రయోజనం కల్పించాలనే ఉద్ధేశ్యంతో నాడునేడు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సమర్ధవంతంగా చేపడుతున్నారన్నారు. విద్యా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకుఎంతో ప్రయోజనం కల్పిస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యా భోధన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చక్కటి కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంట విద్యార్థులు చదువుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంచి విద్య అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని పర్యవేక్షించే అవకాశం ఏపిఎంలకు రాష్ట్రప్రభుత్వం కల్పించటం శుభపరిణామమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేలాఏపిఎంలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల విద్యాశాఖ అధికారులు, రిసోర్స్ పర్సన్‌లతో సంయుక్తంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ అర్జెడీ ఎస్ సుబ్బారావు, బాపట్ల డిఆర్డిఎపిడి అర్జున్‌రావు, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఏపిఎంలు, తదితరులుపాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని
# ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**బాపట్ల, నవంబర్1, ప్రభాతవార్త:**

అమరజీవి పొట్టి శ్రీరాములు జివితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణణ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ ధినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జెసి


అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పిస్తున్నజిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

కె.శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ భాషా ప్రయుక్తరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంచేశారన్నారు. అధికారులు వ్యక్తిగత స్వార్ధం లేకుండా ప్రజాసేవ చేయాలన్నారు. అధికారులుసమాజానికి మేలుకలిగే విధంగా పనిచేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, పౌరసరఫరాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, ఫౌరసరఫరాలశాఖ డి.ఎం శ్రీలక్ష్మి, డిఎస్ఓ విలియమ్స్, డిపిఆర్ఓ మోహన్‌రాజు, కలెక్టరేట్ ఎఓ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు

**గుంటూరు మెడికల్, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఉచిత న్యాయ సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆస్పత్రిలో సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్ధసారధి తెలిపారు. మంగళవారం జిజిహెచ్ మానసిక విభాగం ఓపిలో న్యాయ సహాయ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శుశృత హాల్లో వైద్యులు వైద్యసిబ్బందితో జరిగిన సమావేశంలో పార్ధసారధి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగి న్యాయపరమైన




సమస్యలు వచ్చినప్పుడు బాధితులకు న్యాయం జరిగే విధంగా సేవా కేంద్రం పనిచేస్తుందని ఆయన అన్నారు. మూడేళ్ళ తర్వాత తిరిగి ఆస్పత్రిలో ఈ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించామని ఆయన చెప్పారు. లీగల్ సమస్యలు ఎదురైనప్పుడు సేవా కేంద్రంలోని న్యాయవాదిని సంప్రదించాలన్నారు. ఆయనంతో పాటు కౌన్సిలర్‌ను నియమించామన్నారు. వీరిద్దరూ వారంలో

శుక్ర, శని వారం రెండు రోజులపాటు జిజిహెచ్‌లో అందుబాటులో ఉంటారన్నారు. వీరి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైతే లీగల్ సర్వీస్ అథారిటి కూడా సహాయ పడుతుందని భరోసా కల్పించారు. రాబోయే కాలంలో కూడా సహాయ సహకారాలు అందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషిచేయాలని ఆయన తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే బాధితులు ఈ కేంద్రం ద్వారా ఉచితంగా న్యాయ సహాయాన్ని పొందాలన్నారు. ఈ కేంద్రానికి సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అన్నారు. న్యాయ సహాయ సేవా కేంద్రం న్యాయవాది కట్టా కాళిదాసు మాట్లాడుతూ ఎంతోపేరు ప్రఖ్యాతులున్న ఈ ఆస్పత్రిలో న్యాయ సహాయ సేవా కేంద్రం బాధితులకు అండగా నిలుస్తుందని అన్నారు. మానసిక విభాగం డాక్టర్ కిరణ్ వందన సమర్పణ చేశారు.

# ఏపికి ఏకైక రాజధానిగా అమరావతినే ప్రకటించాలి

**గుంటూరు అర్బన్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

అమరావతి రైతుల పాదయాత్రపై ప్రభుత్వ పిటిషన్ గౌరవ హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెదేపా సీనియర్ నేత, ఏపి బిసి, సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పట్ల అనుసరిస్తున్న నిరంకుశ విధానాలు విడనాడి వారి న్యాయబద్ధమైన యాత్రకు అడ్డంకులు కలిగించకుండా సహకరించాలని డిమాండ్



చేశారు. ఒకేరాష్ట్రం ఒకే రాజధాని నినాదంతో అమరావతి నుండి అరసవిల్లి వరకు అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర గౌరవ హైకోర్టు అనుమతితో అద్భుతరీతిలో సాగుతోందని ఈ యాత్రకు రాష్టంలోని అన్ని ప్రాంతాల్లో అద్భుతరీతిలో అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తూ వారికి అఖండ నీరాజనాలు పడుతున్నారని స్పష్టంచేశారు. అమరావతి రైతుల పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న అధ్భుత స్పందనకు ప్రభుత్వం భయపడి పాదయాత్ర అనుమతులు రద్దుచేయాలని హైకోర్టును కోరగా దాన్ని ఈరోజు గౌరవ హైకోర్టు కొట్టివేయడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతేనని స్పష్టం చేశారు. అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారు, ప్రజల అండదండలతో అమరావతే రాష్ట్రానికి రాజధాని కావడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం నిరంకుశ నిర్ణయాల వలన వారు రాష్ట్రద్రోహులుగా మిగిలిపోతారన్నారు. అమరావతినే రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అంగీకరించాలని డాక్టర్ నిమ్మల శేషయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేం
### - జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాము

**గుంటూరు రూరల్, నవంబరు 1, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రం ఏర్పడటానికి ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేమని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము



కొనియాడారు. మండలంలోని లాలుపురం పంచాయతీలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లితో పాటుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. పంచాయతీ సిబ్బందికి బట్టలతో పాటుగా సామాగ్రిని అందించారు. కార్య క్రమంలో ఈవోపీఆర్‌డీ కె.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మీనాక్షి, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**గుంటూరు, నవంబరు 1, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలసి ఆయన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మరుగున పడేసి ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా జగన్ వచ్చిన తరువాత ఈ వేడుకలను నిర్వహిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు.



ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలోనేఏర్పడిన మొట్టమెదటి భాషా ప్రయుక్త రాష్ట్రం మనది కావడం తెలుగు వారికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆతుకూరి ఆంజనేయులు, వీరాంజనేయులు, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, షేక్ రోషన్, ఎం.వెంకటరత్నం, బోడపాటి కిషోర్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులుచైతన్య, ఫరియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడుల సాధనకు కృషిచేయాలి: డీఏవో

**గుంటూరు, నవంబరు 1, ప్రభాతవార్త:** రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా తోడ్పాటు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు సూచించారు. గుంటూరు నగరంలోని కలెక్టరేట్ రోడ్డు కృషీభవన్‌లో మంగళవారం పొలం బడి కార్యక్రమానికి సంబంధించి 'గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ - సర్టిఫికేషన్' అనుఅంశంపై శిక్షణా కార్యక్రమం




జరిగింది. సదస్సులో సీనియర్ శాస్త్రవేత్త బి.కృష్ణవేణి(బాపట్ల), సీనియర్ శాస్త్రవేత్త అగ్రానమి వెంకటలక్ష్మి(లాంఫాం), సీనియర్ శాస్త్రవేత్త వాసుదేవరావు(బాపట్ల) తదితరులు పాల్గొని వివిధ పంటల్లో పాటించాల్సిన గాప్ పద్ధతుల గురించి చక్కగా వివరించారు. అలాగే గాప్ సర్టిఫికేషన్ గురించి సారిక, రమణకుమార్‌తోపాటుగా ఏడీఏలు, ఏవోలు అవగాహ కల్పించారు. కార్యక్రమంలో డిటిసి, ఆత్మ పీడీ జి.రామారావు, జిల్లా ఉద్యానవనశాకాధికారి ఎన్.సుజాత. పి.రామాంజనే యులు, వ్యవసాయాధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించని వాహనాలపై కేసులు నమోదు

**గుంటూరు, నవంబరు 1, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా పన్నులు చెల్లించని వాహనాలపై కేసులు నమోదుచేస్తున్నట్లు గుంటూరు జిల్లా ఉప రవాణా కమీషనర్ కరీం మంగళవారం తెలిపారు. డిసెంబరు త్రైమాసికానికి చెల్లించాల్సిన పన్నుల గడువు అక్టోబరు 21తో ముగిసింది. ఈ నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలుచేపట్టారు. ఈ తనిఖీల్లో పన్నులు చెల్లించని 45 వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. పన్నులు చెల్లించాల్సిన వాహనదారులు స్వచ్ఛందంగా చెల్లిస్తే 50 శాతం అపరాధ రుసుంతో చెల్లించవచ్చు. అధికారుల తనిఖీల్లో పట్టుబడితే మాత్రం 100 శాతం జరిమానా, అపరాధ రుసుంతో పాటుగా వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అధికారులు సూచించారు. అలాగే జిల్లా రవాణా శాఖ అక్టోబరు మాసంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నట్లు వారు పేర్కొన్నారు. వాస్తవంగా



రూ.90.40 లక్షల లక్ష్యాన్ని నిర్దేశించగా 169.25 శాతం లక్ష్యసాధనతో రూ.1.53 కోట్ల మేర వసూలు చేసినట్లు వివరించారు. మొత్తం 2281 కేసులతో పాటుగా పన్నులు, పెనాల్టీల రూపంలో ఆయామొత్తాన్ని చేరుకున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 9 మంది మోటర్ వాహన తనిఖీ అధికారుల ఆధ్వర్యంలో ఈ లక్ష్యాలను అధికమించినట్లు కరీం వివరించారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహించరాదు

**నిజాంపట్నం, నవంబరు 1, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా పశువులకు ట్రీట్‌మెంట్ ఇవ్వాలని జిల్లా డిఏహెచ్ఓ డాక్టర్ అనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని కూచినపూడి పశువైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సహకారంతో పశువైద్యశాల చిన్నచిన్న రిపేర్లు చేయించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అన్ని గ్రామాలలో అందరికీఅందుబాటులో ఉండాలనే అవగాహ సదస్సు లు జరిపించాలన్నారు. పశుమత్స్యదర్శిని గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఎడి డాక్టర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజులో నిర్వహించిన పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు.



# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**కొల్లూరు, నవంబరు 1, ప్రభాతవార్త :** తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని శ్రీసాయివాసవీ విద్యానికేతన్ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కబడీ జూనియర్, సీనియర్ జట్లకు కొండేటి సంజన, గల్లా గాయత్రి, సమ్మెట సాహితిలు, ఖోఖో జూనియర్, సీనియర్ విభాగాలకు గల్లా గాయత్రి, సమ్మెట సాహితి, బిట్రగుంట కీర్తి,బొద్దుల సాహితి,ఒగ్గు తెజశ్రీ, తోట ప్రవల్లిక, సోమరౌతు లక్ష్మీపూజిత, తోట మధులత, కొండేటి సంజనలు, టెన్నికాయిట్‌కు బిట్రగుంట కీర్తిశ్రీ, యోగాకు దాసర గణేష్‌లుఎంపికయ్యారన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు.



# ఎన్జీ రంగా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** రైతు బంధు, ఉత్తమ పార్లమెంటేరియన్ ఎన్జీ రంగా 122వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటి సభ్యులు స్పష్టం చేశారు. నిడుబ్రోలు ఎన్జీరంగా స్వగృహంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఉత్సవాలపై చర్చించారు. ఈ నెల 7వ తేదీన జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా మొదటగా ఎన్జీ రంగా సమాధికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత నిడుబ్రోలు ఎన్జీరంగా గో భూమి వద్ద సభా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, డాక్టర్ ఎలమంచిలి శివాజి, మాజీ ఎమ్మెల్యే గౌతమ్ శ్యామ్ సుందర శివాజి, శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య,పలువురు వ్యవసాయ పరిశోధకులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రంగా అభిమానులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, రామినేని కిషోర్‌బాబు, బొద్దులూరి రంగారావు, గోగినేని వెంకటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరారవు, ఆకుల జానకిబాబు, గురుబాలు, రామమోహనరావు, కొసరాజు వెంకట్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సరికొత్త రకాలతోనే ఆరోగ్యాభివృద్ధి

**- రీసెర్చ్ యూనిట్ లీడర్ డాక్టర్ నేసే శ్రీనివాసులు**

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** విద్యార్థులు తమ పరిశోధనలతో రూపొందించే సరికొత్త వరి రకాలు భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడుతాయని ఫిలిప్పైన్‌లోని ఐఆర్ఆర్ఐ రీసెర్చ్ యూనిట్ లీడర్ డాక్టర్‌నేసే శ్రీనివాసులు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ కాన్ఫరెన్సును రెండో రోజు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ నేసే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళికి తక్కువ చక్కెరలున్న(లోగ్లైసమిక్) ఇండెక్స్ బియ్యం రకాలు అవసరమన్నారు. వీటిని వారి బృందం డెవలప్ చేసిందని, వీటిని వినియోగించడం వల్ల మధుమేహం, ఇతర వ్యాధులను నివారించవచ్చునని తెలియజేశారు. మరో అతిథి డాక్టర్ భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విటమిన్ లోపం ఉన్నవారిపైన డయాబెటిక్ రెటినోపతి, రెటినోటీస్ పిగ్మెంటోసా అనే వ్యాధులు మానవాళిపై ఏవిధంగా ప్రభావితం చూపుతాయో వివరించారు. ఈ వ్యాధులను నివారించడానికి ఆరోగ్యకమైన విటమిన్ డైట్ అవసరమని పేర్కొన్నారు. కేరళలోని అమృత యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ డాక్టర్ బిపిన్ జీ.నాయర్ మాట్లాడుతూ యాంటీమైక్రోబయాల్ రెసిస్టెన్స్‌తో పాటు యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా పనిచేసే ఫేజ్ థెరపీ(వైరల్ థెరపీ) యొక్క వశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అమరజీవి స్ఫూర్తితో ముందుకు సాగాలి

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** అమరజీవి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు సూచించారు. స్థానిక రేపల్లె బస్టాండ్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1952 అక్టోబరు 19న పొట్టి శ్రీరాములు ప్రత్యేకాంధ్ర సాధన కోసం మద్రాసులో ఆమరణ నిరాహార దీక్షను చేపట్టారన్నారు. తన నిరాహారదీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్నారన్నారు. ఈ క్రమంలో 1956 నవంబర్ 1న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిందన్నారు. మనమంతా అమరజీవి త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో టివిఎస్ఆర్ కృష్ణ, బి.వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాసరావు, పి.వి.సుబ్బారావు, కె.భీమేశ్వరరావు,యల్ మరళి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి ప్రాణత్యాగంతోనే ఆంధ్రరాష్ట్ర అవతరణ

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగానే భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల చెప్పారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవనం పద్మలీల మాట్లాడుతూగత పాలకులు మరుగున పడేసిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. అమరజీవి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్మోహనరెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, నాగసూరి ప్రతాప్‌బాబు, అంబటి వెంకటేశ్వరరావు, అల్లం సాంబయ్య, అమిరినేని సాంబశివరావు, ప్రగడ వీరభద్ర బాలాజి,కొల్లేరు శ్రీనివాసరావు, గేరా సంజీవ్, బొద్దులూరి రంగారావు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# రూరల్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా తెనాలి డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్ మంగళవారం సందర్శించారు. స్టేషన్ మొత్తాన్ని కలయతిరిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలతో స్టేషన్‌కు వస్తున్న బాధితులను స్టేషన్ సిబ్బంది ఏ విధంగా రిసీవ్ చేసుకొంటున్నారన్న విషయాలపై ఆరా తీశారు. డియస్పీ వస్తురన్న సమాచారంతో స్టేషన్ పూలమాలలో అలంకరించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో, స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. అనేక సమస్యలతో స్టేషన్‌కు వచ్చేవారిపట్ల స్నేహపూర్వక భావంతో వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలయ్యే విధంగా చూడాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. రికార్డులను పక్కాగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ పి.ప్రభాకరరావు, ఎస్సై బండ్ల భార్గవ్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిత్య స్మరణీయులు పొట్టి శ్రీరాములు

**- డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్**

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** ప్రతి ఒక్క తెలుగువారికి నిత్య స్మరణీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ఆంధ్రులను ఉమ్మడి రాష్ట్రంలో చులకన భావంతో చూసేవారన్నారు. వారి అవమానాలను తట్టుకోలేక తెలుగు ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సాగిందన్నారు. ఉద్యమానికి పొట్టి శ్రీరాములు ప్రధాన భాగస్వామి అయ్యారన్నారు. ఆయన ప్రాణత్యాగం ఫలితంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, విఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల క్లెయిముల విచారణ వేగవంతం చేయాలి

**- డిప్యూటీ తహశీల్దార్ సివియల్ ఫణికుమార్**

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** బియల్వోలు వారి పరిధిలోని ఓటర్ల క్లెయిములను పక్కాగా విచారణ చేయాలని, ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతంగా జరిగేవిధంగా చూడాలని డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్(ఎన్నికలు) ఆదేశించారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలోని సచివాలయంలో బిల్వోలతో మాట్లాడారు. నండూరు గ్రామంలో ఓటర్ల జాబితా ప్రక్రియ మందకొడిగా సాగుతుందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటరుకు కార్డుకు ఆధార్ సీడింగ్ ఏ మేరకు వచ్చిందన్న విషయాన్ని కూడా ఆయన పరిశీలించారు. వివిధ క్లెయిములను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఓటర్లు ఆధార్‌కార్డు ఇవ్వడానికి ఇష్టపడకపోతే మిగిలిన ఐడి కార్డులను ఏవైనా తీసుకొని లింక్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా సంబంధిత ఐడికార్డులను ఉపయోగించవచ్చని సూచించారు.



# అమరజీవి ఆశయాలు కొనసాగిద్దాం

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** అమరజీవి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించి సాధించిన మహానాయకుడు పొట్టి శ్రీరాములు అని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు సంబంధించిన పలు విషయాలను పలువురు నాయకులు సవివరంగా వివరించారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మాదల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, అరెప్రసాద్, షేక్ బాజి, గరిగంటి సాయిబాబు,సిలార్‌బాషా, పఠాన్ ఫైజుల్లాఖాన్, అనిశెట్టి వీరబాబు పాల్గొన్నారు.



# ఉర్దూ ఘర్ నిర్వహణ సమస్య పరిష్కరించాలి

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** ముస్లీం షాదీఖానా, ఉర్దూ ఘర్ నిర్వహణ విషయానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ ముస్లీం పెద్దలు మంగళవారం తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని నాల్గవ వార్డులో ఉన్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ముస్లీం షాదీఖానా/ఉర్దూ ఘర్‌ను పేద ముస్లీంల వివాహాలు చేసుకొనేందుకు ఫీజును వసూలు చేస్తున్నారని, ఫీజు లేకుండా పేద ముస్లీంలు వివాహాలు జరుపుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. షాదీఖానాలో వివాహాలు చేసుకొనేందుకు నామ మాత్రపు ఫీజు మాత్రమే వసూలు చేయాలని కోరారు. ముస్లీంలకు సంబంధించిన చిన్న చిన్న సమావేశాలు, ఏమైనా తీర్మానాలు, కుటుంబ సమస్యలు మాట్లాడి పరిష్కరించుకొనేందుకు ఉర్దూ ఘర్ నిర్మించారని చెప్పారు. ఇలాంటి వాటికి ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన , న్యాయవాది షేక్ బాజిసాహెబ్, షేక్ సిలార్ సాహెబ్, షేక్ రఫీ, పఠాన్ ఫైజుల్లాఖాన్, జానీబేగ్ తదితరులున్నారు.



# ఆలయ అభివృద్ధిపై కేంద్రానికి నివేదించాలని వినతి

**పెదకాకాని,నవంబర్.1,ప్రభాతవార్త:** పెదకాకానిలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై కేంద్రానికి నివేదించాలని మంత్రి ఆర్కే.రోజను ఆలమ సహాయకమీషనర్‌శ్రీనివాసురెడ్డి,ఆలయ వేదపండితులు కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనీపై మంత్రి స్పందిస్తూ వినతి పత్రాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆలయఅభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# బిసిల అభివృద్ధికి ఎనలేనికృషి చేసిన వ్యక్తి సిఎం జగన్

**రేపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసిల అభివృద్ధికి ఎనలేని కృషి చేసి వారి అభివృద్ధికి బాటలువేసిన వ్యక్తి సిఎం జగన్మోహనరెడ్డి అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 19వ వార్డులో ఆయన ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు నిరుత్సాహానికి గురై ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా మాట్లాడుతున్నారన్నారు. ఈ వార్డులో ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని వారంతా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుంచి కులమత పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు నవరత్నాల పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ,వైస్‌ఛైర్మన్లు టికెవిగుప్త, జి ప్రశాంత్, మోపిదేవి రాజీవ్, గడ్డం రాధాకృష్ణమూర్తి, అల్లం శెట్టి శ్రీనివాసరావు, రెడ్డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

**రేపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త :** ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఎల్ఐసి ఉద్యోగులు ఆయనను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.



# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించటంలో పొట్టి శ్రీరాములుచేసిన కృషి మరువరానిదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ టికెవి గుప్త అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సాధించటం కోసం ప్రాణాన్ని త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నారాయణమూర్తి, కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

**తాడేపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు. మంగళవారం తాడేపల్లిలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయటం, నేటి తరాలకుగ్రంథాలయాలను సన్నిహితంచేయటమే ధ్యేయంగా నిర్వహిస్తున్నామన్నారు.



# పవన్ కల్యాణ్ ఫ్లెక్సీలు చింపి పేడ కొట్టటం దారుణం

**తాడేపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** గత రాత్రి ఇప్పటం గ్రామంలో జనసేన రాజకీయవ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రసంగిస్తున్న సమయంలో కరెంట్ పోయిన సమయంలో స్థానిక వైకాపా కార్యకర్తలు తమ అధినేత పవన్ కల్యాణ్ ఫెక్సీలుచింపివేసి,పేడ కొట్టటం దారుణమని జనసేన ఇప్పటం గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీధర్ అన్నారు. ఈ విషయమై తాడేపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగా కరెంట్‌కట్‌చేసి పవన్‌కల్యాణ్ ఫ్లెక్సీ చింపారన్నారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని పోలీస్‌లు పట్టుకుంటారనే నమ్మకం తమకుందన్నారు. మాకు తగినన్యాయం జరగకపోతే ఏ విధమైన చర్యలు తీసుకోవాలో మా నాయకుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇటువంటి చర్యలకు మరోసారి పాల్పడరాదని, వాళ్ళు చీకటిలో చేస్తారు , మేము చేయాలనుకుంటే మా నాయకుడు ఏమైతే చెప్పాడో దానికి మేమందరం సిద్ధమన్నారు.



# వైఎస్ జగన్ పాలనలోనే బిసి కులాల అభివృద్ధి

**కొల్లూరు, నవంబరు 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలోనే బిసి కులాల అభివృద్ధి జరిగిందని వైస్‌ఎంపిపి మురాల రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిసి కులాలకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నదన్నారు. కల్లు గీత కార్మికులకు కల్లుకిస్తీ రద్దు చేసి వైఎస్సార్ భీమా కల్లు గీత కార్మికులకు అన్వయించే దిశగా జివోను విడుదల చేయటం పట్ల బిసిలపై జగన్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. గీత కార్మికులు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందితే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విధంగా జివో జారీచేశారన్నారు. సాంఘీక సంక్షేమశాఖ మంత్రి వేమూరు నియోజకవర్గంలో రాజకీయ పదవులలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సంక్షేమ పథకాలు బిసిలకు ఎక్కువ అందాయన్నారు. రాజ్యాధికారంలో బిసిలను భాగస్వాములను చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. బిసి వర్గాల ప్రజలు 2024 ఎన్నికలలో నాగార్జునకు అండగా ఉండి విజయం చేకూర్చే విధంగా పాటుపడాలన్నారు.



# నేటి యువత అమరజీవిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**అమృతలూరు, నవంబరు 1, ప్రభాతవార్త :**

అమరజీవి పొట్టి శ్రీరాములును నేటియువత స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య



కల్యాణ మండపంలో గ్రామసు ్థలు పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కట్టుపల్లి రాంబాబు,కైతేపల్లి రాంబాబు, గ్రంధి సురేష్, శ్రీనివాసరావు, ఆర్ఎంపి బాష, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం

**నరసరావుపేట టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డులో నివాసం ఉంటున్న పేద కుటుంబానికి మంగళవారం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని వైకాపా మైనార్టీ సెల్ నాయకులు షేక్.ఖాదర్‌బాషా అందించారు. వార్డులో నివాసముంటున్న షేక్.మహబూబి అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం అందుకున్న వార్డు నాయకులు ఎమ్మెల్యే గోపిరెడ్డికి తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు షేక్.ఖాదర్‌బాషా అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.



# సిఎం చేతుల మీదుగా ఎస్.ఐ.హజరత్తయ్యకు అవార్డు

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నరసరావుపేట రూరల్ ఎస్.ఐ. వై.హజరత్తయ్య రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా అవార్డును ఎస్.ఐ.హజరత్తయ్యకు అందజేశారు. ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న బాధిత మహిళ దిశయాప్ ద్వారా ఫిర్యాదు ఇవ్వగా ఎస్.ఐ.హజరత్తయ్య తక్షణమే స్పందించారు. నిమిషాల్లో అక్కడకు చేరుకొని ఆమెను కాపాడారు. సమస్యను గుర్తించి మహిళకు అండగా నిలిచిన ఎస్.ఐ.హజరత్తయ్య సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ లైఫ్ ఎచ్యూవ్‌మెంట్ అవార్డును అందించింది. అవార్డును అందుకున్న హజరత్తయ్యను సి.ఐ.భక్తవత్సలరెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించారు.



# కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** స్థానిక ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు కొనసాగాయి. 25 సంవత్సరాలలోపు పురుషుల సెలక్షన్ క్రికెట్ మ్యాచ్‌లలో కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య పోటీ జరిగింది. కృష్ణా జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఆట ఆలస్యంగా ప్రారంభమైంది. కృష్ణా జిల్లా జట్టు వెంట వెంటనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ జట్టులోని దుర్మారావు అర్ధ సెంచరీ చేశారు. ప్రకాశం జిల్లా జట్టులో రెండు వికెట్లను చెన్నారావు సాధించారు. మూడవ రోజు ఆట బుధవారం కొనసాగుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు తెలియజేశారు.

# నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : నకిలీ** సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను వన్‌టౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి నరసరావుపేటకు చెందిన శ్యామ్ ప్రసన్నకుమార్ (అలియాస్ సన్నీ), గురవాయపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి వెంకట రామారావు (అలియాస్ వంశీ)లను అదుపులోకి తీసుకొని వివరాలను విలేకర్ల సమావేశంలో డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్, సి.ఐ.అశోక్‌కుమార్, ఎస్.ఐ.నిమ్మకూరి వెంకటేశ్వరరావులు తెలియజేశారు. ప్రకాష్‌నగర్‌లో సైబర్ కేఫ్ అనే షాపు ద్వారా ఈ నకిలీ సర్టిఫికెట్ల తయారీ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిమ్మతోటకు చెందిన మణికంఠ, జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీకి చెందిన వంశీకుమార్, ఆర్‌విఆర్ అండ్ జేసి కళాశాలకు చెందిన వెంకటప్రశాంత్‌సాయి, కె.కార్తీక్, మణిచంద్ తదితరులు ఫేక్ సర్టిఫికెట్లను నిందితుల వద్ద నుండి తీసుకొని డబ్బులు నష్టపోయారని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఇటువంటి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న వారికి దూరంగా ఉండాలన్నారు. వారి మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలను పొందాల్సిన వారు పోలీస్ కేసుల్లో ఇరుక్కొని జైలుపాలు కావద్దని డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు సూచించారు. నిందితులను అరెస్ట్ చేసిన ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు బృందాన్ని వారు అభినందించారు.




# వైకాపా పాలనలో భారాలు అధికం

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో ప్రజలపై భారాలు అధికమయ్యాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం వినుకొండరోడ్డు లోని ఆర్టీసీ కాలనీలో బాదుడేబాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపై అన్నిభారాలను అధికంగా ప్రభుత్వం మోపుతుందన్నారు. కరెంట్ కోతలు పెంచి విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయన్నారు. చంద్రన్నభీమా, నిరుద్యోగ భృతి వంటివి రద్దు చేయడం దారుణమన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ తెలుగురాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ప్రతి తెలుగువాడు ఆయన త్యాగాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలుగుభాషను మాట్లాడేవారందరూ ఒకే రాష్ట్రంలో ఉండాలనే ఆశయంతో చివరి ఊపిరి వరకు ఆయన కృషి చేశారని డాక్టర్ చదలావడ అరవింద్‌బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వనమా సాంబశివరావు, సత్యనారాయణ, సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత భారతదేశం అనే అంశంపై పోటీలు

**నరసరావుపేట, నవంబర్ 1 ప్రభాతవార్త : అవినీతి** రహిత భారతదేశం అనే అంశంపై కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మంగళవారం క్విజ్ పోటీలు జరిగాయి. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.మారుతీరామ్, బ్యాంక్ ఛైర్మన్ కామేశ్వరరావు, విజిలెన్స్ అధికారులు విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, మేనేజర్ బాలాజీ తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. భావిభారత పౌరులు అవినీతిలేని సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ భారాలు

**నకరికల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యుత్ భారాలు రోజు రోజుకి ప్రజలపై పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ అసమర్థ తీరుతో ఇతర రాష్ట్రాలలో కన్నా ఏపిలో విద్యుత్ వినియోగదారులు అధికంగా ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ రూ.3 వేలు ఉంటే ఏపిలో మాత్రం మీటర్ రూ.6వేలకు ప్రభుత్వం ఇవ్వటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మీటర్ల మార్పు ప్రక్రియ పూర్తిగా వినియోగదారులకు నష్టం కలిగిస్తుందన్నారు. స్మార్ట్ మీటర్లను ప్రిపెయిడ్‌కు మాత్రమే అనుమతి ఉండటం, పోస్ట్ పోయిడ్‌కు అనుమతి లేకపోవడం వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలలో ఉన్న విద్యుత్ సమస్యలు ప్రజలపై భారాలు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపకు చెందిన కాంట్రాక్ట్ సంస్థకు లబ్ది చేకూర్చేందుకు మన రాష్ట్రంలో వినియోగదారులపై భారాలను మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికే పన్నులపై పన్నులు వేస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో మరోసారి వంద కోట్ల భారాలను మోపేందుకు సిద్ధం కావడం శోచనీయమని, ప్రజా వ్యతిరేక విధానంపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సచివాలయాల ద్వారా ప్రజలకు సుపరిపాలన

**రాజుపాలెం, నవంబర్ 1 ప్రభాతవార్త :** సుపరిపాలన, పారదర్శక సంక్షేమం, వైద్యం గడప వద్దకే అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో గత మూడేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రభుత్వం నుంచి అందిన లబ్దిని అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించి ఆరా తీశారు. సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు స్పష్టంగా పేర్కొనడంతో అంబటి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గడపగడపలో వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆయన ఆదేశించారు. ఈ మూడేళ్ళలో కొరవడిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సి.సి.రోడ్లు, కల్వర్టులు, సైడ్ డ్రైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనకు సచివాలయ నిధులు వెచ్చించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, సర్పంచ్ నూర్‌బాషా, సయద్ హుస్సేన్, ఎంపిటిసి షేక్.మహబూబ్ సుభాని, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండికల్లు శ్రీను, తోట లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, తహశీల్దార్ శివారెడ్డి, సచివాలయ కార్యదర్శి టాగూర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, స్థానిక పెద్దలు, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు

**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** స్థానిక గాంధీచౌక్ నందు, గాంధీ బొమ్మల వద్ద ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం వైభవంగా జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం ముందు అడ్డంకి కాదని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆర్యవైశ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా దేశ నాయకుల విగ్రహాలకు పూల దండలు సమర్పించి, అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మితులసి సాంబశివరావు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, మెమెంటో సుబ్బారావు, దివ్వెల శ్రీనివాసరావు, దివ్వెల సతీష్, జవ్వాజి సత్యనారాయణ, అనుమాలశెట్టి వెంకటేశ్వరరావు, పులికొండ శ్రీనివాసరావు, గోరంట్ల సింగరయ్య, దేవతి సుబ్బారావు, పొత్తూరి వెంకట దుర్గారావు, పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు జవ్వాజి లక్ష్మి, సెక్రటరీ రంగా రమాదేవి, కోట నాగ వరలక్ష్మి పాల్గొన్నారు.



# కిడ్నీ బాధితురాలికి నూతన పెన్షన్ అందజేత

**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డులో నివసిస్తున్న తురకా లూసీ అనే మహిళకు ఆరోగ్యం దెబ్బతిని కిడ్నీ డయాలసిస్ చేయించుకుంటున్న కారణంగా ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం, కుటుంబ అవసరాలకు వైకాపా ప్రభుత్వం నుంచి అందవలసిన పెన్షన్ రూ.10 వేలను కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తురక లూసీకి అందించారు. ఈ సందర్భంగా లూసీ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పెన్షన్ 9వ వార్డు కౌన్సిలర్ చుక్కా శాంతి శ్రీసాగరిక ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్కా మోసెస్, 6వ సచివాలయం సెక్రటరీ ఎస్.శ్రీనివాసరావు, వాలంటీర్ రవి పాల్గొన్నారు.



# ప్రతి భారతీయుడు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** భారతదేశంలో జన్మించిన ప్రతి భారతీయుడు కుల,మత, ప్రాంతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు, న్యాయవాది యం.ఏడుకొండలు అన్నారు. విద్యార్థులలో రాజ్యాంగంపై అవగాహన కోసం భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు అనే అంశంపై ఈ నెల 12న సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయి వ్యకృత్వ పోటీలు అమరావతి పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా సైకిళ్ళు ఇవ్వనున్నామన్నారు. పోటీలో నియోజకవర్గానికి సంబంధించి 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు అర్హులన్నారు. వివరాల కోసం : 9849819627ను సంప్రదించాలన్నారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి యు.విద్యాసాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంభాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## కార్తీక దీపోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** కార్తీక మాసం మాసాలలో కల్లా విశిష్టమైన మాసం. అందులోనూ కార్తీక సోమవారం రోజు రాత్రి 10 గంటలకు గడియారస్తంభం వద్ద గల కోదండ రామాలయంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో రామాలయం కమిటీ వారు రంగరంగ వైభవంగా దీపోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జనరంజకంగా వైకాపా పాలన

**వినుకొండ,నవంబర్1,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు జేజేలు కొడుతున్నారని, గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 100 రోజులు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మంగళవారం మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని 44 గ్రామ సచివాలయ పరిధిలో 120 గ్రామాలకు పైగా ఇప్పటి వరకు పర్యటించామన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఆనందం, సంతోషంతో ఆహ్వానించారని, సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామ సచివాయ పరిధిలోని సమస్యలు పరిష్కారం కోసం రూ. 20లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలు వైకాపాపై మెండుగా ఉన్నాయని తమపై పెట్టుకున్న నమ్మకానికి మరింతగా కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పెట్రోల్, డీజిల్ తదితర ధరల పెరుగుదలను రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా చెబుతూ టీడీపీ బాదుడే-బాదుడు కార్యక్రమం అంటూ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉండి వినుకొండకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. సమావేశంలో వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మనంపాడులో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి, నవంబర్1, ప్రభాతవార్త:** మండలంలోని గుమ్మనంపాడు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టి శ్రీరాములు

**వినుకొండ, నవంబర్1, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక వైకాపా కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర సాధనకు 58 రోజులు పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ టి. రాజేష్‌ఖన్నా, బేతం గాబ్రియేలు, కౌన్సిలర్ షకీలా, బ్రహ్మయ్య, నంది నరసింహారావు, పి.ఎస్ ఖాన్, కోపెల దేవరాజ్, స్వెనోమ్ తదితరులు పాల్గొనానరు.



# ఫోటోగ్రాఫర్ వంగపల్లి బ్రహ్మంకు రాష్ట్రస్థాయి బహుమతి

**వినుకొండ,నవంబర్1,ప్రభాతవార్త:** వినుకొండకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ వంగపల్లి బ్రహ్మం రాష్ట్రస్థాయిలో జరిగిన ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ నందు ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా వుట్ల గ్రామంలో గత నెలలో జరిగిన హుస్సేన్ ఖాన్ 4వ నేషనల్ లెవల్ ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ నందు స్పాట్ కాంపీటిషనల్‌లో నలుపు, తెలుపు సెక్షన్ విభాగంకు గాను ఈ బహుమతిని పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పుర ప్రముఖులు, కళాకారులు, ఫోటోఅండ్‌వీడియో గ్రాఫర్లు బ్రహ్మంకు అభినందనలు తెలియజేశారు.



# జాతీయ స్థాయి పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ

**వినుకొండ, నవంబర్1, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి ఫిట్ జి పోటీ పరీక్షల్లో స్థానిక గీతమ్స్ స్కూల్‌కు చెందిన 10,9,8,7,6,5 తరగతులకు చెందిన డి. స్వాతి, తిరుమల ప్రసన్న, శ్రీలేఖ. కె. పూజిత, కె. లీలా సాగర్, కె. హర్షిత, వై. మేఘన, ఎం. ప్రణతి. వి. యశస్విని, వై కీర్తన, ఎం. మౌనిక, కె. జగన్మోహన్, జి. కుశల్, వీక్షిత, యస్మిత, డి.గాయత్రి, వి. సుచరిత, వి. ధనుష్, టి. మోక్షేంద్ర, సుదీప్తి తదితరులు అత్యత్తమ ప్రతిభ కనబర్చారు. మంగళవారం ఈ మేరకు స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, కరస్పాండెంట్ కోటిరెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# రైతులను ఆదుకోవడంలో వైకాపా విఫలమైంది

**- మాజీ ఎమ్మెల్యే జీ.వీ విమర్శ**

**బొల్లాపల్లి,నవంబర్1,ప్రభాతవార్త:** రైతుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవడంలో వైకాపా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. మంగళవారం మండలంలోని నాయుడుపాలెం, సంగినేడిపాలెం గ్రామాల్లో బాదుడే-బాదుడు కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్య పరిచారు. వైకాపా పాలనలో ఉప్పు కూడా కొనలేని పరిస్థితి ఉందని చెప్పారు. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటాయని, సామాన్య ప్రజల బ్రతుకులు దుర్భరంగా మారాయని అన్నారు. రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పట్టణంలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, నవంబర్1,ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వైయస్ఆర్ సిపి కార్యాలయంలో పార్టీ నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగానికి ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎర్పడిందని, ఆ మహనీయుడు స్ఫూర్తి కొనసాగాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ అద్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి పటేల్, రాష్ట్ర 15వ ఆర్థిక సంఘం సభ్యుడు వడితే కోటనాయక్, సొసైటి అధ్యక్షుడు తోట బ్రహ్మస్వాములు, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, బిట్రా రాజేంద్ర, కోఆప్షన్ మెంబర్ పోలిశెట్టి మస్తాన్, నాయకులు తులాబందుల సుధాకర్, గట్టా హేమ, పెన్నా సాంబశివరావు, దాచేపల్లి నాగేశ్వరరావు, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ల సత్యనారాయణ, శిఖాకొల్లి రామారావు, తులాబందుల మణిదీప్, కూనపురెడ్డినాగు, బాజీ, శొంఠి శ్రీను, బండారు జయకుమార్,ఇక్కుర్తి పవన్, ఉదయగిరి కృష్ణ, నాగయ్య, మిరియాల లక్ష్మీనారాయణ, చల్లా శ్రీను, లతీఫ్, మరియు పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చౌక్ వద్దనున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహనికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే భాష ప్రయుక్త ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని వారు పేర్కొనా న్నరు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఆయన చేసిన త్యాగాలు మరువలేనివి, ఆ త్యాగాన్ని గుర్తు పెట్టుకొని గుర్తు చేసుకోవటమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య



సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, కోశాధికారి పొత్తూరి బ్రహ్మం, ఛీప్ ఆర్గనైజర్ మురికిపూడి ప్రసాద్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మాజేటి వెంకటేశ్వర్లు,మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెటి శ్రీనివాస రావు, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పోలిశెట్టి మస్తాన్, గుర్రం సాంబశివరావు, చేపూరి కృష్ణమూర్తి, దాచేపల్లి నాగేశ్వరరావు, రాచుమల్లు సూర్యారావు, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, తవ్వా నాగమల్లేశ్వరరావు, చిలకల చంద్రశేఖర్, పెరుమాళ్ల సత్యనారాయణ,కొలిశెట్టి సతీష్, గట్టా హేమ, శిఖాకొల్లి రామారావు, కొత్త కోటేశ్వరరావు, పెన్నా సాంబశివరావు, పొట్టి బదిరి, పసుమర్తి సూర్యం, తదితర ఆర్యవైశ్య సంఘనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు పవిత్ర స్మతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమితి పల్నాడు జిల్లా కన్వీనర్ దాచేపల్లి నాగేశ్వరరావు పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## 38వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట, నవంబర్1, ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పిహెచ్‌సి సెంటర్‌ను, అదేవిధంగా ఆరిఫుల్లా నగర్‌లో సిసి రోడ్లను , వీధి లైట్లను చైర్మన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, 38వ వార్డు ఇన్‌చార్జి సుజాత, మైనారిటి సెల్ అధ్యక్షుడు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 32వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర, జిలాని, సుభానిపాల్గొన్నారు

## వైసిపి కార్యకర్త గురవమ్మ భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, నవంబర్1, ప్రభాతవార్త:** 38వ వార్డుకు చెందిన వైసిపి కార్యకర్త బొజ్జా గురవమ్మ మంగళవారం మృతి చెందారు. కాగా ఆమె భౌతిక కాయాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిసి కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, బిట్రా రాజేంద్ర, జిలాని, సుభాని, సుజాతలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం



**చిలకలూరిపేట, నవంబర్1, ప్రభాతవార్త:** పట్టణంలో చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన తన్నీరు సుబ్బారావు గారి నాలుగవ వర్ధంతి పురస్కరించుకొని వారి కుమారుడు తన్నీరు వెంకట్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జి ఊస రమేష్, ఖాదర్, నాగరాజు, అశోక్‌బాబు పాల్గొన్నారు.

## నాదెండ్లలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నాదెండ్ల, నవంబర్1, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర దినోత్సవ వేడుకలను మంగళవారం నిర వ్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నాదెండ్ల యండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక జాకీర్ హుస్సేన్, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యంపిడిఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఎర్పడిందని తెలియచేశారు. ఆయన చేసిన త్యాగాన్ని రా ష్ట్ర ప్రజలు ఎప్పటికి మరువకూడదని వివరించారు.

## దాడిలో గాయపడిన బాజీని పరామర్శించిన రాష్ట్ర టిడిపి నాయకులు



**చిలకలూరిపేట, నవంబర్1, ప్రభాతవార్త:** వైసిపి మూకల దాడిలో గాయపడిన టిడిపి నాయకులు షేక్ బాజీ (ఆర్మీ), షేక్ ఖాసీంలను గుంటూరు రమేష్ ఆసుపత్రిలో మంగళవారం రాష్ట్ర టిడిపి నాయకుడు పరామర్శించారు. వీరిలో రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, గుంటూరు ఒన్‌టౌన్ టిడిపి ఇన్‌చార్జి షేక్ నసీర్ అహ్మద్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రహమాన్, గుంటూరు తూర్పు మైనారిటి అధ్యక్షులు పఠాన్ జమీర్, పార్టీ నాయకులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ దాడిలో పాల్పడిన వైసిపి నాయకులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తగిన విదంగా స్పందిస్తామని వారు తెలిపారు.

## ముద్దాయిల అరెస్టులో గందరగోళం

**దుర్గి, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఫిర్యాదుదారులనే ముద్దాయిలుగా చేసి వారి అరెస్టుల్లో కూడా పోలీసులు గందరగోళం సృంష్టించారని తెలుగుదేశంపార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి అన్నారు. జంగమహేశ్వరపాడులో 2022- జూన్3న హత్యకు గురైన కంచర్ల జల్లయ్య కేసులో ఫిర్యాదుదారులనే అధికార బలంతో ముద్దాయిలుగా చేశారని వారిని అరెస్టు చేయటంలో కూడా పోలీసులు గందరగోళం సృష్టించి పాత కేసులో కోర్టుకు హాజరైన ఆవుల మంగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారన్నారు. హత్యకేసులో అక్రమంగా ముద్దాయిలుగా చేసి కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండానే స్టేషన్‌కు తరలించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలసి దుర్గి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బ్రహ్మరెడ్డి మృతుని పిల్లనిచ్చిన మామ తమ్ముళ్ళనే ముద్దాయిలుగా చేయటం దుర్మార్గమైన విధానమన్నారు. గ్రామాలలో నాటుసారా, గుట్కాలాంటి అసాంఘిక కార్యకలాపాలను పట్టించుకోని పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకొని వేధించటం జరుగుతుందన్నారు. పోలీసులు తమ వైఖరిని మార్చుకొని శాంతిభద్రతలను కాపాడాలన్నారు. కారంపూడి రూరల్ సి.ఐ జయకుమార్‌ను సంప్రదించగా జల్లయ్య హత్య కేసులో నిందితుడైన ఆవుల మంగయ్యను అరెస్టు చేయటం జరిగిందన్నారు. బ్రహ్మరెడ్డి వెంట టిడిపి నాయకులు చిరుమామిళ్ళ మధుబాబు, మాగులూరి నారయ్య, దుగ్గెంపూడి జానకిరామయ్య, లింగాపుల్లయ్య, మేకల దాసు, లింగా రమేష్, లింగా సాంబశివరావు, సూరె వెంకటేష్, భీమా అంజయ్య, శెట్టిపల్లి నరసింహరావు, బండ్ల అలేఖ్య, నల్లపాటి వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి మన్నెయ్య, నక్కబోయిన కొండలు, రాములు తదితరులు ఉన్నారు.



## గాంధీ-పొట్టిశ్రీరాముల విగ్రహాలు ఆవిష్కరణ

**దుర్గి, నవంబర్ 1, ప్రభాతవార్త :** దుర్గిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టిశ్రీరాముల విగ్రహాలను మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. గతంలో ఉన్న విగ్రహాలు శిధిలావస్థకు చేరటంతో వాటి స్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ రోజున జాతియ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కపలవాయి సూర్యనారాయణ, కపలవాయి వెంకటప్పయ్య, కపలవాయి శ్రీనివాసరావు, కపలవాయి వెంకటేశ్వర్లు, కపలవాయి అప్పారావు, కపలవాయి ప్రసాద్, పలుచూరి వెంకటేశ్వర్లు, కర్నాటి సుబ్బారావు, ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, నలబోతు వెంకటేశ్వర్లు, గంగవరపు వెంకటరెడ్డి, గుండాల వెంకట్రామయ య్య, చెన్నుపాటి సీతారామయ్య, చెన్నుపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం :** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని దుర్గిలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్రం కోసం పొట్టిశ్రీరాములు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, తోటకూర నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు పౌష్టికాహారం, స్టడీ మెటీరియల్ అందజేత



**మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యాన 15 మంది విద్యార్థినులకు పౌష్టికాహారం, స్టడీ మెటీరియల్ అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో వేముల నాగయ్య మాట్లాడుతూ బిగ్‌హెల్ప్ ఆధ్వర్యాన విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. హెచ్‌ఎం నాగమణి మాట్లాడుతూ బిగ్‌హెల్ప్ చైర్మన్ చాంద్‌బాషా తమ పాఠశాలకు చేస్తున్న సాయం ద్వారా విద్యార్థినుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాహీం, హనుమాయమ్మ, గంగాధరబాబు, ఎక్స్‌మాస్‌జాన్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములుకు నివాళి



**మాచర్ల, నవంబరు 1 ప్రభాతవార్త :** మాచర్ల పట్టణంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణను పురస్కరించుకొని పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య నేతలు ఘనంగా నివాళులర్పించారు. శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన త్యాగాన్ని కొనియాడారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణాలు అర్పించి మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రాణాన్ని సైతం లెక్కచేయక పోరాటం చేసిన శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి చెన్నకేశవరావు, తిరువీధి నాగేశ్వరరావు, ప్రసాద్, చుండూరు వెంకటేశ్వర్లు, మేడం లక్ష్మీకుమారి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు. అలాగే వీరభద్రాపురం ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎం గాదె కిరీటిరెడ్డి ఆధ్వర్యాన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు



**దుర్గి, నవంబర్ 1, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవస్థానం నందు చేపడుతున్న అభివృద్ధి పనులను దేవదాయశాఖ ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. దేవదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేఖర్ ఆధ్వర్యంలో పలు ఇంజనీరింగ్ అధికారులు దేవాలయం నందు జరుగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఆలయ సన్నిధిలో చేపట్టనున్న 7 అంతస్తుల రాజగోపురం, కాటేజి నిర్మాణం కొరకు కేటాయించిన స్థలాన్ని సంబంధించిన నిర్మాణపు మ్యాప్‌ను పరిశీలించి స్థానిక ఇంజనీరింగ్ అధికారులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేఖర్ పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాదవరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహబాబులు ఉన్నారు.

## గడప గడపలో వచ్చిన ప్రతి సమస్యను 6 నెలల్లో పరిష్కరిస్తాం

### --తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



**కొల్లివర, నవంబరు 1 ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను 6 నెలల్లో పరిష్కరిస్తామని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాజకీయాలకు.. కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ వేమూరు దీనమ్మ, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ నాంచారయ్య, ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, కళ్ళం వెంకటప్పారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని తెలుగుజాతి ఎన్నటికీ మరువదు

### --ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్



**కొల్లివర, నవంబరు 1 ప్రభాతవార్త:** ఆం ధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగాన్ని తెలుగుజాతి ఎన్నటికీ మరువదని ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని అలుపెరగని పోరాటం చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చుండూరు వెంకటరత్నం, మునగాల శివకోటేశ్వరరావు, మునగాల నవీన్, మునగాల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి నుండే పోటీ చేస్తా...ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా...

### మాజీ స్పీకర్, జనసేన రాష్ట్ర పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

**కొల్లివర, నవంబరు 1 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తాను తెనాలి నుండి పోటీ చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ స్పీకర్, జనసేన రాష్ట్ర పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వివిఎస్.రామిరెడ్డి స్వగృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భీమవరపు కిషోర్‌రెడ్డి స్వగృహంలో జరిగిన సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నకాలనీల్లో నిర్మాణాలు వేగవతంగా పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి వరకు పూర్తి చేయలేకపోయిందన్నారు. రాష్ట్రంలో 18 లక్షల 63 వేల మందికి ఒక్కొక్కరికి 48 గజాల్లో గృహ నిర్మాణాలు చేస్తామన్న ప్రభుత్వం కేవలం ఒక లక్షా 32 వేల 563 మందికి మాత్రమే గృహ నిర్మాణాలు పూర్తి చేసిందన్నారు. భవన నిర్మాణాలపై ప్రభుత్వానికి అర్థమయ్యేవిధంగా జనసేన పార్టీ నవంబరు 12,13,14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను సందర్శించటం జరుగుతుందన్నారు. అక్కడ వాస్తవాలు ఏమిటీ..ఎందుకు ఈ కాలనీలు పూర్తికాలేకపోతున్నాయి..ఈ రోజు వరకు ఎంత మంది గృహాలు కట్టారు అనే అంశాలపై జనసేన తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు. సమావేశంలో జనసేన జిల్లా అద్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పసుపులేటి మురళీకృష్ణ, బండారు రవికాంత్, ఇస్మాయిల్ బేగ్, కృష్ణమోహన్, దివ్వెల మధుబాబు, యర్రు వెంకయ్యనాయుడు పాల్గొన్నారు.



## పేదలకు అన్నదాన కార్యక్రమం

అమరావతి, నవంబర్ 1 ప్రభాతవార్త : మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన సురేష్‌బాబు దంపతులు నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేదలకు ఉచితంగా కడుపు నిండా అన్నంపెట్టి ఆశీస్సులు తీసుకుంటున్న దంపతులను చూసి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎలాంటి కానుకలు స్వీకరించని కరుణామయుడు సురేష్‌బాబు దంపతులు ప్రతి రోజు 12 గంటల నుంచి 3 గంటల వరకు వచ్చిన వారికి వేడి వేడి అన్నం వడ్డించడం ఆ దంపతుల సాంప్రదాయం. ఓం శ్రీ ధర్మశాస్త్ర అన్నదానం పేరుతో కొమ్మినేని కోటయ్య వీరి ధర్మపత్ని వెంకటసుబ్బమ్మ, అడుసుమల్లి చెంచయ్య వీర ధర్మపత్ని నాగరత్నమ్మ, భోగినేని వెంకటప్పయ్య ధర్మపత్ని సుబ్బమ్మ ఆశీస్సులతో నిత్య అన్నదాన కార్యక్రమం వైకుంఠపురంలో జరుగుతుంది. ఇక్కడ చందాలు, కానుకలు స్వీకరించబడవని సురేష్‌బాబు ప్రత్యేకంగా తెలియజేశారు. తమ పేరుతో ఎలాంటి వారు వచ్చి చందాలు అడిగితే నమ్మి చందాలు ఇవ్వవద్దని ప్రత్యేకించి వివరించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆకలితో వచ్చిన పేదవారి కడుపు నింపడం తమ కనీస బాధ్యత అని ఆ దంపతులు తెలిపారు. విజయవాడ రహదారిలో చిన్న రేకుల షెడ్డులో నిత్య అన్నదానం జరగడం విశేషం. ఆ రహదారి వెంబడి వెళ్ళు యాత్రికులు, ప్రయాణికులను ఆపి మరి భోజనం వడ్డించటం వారి సంప్రదాయం. ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొని తృప్తిగా తిని వెళ్ళాలని సురేష్‌బాబు దంపతులు కోరారు.



## బాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు



**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** బాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు అని తెలుగుదేశంపార్టీ నాయకులు చౌటా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, కౌన్సిలర్ కటకం రామకృష్ణ, పోట్ల ఆంజనేయులు, కొబ్బరి సుబ్బారావులు అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మల్లేశ్వరరావు, నందం కబ్బయ్య, జింకా లోకేశ్వరరావు, నల్లబోతుల వాసు, జోరిగే శ్రీను, నోముల రమణ, దేవతి శివప్రసాద్, సర్వేపల్లి వెంకట్రావు, పెద్ది రాజుయక్కల సుబ్బారావు, పనిదేరపు నరసింహారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బలుసుపాడుకు 94 లక్షలతో ఉపాధిహామీ పనుల ప్రణాళిక



**పెదకూరపాడు, నవంబర్ 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బలుసుపాడు గ్రామానికి 21947 పని దినాలు 56 లక్షలు పేమెంట్ 307 లక్షలు మీటర్లు నిమిత్తం 2023 – 24 ఆర్థిక సంఘానికి ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు. మొదటి రోజు బలుసుపాడు, గారపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఉపాధిహామీ పనుల నిమిత్తం సిద్ధపరచిన ప్రణాళికను పొందుపరిచారు. ఫీల్డ్ ఫిట్టర్ ఛానల్ ద్వారా 75 కుంటలు, 11 రెండు మట్టి రోడ్లు, కచ్చడ్రైవ్ తదితర పనులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శి, వైకాపా నాయకులు బచ్చు హనుమంతరావు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



**సత్తెనపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించి ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర, ఆంధ్రరాష్ట్ర అవతరణ, ఆంధ్రరాష్ట్ర అవతరణ కొరకు వారు చేసిన త్యాగాల గురించి వివరించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ లక్ష్మీతులసి సాంబశివరావు, వైస్ ఛైర్‌పర్సన్స్ షేక్.నాగుల్‌మీరాన్, ఆర్.కోటేశ్వరరావు నాయక్, కౌన్సిల్ సభ్యులు, మేజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘ ఇన్‌డోర్, అవుట్ డోర్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముందుగా గుర్తించి వారి జీవిత కాలాన్ని పెంచొచ్చు



**పెదకూరపాడు, నవంబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చైల్డ్ ఫండ్ ఇండియా వారి ఆధ్వర్యంలో లింక్ వర్కర్స్ స్కీమ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిహెచ్‌సి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెచ్‌ఐవి/ ఎయిడ్స్ గురించి లింక్ వర్కర్ స్కీమ్ పని చేస్తుందని, హెచ్‌ఐవి ఎలా వస్తుంది, ఎలా రాదు, అంతే కాకుండా గ్రామాల్లోని హై రిస్క్ వారిని గుర్తించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, వారికి హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించి ముందుగా హెచ్‌ఐవి స్టేటస్ ను గుర్తించి తక్షణమే వారికి మందులు ఇప్పించడం వలన వారి జీవిత కాలాన్ని పెంచవచ్చన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరగడం మంచిదని, ఈ కార్యక్రమం ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలకు మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, లింక్ వర్కర్స్ స్కీమ్ జరుగుతున్న గ్రామాలలో లింక్ వర్కర్స్‌కి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి డి జోన్–2 సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో హైరిస్క్ వారిని గుర్తించి వారికి హెచ్‌ఐవి పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి వారికి హెచ్‌ఐవి స్టేటస్ తెలపాలని, హెచ్‌ఐవి పరీక్ష ప్రాముఖ్యతను గ్రామస్తులకు తెలిపి ముందుగా హెచ్‌ఐవి ని గుర్తించడం వలన వారికి జీవిత కాలాన్ని పెంచవచ్చని తెలిపారు. అంతేకాకుండా లింక్ వర్కర్స్ స్కీమ్ అనేది గ్రామస్థాయిలో హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై అవగాహన వివక్షతను గురించి పని చేస్తుందని, పట్టణ ప్రాంతంలో కన్నా గ్రామీణ ప్రాంతాలలోనే హెచ్‌ఐవి ఎక్కువగా ఉందని, గుంటూరు జిల్లాలో లింక్ వర్కర్ స్కీం 103 గ్రామాలలో పైగా పని చేస్తుందని, అంతేకాకుండా హెచ్‌ఐవి ప్రధానంగా నాలుగు మార్గాలు వస్తుందని, సురక్షితంగా లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీలు, కలుషితమైన రక్తమార్పిడి హెచ్‌ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని, వచ్చిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. హెచ్‌ఐవి ఉన్న వారికి జీవిత కాలాన్ని పెంచే ఏఆర్‌టి మందులు ఉన్నాయని, వారి పట్ల వివక్షత చూపరాదని సూచించారు. రాష్ట్రంలో ఎయిడ్స్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. హైరిస్క్ వర్గాల వారికి ప్రీ–ఎక్స్‌పోజర్ ప్రొఫైలాక్సిస్ ఔషధాలు అందజేస్తోంది. కండోమ్ వినియోగంలో పొరపాట్లు, ఇతర సురక్షితం కాని శృంగారం వల్ల కలిగే ఎయిడ్స్ వ్యాధిని ఈ మాత్రలు నిరోధిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పిహెచ్‌ఎన్ సిహెచ్‌ఓలు, ఎంపిహెచ్‌ఏఎల్‌టి, మండలంలోని అన్ని గ్రామంలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్స్, లింక్ వర్క్ అరుణ పాల్గొన్నారు.

## పత్తి రైతుల ఆందోళన

**అచ్చంపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. గంగా కావేరి కంపెనీకి చెందిన సిక్సర్ రకం పత్తి విత్తనాలను సాగు చేసి పంటలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రక ం ప్రత్తి విత్తనాలతో అన్ని దశల్లో నాణ్యత లేక దిగుబడులు రాలేదని, పంట ఏపుగా పెరిగినప్పటికీ కాయలు పడలేదన్నారు. గ్రామంలో 500 ఎకరాల్లో సిక్సర్ రకం ప్రత్తిపంటను సాగు చేశామని, ఎకరాకు రూ.80 వేల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయామన్నారు. వెంటనే అధికారులు పరిశీలించి తమను ఆదుకోవాలని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# మోర్బీ బ్రిడ్జి దుర్ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చునదిపై తీగల వంతెన కూలిన



దుర్ఘటనపై దర్యాప్తు జరిపించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ఘటనపై రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. దీనిపై నవంబరు 14న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

**గుజరాత్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి: కేజ్రీవాల్**

వంతెన కూలడం వెనక మానవ తప్పిదాలతో పాటు నిర్వహణ లోపాలు కూడా బయటపడుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు గుజరాత్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. ఈ ఘటనపై జ్యుడిషియల్ దర్యాప్తు చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్‌చేస్తున్నారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా ఘటనపై తీవ్రంగా స్పందించారు. ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రభుత్వం దిగిపోయి ఎన్నికలకు వెళ్లాలన్నారు. గత ఆదివారం సాయంత్రం మోర్బీ నగరంలోని తీగల వంతెన కూడి 134 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఇంకా పలువురు నదిలో గల్లంతయ్యారు. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## బ్రిటిషర్ల చేతిలో ఊచకోతకు గురైన

# రాజస్థాన్ గిరిజనులకు ప్రధాని నివాళులు



**ఒకే వేదికను పంచుకున్న మోడీ, గెహ్లాట్**

**జైపూర్, నవంబరు 1:** ప్రధాని మోడీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ (కాంగ్రెస్), మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్ ఒకే వేదికను పంచుకున్న ఘటన జరిగింది. 1913లో బ్రిటిషర్ల చేతిలో ఊచకోతకు గురైన రాజస్థాన్ గిరిజనులకు మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ నివాళులర్పించారు. ఆ సందర్భంగా బాంస్‌వారా జిల్లాలోని మాన్‌గడ్ హిల్‌లో మాన్‌గడ్‌ధామ్ కీ గౌరవ్ కథ్గా పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై వీరు ఒకే వేదికను పంచుకున్నారు. ఈ సభకు హాజరైన భిల్ ఆదివాసీలు, ఇతర ప్రజలనుద్దేశించి నేతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, సిఎం గెహ్లాట్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ప్రధాని మోడీ మాట్లాడుతూ తాను గుజరాత్ సిఎంగా ఉన్న సమయంలో గెహ్లాట్ రాజస్థాన్ సిఎంగా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్య మంత్రులుగా గెహ్లాట్‌జీ తానూ కలిసి పని చేశామని, గెహ్లాట్‌కు ఎంతో పాలనా అనుభవం ఉన్నదని ప్రధాని అన్నారు. వేదికపై కూర్చున్న అందరికన్నా ఆయనే సీనియర్ అని ప్రధాని అన్నారు. అంతకుముందు గెహ్లాట్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ నడయాడిన దేశానికి ప్రధాని కావడం వల్ల మోడీజీ ఏ దేశం వెళ్లినా అమితమైన గౌరవం పొందుతున్నారని అన్నారు. మాన్‌గడ్‌ధామ్ గుజరాత్, రాజస్థాన్ సరిహద్దుల్లో ఉంది. బ్రిటీష్ హయాంలో ఊచకోతకు గురైన 1500మంది గిరిజనులకు గుర్తుగా దానిని నిర్మించారు. ఇప్పుడు దానిని జాతీయ స్మారకంగా ప్రకటించారు.

స్వాతంత్ర్య పోరాట చరిత్ర రచనలో ఈ గిరిజనుల త్యాగానికి తగిన ప్రాధాన్యత దక్కలేదని ప్రధాని అన్నారు.

దశాబ్దాలుగా జరిగిన తప్పును తామిప్పుడు సరిచేస్తున్నామన్నారు. భారత దేశ గత, ప్రస్తుత, భావి చరిత్రలో గిరిజనుల గురించి చెప్పకపోతే అది అసంపూర్ణమని ప్రధాని అన్నారు.

## డిప్లొమాలో ర్యాంక్ సాధించిన 71 యేళ్ల చదువరి

**బెంగళూరు, నవంబరు 1:** చదువుకోవాలనే కోరిక ఉంటే వయసు ఆటంకం కానేకాదని ఒక వృద్ధుడు నిరూపించాడు. 68ఏళ్ల వయసులోఓ డిప్లొమాలోచేరి రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచి గోల్డ్‌మెడల్‌సాధించి ఔరా అనిపించాడు. కర్నాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా శిరసిపట్టణం ఆదర్శ నగరకు చెందిన నారాయణ భట్ 71కు చదవరడం అంటే ఎంతో ఇష్టం బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్‌లో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2008లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత గుజరాత్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లోని పలు పరిశ్రమల్లో పనిచేసి చివరకు శిరసిలో సివిల్ కాంట్రాక్టర్‌గా నిర్మాణ పనులు చేస్తున్నారు. అయితే సివిల్ వర్క్స్‌లో తనకు అవగాహన లేకపోవడంతో డిప్లొమా చేయాలని నిర్ణయించుకున్నారు. దీనితో ఆర్‌ఎన్‌శెట్టి పాలిటెక్నిక్ కాలేజీలో చేరారు. డిప్లొమాకోర్సులో 90శాతం మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించాడు. డిగ్రీ పట్టాను ముఖ్యమంత్రి చేతులమీదుగా బుధవారం అందుకున్నారు. 1953లో జన్మించిన నారాయణ్‌భట్ కార్వార ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీనుంచి 1973లో మెకానికల్ డిప్లొమా పూర్తిచేసారు. అప్పుడు రాష్ట్రంలో రెండో ర్యాంకుసాధించారు. ఇపుడు మొదటి ర్యాంకుసాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

కాలేజీలో చేరాక మొదటి సెమిష్టర్‌పరీక్షల్లోనే 90.30శాం మార్కులు సాధించాడు.

# ఆప్ మంత్రికి రూ.10 కోట్లు లంచం ఇచ్చా: ఆర్థిక నేరగాడు సుఖేష్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రముఖుల నుంచి డబ్బు వసూళ్లు చేసి అరెస్టయిన ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి సత్యేంద్ర జైన్‌పై సంచలన ఆరోపణలు చేశాడు. తీహార్‌జైలులో తనకు రక్షణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సత్యేంద్ర జైన్ తన నుంచి బలవంతంగా రూ.10 కోట్లు వసూలు చేశారన్నాడు. అలాగే దక్షిణాదిలో ఆప్ పార్టీ ముఖ్యమైన పదవి, రాజ్యసభ సీటు ఇస్తానని ఆశచూపెట్టి మరో 50 కోట్లు వసూలు చేశారని చెప్పారు. ఢిల్లీ జైళ్ల శాఖ డిజి సందీప్ గోయెల్‌కు కూడా రూ.12 కోట్లు లంచం ఇచ్చినట్లు వెల్లడించాడు. ఈ మేరకు తగిన ఆధారాలు సూచిస్తూ ఢిల్లీలోని మండోలి జైలు నుంచి తన లాయర్ ద్వారా సుకేశ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాయడం సంచలనం సృష్టించింది. సత్యేంద్ర జైన్, సందీప్ గోయెల్‌కు చేసిన చెల్లింపులను తాను గత నెలలో సిబిఐ దర్యాప్తు బృందానికి వెల్లడించానని, సిబిఐ విచారణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశానని చంద్రశేఖర్ పేర్కొన్నాడు. దాంతో సత్యేంద్ర జైన్ తనను బెదిరిస్తున్నారని, ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటూ వేధింపులకు గురిచేశారని, దాడి చేశారని సుకేశ్ ఆరోపించాడు. ముడుపుల కేసులో 2017లో నన్ను అరెస్టు చేసిన తర్వాత తీహార్ జైలులో ఉంచారు. అప్పుడ జైళ్ల శాఖ మంత్రిగా ఉన్న సత్యేంద్ర జైన్ అనేక సార్లు నన్ను సందర్శించారు. 2019లో కూడా జైలుకు వచ్చి కలిశారు. జైలులో రక్షణ, కనీస సౌకర్యాలు కల్పించాలంటే ప్రతి నెల రూ.2 కోట్లు ఇవ్వాలని ఆయన సెక్రటరీ నన్ను అడిగారు' అని ఫిర్యాదులో పేర్కొన్నాడు. రాజ్యసభ్యకు నామినేట్ చేస్తామని హామీ ప్రముఖుల నుంచి డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలపై అరెస్టయిన చంద్రశేఖర్‌ను తొలుత తీహార్ జైలులో ఉంచారు. కానీ అతను పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు ఢిల్లీలోని మండోలి జైలుకు మార్చారు. తనను హత్య చేస్తామటూ తీహార్ జైలు నుంచి బెదిరింపులు వచ్చినట్లు అతను పేర్కొన్నాడు. 2015 నుంచి సత్యేందర జైన్ నాకు తెలుసు. సౌత్ జోన్‌లో పార్టీలో నాకు ముఖ్యమైన పదవిని ఇస్తానని, తర్వాత నన్ను రాజ్యసభకు నామినేట్ చేయడానికి కూడా హామీ ఇవ్వడంతో పార్టీకి విరాళంగా నేను రూ.50 కోట్లకుపైగా ఇచ్చాను' అని ఢిల్లీ ఎల్జీకి రాసిన లేఖలో సుకేశ్ తెలిపారు.




## భూమివైపుగా దూసుకొస్తున్న ఉపద్రవం!

# ధరణికి సమీపంగా మూడు గ్రహశకలాలను గుర్తించిన నాసా

**న్యూయార్క్, నవంబరు 1:** ఒక నెల రోజుల క్రితం నాసా అంతరిక్ష లోతుల్లో ఓ ఆస్టరాయిడ్‌ను స్పేస్ క్రాఫ్ట్‌తో ఢీ కొట్టించడం ద్వారా విజయవంతంగా దారి మళ్లించింది. ఈ లోను మకో పిడుగులాంటి వార్తను వెల్లడించింది నాసా. భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉన్న మరో మూడు గ్రహశకలాలను గుర్తించిందట. అంతేకాదు సౌరవ్యవస్థ లోపలే అవి దాక్కుని ఉన్నాయని, వాటి గమనాన్ని అంచనావేయడం చాలా కష్టతరంగా మారిందని నాసా ప్రకటించింది. ఈ మేరకు చిలీలోని సెర్రో టోలోలో ఇంటర్ అమెరికన్ అబ్జర్వేటరీ వద్ద టెలిస్కోప్‌కు అమర్చిన డార్క్ ఎనర్జీ కెమెరా ద్వారా ఈ మూడు గ్రహశకలాలను గుర్తించగలిగింది నాసా బృందం. మూడు గ్రహశకలాల్లో రెండు కిలోమీటర్ వెడల్పుతో ఉన్నాయి. మూడవది మాత్రం ఒకటిన్నర కిలోమీటర్ వెడల్పుతో ఉండి భూమిని ఢీకొట్టే అవకాశముందని నాసా స్పష్టం చేసింది. అయితే సౌర వ్యవస్థ లోపలి భాగంలో అదీ భూమి, శుక్ర గ్రహం అర్బిట్‌ల మధ్య ఈ మూడు గ్రహ శకలాలు గుర్తించామని, సూర్యకాంతి కారణంగా వీటి గమనాన్ని గుర్తించడం కష్టతరంగా మారిందని నాసా బృందం తెలిపింది. వీటిని 2022 ఎపి7, 2021 ఎల్‌జె4, 2021 పిహెచ్27గా వ్యవహరిస్తున్నారు. ఇందులో 2022 ఎపి7 ఒకటిన్నర కిలోమీటర్ వెడల్పుతో కిల్లర్ ప్లానెట్‌గా గుర్తింపు దక్కించుకుంది. సాధారణంగా కిలోమీటర్ కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న ఆస్టరాయిడ్స్‌ను కిల్లర్ ప్లానెట్‌గానే వ్యవహరిస్తుంటారు.

ఎందుకంటే ఇవి చేసే డ్యామేజ్ ఎక్కువ. అందుకే ఆ పేరు వచ్చింది. అయితే గత ఎనిమిదేళ్లలో ఇంత ప్రమాదకరమైన గ్రహశకలాన్ని గుర్తించడం మళ్లీ ఇదే. ఇది ఏదో ఒకరోజు ఖచ్చితంగా భూకక్ష్యలోకి అడుగుపెడుతుందని భూమిని ఢీకొట్టి తీరుతుందని అంచనా వేస్తున్నారు నాసా సైంటిస్టులు. మిగతా 2021 ఎల్‌జె4, 2021 పిహెచ్ 27 మాత్రం భూమార్గానికి దూరంగానే వెళ్లనున్నాయి. అయితే ప్రమాదకరమైన ఆ గ్రహశకలాన్ని దారి మళ్లించడం, నాశనం చేయడం గురించి ఇప్పుడే ఎలాంటి ప్రకటన చేయడం కుదరదని నాసా స్పష్టం చేసింది.



## ఒక్కరోజులో కరోనా కేసులు 1043, మృతులు 50

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,54,638

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరా బాద్, అక్టోబర్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1043కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,54,638కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,07,943మంది కోలుకోగా 17,618మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,077కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,31,913కి చేరగా, 79,82,039 మంది వరకు కోలుకున్నారు. 1,48,386మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,21,975కి చేరింది. అందులో 67,47,373మంది కోలుకున్నారు. 71, 386 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68, 994కి చే రింది. అందులో 40,26,580మంది కోలుకు న్నారు. 40,299మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితులు 35,92, 043కి చేరారు.

# ఇపిఎఫ్ఓ ఖాతాదార్లకు నెలాఖరులోగా వడ్డీజమ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఇపిఎఫ్ఓ ఖాతా ఉన్నవారికి ఈ వారంలోనే వడ్డీని ఖాతాదారుల ఖాతాలో ఇపిఎఫ్ఓ జమచేస్తుందని పెన్షన్‌దారులు సంతోషిస్తున్నారు. తమ పిఎఫ్ సొమ్ముకు రావాల్సిన వడ్డీ ఎప్పుడు జమ అవుతుందోనని ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. దీపావళి లోపే వడ్డీవస్తుందనుకున్నారు. కానీ ఈ నెలాఖరునాటికి చందాదారుల అందరిఖాతాల్లో జమకావచ్చని తెలుస్తోంది. ఇప్పటివరకూ ఇపిఎఫ్ వడ్డీరానట్లయితే దీపావళి తర్వాత ఒకసారి పరిశీలనచేసుకోవాలని ఉద్యోగసంఘాలు పింఛన్‌దార్లకు సమాచారం చేరవేస్తోన్నాయి. మొత్తం 6.5 కోట్ల ఇపిఎఫ్ చందాదారులు ఉడగా 15.7 లక్షలకోట్ల ఆస్తులను ఇపిఎఫ్ఓ నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్‌లో 2021:22 ఆర్థికసంవత్సరానికి ఇపిఎఫ్ ఖాతాదారులకు 8.1శాతం వడ్డీని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇపిఎఫ్ ఖాతాదారులు తాము జమచేసిన మొత్తంపై ప్రతి ఏటా లభించే వడ్డీ విధిగా ఇపిఎఫ్ఓ జమచేస్తుంది. నాలుగుదశాబ్దాల్లో ఇదే తక్కువ వడ్డీ. 1977:78 సంవత్సరంలో ఇపిఎఫ్ వడ్డీ ఎనిమిదిశాతం ఉండేది. రెండేళ్లక్రితం ఇపిఎఫ్ వడ్డీరేటు ఎక్కువ ఉండేది. 202:21 ఆర్థికసంవత్సరానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్‌ట్రస్టీస్ 8.5శాతం వడ్డీ ఇచ్చింది. కానీ 2021:22 ఆర్థికసంవత్సరానికి 8.1శాతం వడ్డీమాత్రమే ప్రకటించింది. వడ్డీజమచేసినా పట్టికలో కనిపించడంలేదని సోషల్‌మీడియాలో పెద్దస్థాయి రచ్చజరిగింది. దీనిపైనా క్లారిటీ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ. ఇపిఎఫ్ఓ ఖాతాదారుల అకౌంట్లలో వడ్డీ జమ అవుతోందని పట్టికలో కనిపించకపోతే అందుకు సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ కారణమని క్లారిటీ ఇచ్చింది. ఇపిఎఫ్ఓ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌చేస్తున్నందున ఖాతాదారుల అకౌంట్లలో వడ్డీకనిపించదని తెలిపింది.

వడ్డీజమ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తవుతుంది. ఈ పిఎఫ్ నిల్వలను తెలుసుకోడానికి ఇపిఎఫ్ఇండియా ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రారంభించాలని, ఇపాస్‌బుక్ పై క్లిక్‌చేసి కొత్త వెబ్‌సైట్ ప్రారంభం అవుతుందని, యుఎఎన్ నంబరు, క్యాప్చాకోడ్ పాస్‌వర్డ్ ఎంటర్‌చేయాలని, లాగిన్‌చేసినతర్వాత పాస్‌బుక్‌కనిపిస్తుందని, పాస్‌బుక్ డౌన్‌లోడ్‌చేస్తే అందులో వడ్డీ జమ అయిందోలేదో కనిపిస్తుందని వివరణిచ్చారు. ఉమంగ్ యాప్‌లో ఇపిఎఫ్ ఖాతా తనిఖీచేయడానిక ఇముందు మీ స్మార్ట్‌ఫోన్‌లో ఉమంగ్‌యాప్ డౌన్‌లోడ్‌చేసుకుని ఆధార్‌నెంబరు ఇతర వివరాలతో లాగిన్ కావచ్చని ఇపిఎఫ్ఓ కూడా వివరించింది.

# 63.58కోట్లకు పెరిగిన కరోనా కేసులు 65.95 లక్షలకు చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 63.58 కోట్ల మందికి కరోనా సోకి వారిలో 65.95 లక్షల మందిచనిపోయారు. మరో 36,135 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.52 కోట్లకు పైగా నమోదుకాగా వారిలో 1.40 కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.42 లక్షల మంది చనిపోయారు. మరో 7706 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.73 కోట్లకు పైగా నమోదుకాగా మరో 50.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.78 కోట్లమందికి కరోనా సోకి వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7735 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.33 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.44 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.87 లక్షల మంది చనిపోయారు. మరో 9581 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.73 కోట్లకుపైగా నమోదు కాగా మరో 50.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యు వుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,129 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,19,867 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లుఆదేశాలు ప్రకటించాయి. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,852 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,10,433 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే 21,586 మంది చనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,53,935 మందిపరిస్థితి విషమంగా ఉంది.



## పుణెలో భారీ అగ్నిప్రమాదం

**పుణె, నవంబరు 1:** మహారాష్ట్రలోని పుణె నగరంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. లుల్లా నగర్ చౌక్ ప్రాంతంలోని మార్వెల్ విస్టా భవనం టాప్ ఫ్లోర్‌లోని వెజిటా రెస్టారెంట్‌లో ఉదయం 8.45 నిమిషాలకు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు చేశాయి. మూడు ఫైరింజన్లు, వాటర్ ట్యాంకర్లను రంగంలోకి దింపినట్లు పుణె అగ్నిమాపక దళ అధికారులు తెలిపారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ఇందులో మంటల ధాటికి కాలిపోతున్న రెస్టారెంట్ రూఫ్, కిటికీలు కూలి కిందపడిపోవడం కనిపిస్తోంది. అయితే ఈ ప్రమాద సమయంలో రెస్టారెంట్ మూసివేసి ఉండడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించిచలేదు. కానీ భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## మఠాధిపతి ఆత్మహత్య కేసులో

# ఇంజినీరింగ్ యువతి అరెస్టు

**రామనగర, నవంబరు 1:** కార్ణటకలోని లింగాయత్ మఠాధిపతి బసవలింగస్వామి ఆత్మహత్యకేసులో ఇప్పటికే మహిళతోపాటు ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసారు. హనీట్రాప్ బ్లాక్‌మెయిల్ వ్యవహారంలో కొత్తగా బెంగళూరుకు చెందిన ఇంజనీరింగ్‌యువతి, కన్నూరు మఠాధిపతిలను అరెస్టుచేసారు. రామనగరజిల్లా కచుగల్ బందే మఠాధిపతి సంత్ బసవలింగస్వామి గత సోమవారం తన ప్రార్థన మందిరంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్న సంగతి తెలిసిందే. గుర్తుతెలియని మహిళ తనను హనీట్రాప్‌చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి వేధించినట్లు స్వామీజీ స్యూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. బెంగళూరుకు చెందిన 21 ఏళ్ల ఇంజనీరింగ్‌యువతి, కన్నూరు మఠం పీఠాధిపతి మృత్యుంజయస్వామిని అరెస్టుచేసారు. బసవలింగస్వామితో ఇంజనీరింగ్ విద్యార్థిని స్నేహంచేసి ఏప్రిల్‌లో సన్నిహితంగా విడియోకాల్స్ చేసిందన ఇపోలీసులు తెలిపారు. ఆ కాల్‌రికార్డులను బసవలింగస్వామిని బ్లాక్‌మెయిల్‌చేయడానికి మహిళ కన్నూరుమఠాధిపతి మృత్యుంజయస్వామి ఉపయోగించుకున్నారని తెలిపారు. బసవలింగస్వామితో చిరకాలంగా వైరంతో ఉన్న మృత్యుంజయస్వామి బ్లాక్‌మెయిల్‌చేయడానికి కుట్రపన్నారని పేర్కొన్నారు. 1997నుంచి బసవలింగస్వామి అధిపతిగా ఉన్న కంచుగల్ బందెమఠాన్ని తన చేతుల్లోకి తీసుకోవాలనే దురుద్దేశ్యంతో హనీట్రాప్‌చేసారని చెప్పారు. బ్లాక్‌మెయిల్ వెనక ఉన్న ప్రధానకారణం ప్రతీకారమని, ఇరువురు స్వామీజీలమధ్య వివాదం కొనసాగుతోందని పోలీసులు గుర్తించారు. హనీట్రాప్‌కు ఫిబ్రవరిలో ప్లాన్‌వేసి ఏప్రిల్‌లో విడియోతీసారని పోలీస్ అధికారి సంతోష్‌బాబు తెలిపారు. నాలుగు అసభ్యకర విడియోలు విడుదలచేస్తామంటూ ఒక మహిళ మరికొందరుకలిసి తనను బెదిరించినట్లు బసవలింగస్వామి తన స్యూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారు. తనస్థానంనుంచి తొలగించాలని భావించిన కొందరు వ్యక్తులు ఇలా కుట్రపన్నినట్లు ఆయన అందులో ఆరోపించారు. ఈకేసులో స్వామీజీ ఫోన్‌కాల్స్ నుపరిశీలించిన పోలీసులు 25 మందిని విచారించారు. చివరకు మృత్యుంజయస్వామి మహిళపాత్రను గుర్తించారు. మృత్యుంజయస్వామి ప్లాన్‌ప్రకారమే తాను హనీట్రాప్ ఉచ్చులోకి లాగినట్లు యువతి పోలీసులకు తెలిపింది. కంచుగల్ బందే పీఠాధిపతి పదవికోసమే ఇలాచేసినట్లుపోలీసులు వెల్లడించారు.



# అత్యవసర మందుల కొరతతో అల్లాడుతున్న శ్రీలంక

**కొలంబో, నవంబరు 1:** శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం అన్ని విభాగాలను దెబ్బతీసింది. హెల్త్‌కేర్‌వ్యవస్థలో మందుల కొరత బాధిస్తోంది. అధికారులు, వైద్య ప్రాక్టీషనర్లకు మందుల కొరతతో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. అంతర్జాతీయ అర్థికసంస్థలు, ద్వైపాక్షిక భాగస్వాములు ప్రత్యేకించి భారత్‌లాంటి దేశాలు అత్యవసర క్రెడిట్‌ను మంజూరుచేస్తున్నా ఆరోగ్యరంగానికి మాత్రం ఇప్పటికీ కొరతగానే ఉంది. ఇప్పటికిప్పుడుచూస్తే 150కిపైగా అత్యవసర మందులు కొరతగా ఉన్నాయి. గరిష్టస్థాయిలో సరఫరాను కొనసాగించేందుకు ప్రయత్నాలుచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ డిప్యూటి డైరెక్టర్‌జనరల్ డా.డిఆర్‌కె హేరత్ తెలిపారు. ఇంధనం, ఆహార ఉత్పత్తులకొరతకంటే కూడా మందుల కొరత ఎక్కువగా ఉంది. డాలర్ల నిల్వలు లేకపోవడం, సరఫరాలు మిందగించడం వంటి వాటితో ప్రభుత్వం ఇంధన సరఫరాను కూడా క్రమబద్ధీకరించింది. అన్నిరంగాల్లో కొరత ఎదురవుతున్న శ్రీలంకలో ఇప్పటికీ ఆర్థికసంక్షోభం వీడలేదు. చద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 66శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 85.6శాతంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ బాహ్య నిధుల సౌకర్యం ప్రకారంచూస్తే శ్రీలంక ఈ ఏడాదిచివరినాటికి అందుతుందని భావిస్తోంది. శ్రీలంక తమ రుణాలను క్రమబద్ధీకరించుకునేందుకు కృషిచేస్తోంది. ఈలోపు మందుల కొరతను ఎదుర్కొనేందుకు ఆసుపత్రులు ఇటీవల ఏర్పాటుచేసిన కేంద్రీకృత మందుల సరఫరాపైనే ఆధారపడి ఉన్నారు. కేన్సర్‌మందుల కొరత ఎక్కువ ఉందని డాక్టర్లు చెపుతున్నారు. అలాగే వివిధ వైద్య ఉపకరణాలుకూడా కొరతతోనే ఉన్నాయి. ల్యాబ్ పరీక్షలకు ఉపకరించే ఇన్వెస్టిగేషన్లనను ఎక్కువ కొనుగోలుకు కృషిచేస్తున్నట్లు డా.పెరీరా చెప్పారు. మందులకొరతను తీర్చేందుకుగాను వైద్యరంగ నిపుణులు దాతలనుంచి విరాళాలు సేకరిస్తున్నారు. 80శాతం వైద్య ఉత్పత్తులన్నీ కూడా దిగుమతిచేసుకున్నవే. 2021లో ఈ దేశంలో సుమారు 800 మిలియన్ డాలర్ల వైద్య ఉత్పత్తులు దిగుమతి అయ్యాయి. కొన్నేళ్లుగా భారత్ శ్రీలంకకు భారీస్థాయిలో మందులు సరఫరాచేస్తోంది. ఇపుడు కూడా కొన్నిభారతీయ కంపెనీలు శ్రీలంకకు సరఫరాచేస్తున్నాయి. రణిల్ విక్రమ్‌సింఘే ప్రభుత్వం ఈ సరఫరాకోసమే 200 మిలియన్ డాలర్లను కేటాయించింది. బిలియన్ డాలర్ల రుణవిధానం భారత్ పెంచింది. శ్రీలంకకు ఇప్పటివరకూ నాలుగు బిలియన్ డాలర్ల ఆర్థికసాయం భారత్ అందించినసంగతి తెలిసిందే. చెల్లింపులు క్లియర్‌కాగానే కొత్త ఉత్పత్తులసరఫరాలను కూడా సిద్ధంచేసారు.

# సల్మాన్‌ఖాన్, అమృత ఫడ్నవీస్‌లకు వై ప్లస్

## అక్షయ్‌కుమార్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించిన మహారాష్ట్ర ప్రభుత్వం



**ముంబయి, నవంబరు 1:** బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమృత ఫడ్నవీస్‌లకు వై ప్లస్, అక్షయ్‌కుమార్, అనుపమ్‌ఖేర్‌లకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరి కుటుంబాలకు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పంజాబ్‌లో ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి సల్మాన్‌కు బెదిరింపులు రావడంతో ప్రభుత్వం ఆయనకు ఉన్న ఎక్స్ గ్రేడ్ భద్రతను వైప్లస్‌గా అప్‌గ్రేడ్ చేసింది. దాంతో, ఇద్దరు సాయుధ గార్డులు సల్మాన్‌కు అనునిత్యం కాపలాగా ఉండనున్నారు. ఇంటి వద్ద మరో ఇద్దరు భద్రతా సిబ్బంది నిత్యం పహారా కాస్తారు. అమృత ఫడ్నవీస్‌కు కూడా ఇదే విధమైన భద్రతను కల్పించనున్నారు. అక్షయ్‌కుమార్‌కు ఎక్స్ కేటగిరీ భద్రత కింద మూడు షిఫ్ట్‌లలో ముగ్గురు భద్రతా సిబ్బంది రక్షణ కల్పిస్తారు. మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన 41మది ఎమ్మెల్యేలు, 10మంది ఎంపీలకు వై ప్లస్ భద్ర తను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు మహావికాస్ అ ఘాడీ కూటమిలోని శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ లకు చెందిన 25మంది నేతలకు కేటగిరైజ్డ్ భద్ర తను షిండే ప్రభుత్వం తొలగించింది. మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, ఆయన కుటుంబ సభ్యులు, శరద్ పవార్, ఆయన కుటుంబసభ్యులకు భద్రతను కొనసాగిస్తోంది.

# తమిళనాడును ముంచెత్తుతున్న భారీ వర్షాలు : ముగ్గురి మృతి



**చెన్నై, నవంబరు 1:** ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడులో చెన్నై నగరం సహా 13 జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో కురిసిన వర్షాలకు తమిళనాడులోని అనేక ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. వర్ష భీభత్సానికి ముగురు మరణించారు. లోతట్టు ప్రాంతాలు జలబయం అయ్యాయి. చెన్నైలో రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా ఎనిమిది జిల్లాల్లో పాఠశాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. కాగా, తమిళనాడుతో పాటు పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలకు భారత వాతావరణ విభాగం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తమిళనాడును ఈ నెల 29న ఈశాన్య రుతుపవనాలు తాకాయి. ఈ నేపథ్యంలో ప్రాంతీయ వాతావరణ కేంద్రం నవంబరు 2 వరకు చెన్నై నగరానికి భారీ వర్ష సూచన చేసింది. తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని ఆర్ఎంసి పేర్కొంది.

# రూ.కోట్లు వెచ్చించి మరమ్మతులు

# చినుకుపడితే చిత్తడి

## ఆలయానికి పొంచి ఉన్న ప్రమాదం

**శ్రీకాళహస్తి, నవంబర్ 1 ప్రభాతవార్త:** పురాతన ఆలయం. శతాబ్దాల నాటి కళాఖండం. భావితరాలకు సంప్రదాయాల్ని, సంస్కృతిని అందించే మహా కళాఖండానికి నేడు పొంచి ఉంది ప్రమాదం. రూ.లక్షలకు లక్షలు వెచ్చించి ఎన్ని సార్లు మరమ్మత్తులు. కాంట్రాక్టర్ల జేబులు ఫుల్. ఫలితం నిల్. శ్రీకాళహస్తీశ్వరాలయం కురుస్తున్న వర్షాలకే ఉరుస్తోంది. ఆలయం గొడుగులా మారి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లు వెచ్చించి తయారు చేసిన బంగారు రధాలకు ముసుగులు ధరించి వర్షం నుంచి కాపాడే పరిస్థితి చోటు చేసుకుంది. పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం పుణ్యక్షేత్రం ఆంధ్రరాష్ట్రంలోని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని చారిత్రక ఆధారాలను బట్టి చోళ, పల్లవుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తోంది. 1905లో తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్లు రూ.10లక్షలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారు. అతిపురాతన ఆలయం వందసంవత్సరాల వరకు నిర్మాణం చెక్కుచెదరలేదు. ఆలయంలోపల రాతికట్టడాలు నాటి ఇంజనీరింగ్ నైపుణ్యాలు. నాణ్యతకు తార్కాణంగా ఉన్నాయి. అయితే ఉపరితలంలోని శ్లాబ్‌కు 20 సంవత్సరాల్లో మూడు సార్లు మరమ్మత్తులు చేసినా ప్రయోజనం శూన్యం. పురాతన కాలంనాటి కట్టడాలు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. దీని పరిరక్షణపై దృష్టిపెట్టాల్సిన అధికారులు 'టేకిట్ ఈజీ' గా వ్యవహరిస్తుండగా, పర్యవేక్షించి, పరిశీలించి పరిరక్షించాల్సిన పురావస్తుశాఖ తిరిగి చూడటం లేదు. ఇదే నిర్లక్ష్యం 1516లో శ్రీకృష్ణదేవరాయులచే నిర్మించిన చారిత్రక కట్టడం రాజగోపురంను కాలగర్భంలో కలసిపోయేటట్టుచేసింది. ఆలయ ఆదాయాలు, భక్తుల మనోభావాలను వ్యాపార రంగంగా మలచుకుంటున్న దేవాదాయశాఖ ఆలయ పరిరక్షణపై దృష్టి సారించకపోవడం దురదుష్టకరం.

కొద్దిపాటి వర్షానికే..


పురాతన శ్రీకాళహస్తీశ్వరాలయం కొద్దిపాటి వర్షానికే పై కప్పు నుంచి ఉరుస్తోంది. గతంలో ఆలయం తూర్పు భాగంలో ఆలయ ప్రహరీపక్కన భక్తకన్నప్ప కొండను తొలచి రోడ్డు నిర్మించారు. దాంతో ఆగోడ నుంచి నీళ్ళు లోపలికి ప్రవేశించాయి. దీంతో ఆలయం నీళ్లకుండలా మారింది. దీనిని అరెస్టు చేయడానికి నేటి ఇంజనీరింగ్ విభాగం లక్షలకు లక్షలు వెచ్చించారు. గోడపక్కన కాలువ నిర్మించారు. పురాతన కాలంలో కైలాసగిరి అనబడే కన్నప్ప కొండను తొలచి ఆలయం నిర్మించారు. వందసంవత్సరాల పాటు పెద్దపెద్ద తుఫాను వర్షాలు, నెలల తరబడి వర్షాలకు కూడా ఆలయంలో నీటిబొట్టు వచ్చేది కాదు. అలాంటిది ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలకే ఆలయం లోపల, ప్రాకారంలోని మండపాలు "ఓటి కుండల్లా" మారాయి. ఇటీవల రూ.కోటి వెచ్చించి జీర్ణోద్ధారణ గావించిన "మణికంఠేశ్వరాలయం" కూడా ఉరుస్తుందంటే పనుల్లో నాణ్యత ఏపాటిదో అర్థమవుతోంది.

పురాతన ఆలయానికి మరమ్మత్తులుః-

పురాతన శ్రీకాళహస్తీశ్వరాలయానికి 20సంవత్సరాల్లో మూడుసార్లు మరమ్మత్తులు చేపట్టారు. ఆలయం 11 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా ప్రధాన ఆలయం సుమారు ఏడు ఎకరాల్లో నిర్మాణం చేపట్టబడి ఉంది. వందేళ్ళుగా చెక్కు చెదరని ఆలయం ఉపరితల భాగం పూర్వం సున్నంతో తయారు చేయబడింది. నాటి పనుల్లో నాణ్యతతో ఎలాంటి అవాంతరాలు జరగలేదు. 1994-95లో మొదటిసారిగా మరమ్మత్తులు చేపట్టాలని గుర్తించారు. 2000 సంవత్సరంలో సుమారు రూ.6లక్షలతో సున్నంతో మరమ్మత్తులు మ్యాట్ వేసి జరిపారు. 10 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మళ్లీ లీకేజీలు రావడంతో అప్పటి అధికారులు రూ.38లక్షలతో టెండర్ పిలిచారు. స్థానిక కాంట్రాక్టర్ టెండర్ దాఖలు చేసి కూడా పనులు చేపట్టలేదు. కారణం అధికారులు రూపొందించిన పనితో సాధ్యం కాదని తాను చెల్లించిన ఇఎండి కూడా వదులుకొన్నారు. తర్వాత లీకేజీల పనుల్లో నిపుణులైన బెంగుళూరుకు చెందిన ఓ కంపెనీ ద్వారా ప్రయోగాత్మకంగా చేపట్టారు. దానికి లక్షలు వెచ్చించారు. మళ్ళీ హైదరాబాదుకు చెందిన ఓప్రముఖ కంపెనీతో రూ.32లక్షలు(2013)వెచ్చించారు. 2014లో వర్షాలు కురవకపోవడంతో 'ప్లాస్టరింగ్' అదిరిందని గొప్పలు చెప్పుకున్నారు. అయితే పురాతన కాలంలో "ఏ టెక్నాలజీతో" చేపట్టారో ఏమో కానీ ప్రస్తుతం నేడు అత్యాధునిక టెక్నాలజీ అంటూ ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న పనులు మొక్కుబడిగా మారుతున్నాయి. మళ్ళీ 2015లో నవంబర్, డిసెంబర్‌లోనే 'మ్యాట్ పరచి' పూర్తిచేశారు. కానీ మళ్ళీ యధాతదంగా ఆలయంలో ఉరుపులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రాతిస్తంభాల్లో నుంచి ఉరుస్తోంది.

బంగారుమయం సరేః-

శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2017 ఫిబ్రవరిలో మహాకుంభాభిషేకం జరిపారు. ఆలయాన్ని బంగారుమయం చేసినట్లు అధికారులు ప్రకటించారు. అధికారుల చొరవ దాతల సహకారం అభినందనీయమే. అయితే మహాకుంభాభిషేకం 12సంవత్సరాలకొకమారు నిర్వహిస్తారు. కాబట్టి మరమ్మత్తులు, జీర్ణోద్ధారణ కార్యక్రమాలు పక్కాగా జరపాలి. అధికారులు ఏం పనులు చేశారో ఏమో కానీ ప్రస్తుతం ఆలయమంతా ఉరుస్తుందంటే మహాకుంభాభిషేకం ఫలితం ఏమిటో



రాతిస్తంభాలపై నుంచి కురుస్తున్న వర్షపునీరు చిత్రం

అప్పటి అధికారులకే ఎరుక. బంగారుమయం చేయగా వాటిని కాపాడే పైకప్పు గురించి పట్టించుకోలేదంటే పనుల్లో జవాబుదారీతనం తేటతెల్లమవుతోంది. పురాతన కట్టడాలస్థాయిలో ప్రస్తుతం కట్టడం దుర్లభమన్నది జగమెరిగిన సత్యం. ఉన్నవాటిని కాపాడుకోవాల్సిన అధికారగణం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది చర్చనీయాంశం. ఆలయంలోని నిత్యకళ్యాణమండపం, యాగశాల, అమ్మవారి గర్భగుడి ఎదురుగా, శిఖర దర్శనం ప్రాంతాల్లో నీళ్ళు ఊటలా కారుతోంది. అంతేకాక రాహుకేతు మండపాల్లో పరిస్థితి అయోమయంగా మారింది.

త్వరలోనే మరమ్మత్తులు: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మరమ్మత్తులు సిమెంటు పూతలతో సరిపోదని నాటి టెక్నాలజీతోనే నిర్వహించాలని ఐఐటి,పురావస్తు శాఖ ప్రము ఖులు గత నెల పర్యటించి పరిశీలించి అభిప్రాయపడ్డారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. వారిని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల ,శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కేంద్రం నుంచి నిపుణులను రప్పించారు.వారు పరిశీలించి పైన వేసిన ప్లాస్టింగ్ మూడు అడుగులు తీసేసి పనులు చేయాల్సి ఉందని అభి ప్రాయపడ్డారు. త్వరలోనే సంప్రదాయబద్దంగా మరమ్మత్తులు చేస్తారని వివరించారు.



# ముందుంది బంగారు భవిష్యత్తు

### - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో:** ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బంగారు భవిష్యత్తు దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమమం చేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ భవన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేసి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిలుతలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, రజక కార్పోరేషన్ చైర్‌పర్సన్ మీసాల రంగన్న, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఃత, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం అనంతరం మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రంగా, ఆ తర్వాత కాలంలో తెలుగు వారందరినీ కలుపుకుని ఆంధ్రప్రదేశ్‌గా, చివరగా 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్‌గా నిలిచిందన్నారు. తెలుగు వారి స్థానం మొత్తం ఆత్మగౌరవం, అభివృద్ధి అంశాల చుట్టూ సాగిందన్నారు. ఆ అభివృద్ధి కాంక్షే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను రానున్న రోజుల్లో నడిపించనుందన్నారు.

మూడు రాజధానులే మార్గం : ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

అభివృద్ధి వికేంద్రీకరణ, అధికర వికేంద్రీకరణ ఆశయంతో ఏర్పాటు చేసిన మూడు రాజధానులు తప్ప రాష్ట్రాభివృద్ధికి మరో మార్గం లేదు. అమరావతి రాజధానిగా ఉంటే రాయలసీమ ప్రాంతం అంధకారంలోనే కొనాసగాల్సి ఉంటుంది.

తెలుగు వారందరికీ శుభాకాంక్షలు : ఎంపి గోరంట్ల మాధవ్

ఆంధ్ర, రాష్ట్ర అవతరణ సందర్భంగా ఖండాంతరాల్లో ఉన్న తెలుగు వారితో కలుపుకుని ప్రతి ఒక్క తెలుగు వాడికి శుభాకాంక్షలు తెలుపుతున్నా, తెలుగు కట్టుబాట్లు, సంప్రదాయాలు కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

అందరూ బాగుండాలి : ఎంపి తలారి రంగయ్య

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన రైతులకు మంచి పంటలు పండి లాభాలు రావాలి, మన మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి, మన ప్రాంతం బాగుండాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఃత, నగర మేయర్ వసీంలు మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# జగ్గయ్యపేట నందిగామల్లో చంద్రబాబు పర్యటనలో

## ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి :టిడిపి పిలుపు

**జగ్గయ్యపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రతిఒక్క టిడిపి కార్యకర్త భాగస్వామి కావాలని, ప్రజావ్యతిరేక పరిపాలనను తుదముట్టించేందుకు అందరూ కంకణధారులు కావాలని మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జగ్గయ్యపేట పాతపేటగట్టుపై చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని నాయకులు పరిశీలించి ఏర్పాట్ల తీరుతెన్నులపై సమీక్షించారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యటం గురించి నాయకులు రఘురామ్, తాతయ్య పలు సూచనలిచ్చారు. అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా బాధ్యత వహించాలని కోరారు. జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు, వత్సవాయి గ్రామాల్లో చంద్రబాబు పర్యటన సన్నాహక సమావేశాలను నిర్వహించినట్లు తాతయ్య తెలిపారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు శ్రీరాం సుబ్బారావు, గట్టిడి దుర్గాప్రసాదు, ధూళిపాళ లక్ష్మణరావు, కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్,



ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటాకు చంద్రబాబు జగ్గయ్యపేట, నందిగామ పర్యటనలో రోడ్‌షో, బహిరంగ సభ ఏర్పాటుకు అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందచేస్తున్న టిడిపి నాయకులు

పలువురు మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక అన్నక్యాంటీన్‌లో 103వ రోజు రనాయకులు రఘురామ్, తాతయ్య భోజనాలు పంపిణీ ప్రారంభించారు. చంద్రబాబు పర్యటనకు అనుమతి కోరుతూ వినతి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటాను మంగళవారం కలుసుకున్న టిడిపి నాయకులు చంద్రబాబు జగ్గయ్యపేట, నందిగామ పర్యటనలో రోడ్‌షో, బహిరంగ సభ ఏర్పాటుకు అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ మాజీఎంఎల్‌ఏ సౌమ్య పాల్గొన్నారు.

# రుద్ది వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి

## మృతి చెందిన చిరుతకు అటవీశాఖ అధికారుల పోస్టుమార్టం

**దుద్ది(కోసిగి), నవంబరు 1, ప్రభాతవార్త:** కోసిగి మండల పరిధిలోని దుద్ది గ్రామ సమీపంలో ఉన్న వరగట్టు కొండల్లో చిరుతపులి మృతి చెందింది.. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సమాచారాన్ని జిల్లా అధికారులకు అందించారు.. దీంతో జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన చిరుత మృతి చెందిన ప్రాంతానికి వచ్చారు..మృతి చెందిన చిరుతను పరిశీలించి అందుకు గల కారణాలపై విచారించారు.. అనంతరం జాతీయ పులుల సంరక్షణ మండలి(నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి) వారి అనుమతితో మృతి చెందిన చిరుతపులికి పోస్టుమార్టం చేయించారు..పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు నారాయణస్వామి తన సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, విఆర్‌వో బసవరాజుల సమక్షంలో పంచనామ చేసి పోస్టుమార్టంను నిర్వహించారు.. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన చిరుతపులి దేహంపై ఎలాంటి గాయాలు కనిపించడం లేదని, కాగా పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా విచారణ చేపట్టుతామన్నారు..ఈ సందర్భంగా పోస్టుమార్టం నిర్వహించిన చిరుతపులి మృతిదేహాన్ని అక్కడే ఖననం చేసారు..ఈ కార్యక్రమంలో అటవీశాఖ స్క్వాడ్ రేంజర్ అధికారి సుదర్శన్, సెక్షన్ అధికారి మణిధర్‌నాయుడు, ఆదోని రేంజర్ అధికారి రామచంద్రుడు, బీట్ అధికారిణి అనురాధలు పాల్గొన్నారు.. చిరుతపులి మృతి చెందిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు మృతి చెందిన పులిని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడంతో ఆ ప్రాంతం జనంతో నిండిపోయింది..



జగ్గయ్యపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

# చిరస్మరణీయుడు స్ఫూర్తి ప్రదాత అమరజీవి పొట్టి శ్రీరాములు

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలొడ్డిన యోధుడు, చిరస్మరణీయుడు, స్ఫూర్తి ప్రదాత అమరజీవి పొట్టి శ్రీరాములు అందించిన త్యాగం అమోఘమైనదని ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఈ మహనీయుని పేరు మర్చిపోలేరని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పాత అప్సర సినిమా హాలు రహదారిలో 1954లో ప్రతిష్టించిన శ్రీరాములు విగ్రహానికి మంగళవారం పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంలో పాల్గొన్న ఉదయభాను భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు శ్రీరాములు అంటూ కీర్తించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీరాములు వంటి త్యాగధనులు నేటి యువతకు పోరాట పటిమను ఆదర్శంగా అందించారని, తెలుగు వారున్నంత కాలం శ్రీరాములు పేరు నిలిచిపోతుందన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి బ్రహ్మం, నాయకులు ఆకుల బాజీ, ఆవాల భవానీప్రసాదు, చారుగుండ్ల కొండ, కొత్తా పురుషోత్తం, గుంజా లక్ష్మణ్, లాహోరి బద్దునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

**కాకినాడ, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త బ్యూరో):** లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు కాకినాడ జిల్లా జగ్గంపేట మండల డిప్యూటీ తహసీల్దార్. టేకు చెట్లు నరకడం కోసం ఎన్వోసీ సర్టిఫికెట్ తీసుకునేందుకు ఓ రైతు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌ను సంప్రదించారు. అయితే సర్టిఫికెట్ ఇవ్వాలంటే చెట్టుకు రూ.300 చొప్పున మొత్తం రూ.16,000 డిమాండ్ చేశాడు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్. దీనికోసం ముందస్తుగా రూ.3,000 తీసుకోగా మిగిలిన సొమ్ము కోసం పదే పదే ఒత్తిడి చేయసాగాడు. దీంతో రైతు డయల్ 14400 ద్వారా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రైతు ఇచ్చిన సమాచారం మేరకు మందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు వలపన్నిన క్రమంలో రైతు వద్దనుంచి రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డట్టు ఏసీబీ అడిషనల్ ఏప్పీ సౌజన్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సౌజన్య వెల్లడించారు. ఈదాడుల్లో ఏసీబీ సీఐ పుల్లారావు, శ్రీనివాస్, డి.వాసుకృష్ణ పాల్గొన్నారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు జయలక్ష్మి బ్యాంకు నిందితులు

**కాకినాడ, సెప్టెంబర్ 01, (ప్రభాతవార్త బ్యూరో);** కాకినాడ జిల్లాలో సుమారు రూ.550 కోట్లు మేర కుంభకోణంకు పాల్పడ్డ జయలక్ష్మి కోఅపరేటివ్ బ్యాంకు చైర్మన్ రాయవరపు విశాలక్ష్మి, బ్యాంకు ఎండీగా వ్యవహరిస్తున్న అమె భర్త రాయవరపు సీతారామాంజనేయులు, బ్యాంకు డైరెక్టర్‌గా ఉన్న జయదేవ్ మణిలను అరెస్ట్ చేసి కాకినాడ సబ్‌జైలుకు తరలించిన పోలీసులు అక్కడి నుంచి మంగళవారం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జయలక్ష్మి కో అపరేటీవ్ బ్యాంకు తన ఖాతాదారులనుంచి కోట్ల రూపాయలు మేర వసూళ్ళ చేసి అప్పై బోర్డు తిప్పేసిన సంగతి తెలిసిందే.. ఈ కేసులో వీరు ముగ్గురు ఏ1, ఏ2, ఏ3 గా ఉన్నారు. బ్యాంకు నిధులను ఎటువంటి గ్యారంటీలు లేకుండా ఇష్టానుసారంగా మళ్లించారు. బాధితులు చాలా కాలంగా ఆందోళనలను చేస్తుండగా దీనిపై సహకార సంఘ అధికారులు విచారణ చేపట్టారు. వాస్తవాలు వెల్లడవంతో ఈ కేసును సీఐడీకు అప్పగించారు. ప్రస్తుతం ఈకేసు సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# హెడ్ కానిస్టేబుల్ 'తలగడదీవి'కి వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డు

**విజయవాడ క్రైం,నవంబరు 1,ప్రభాతవార్త:** బెజవాడ,పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తలగడదీవి శ్రీనివాస్ మంగళవారం ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా వైఎస్ఆర్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు.ఈయన గత 25 సంవత్సరాలుగా పోలీసు శాఖలో సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడ కోవిడ్ సోకిన ఖైదీలనున రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించే క్రమంలో ఈయన కూడ కోవిడ్ బారిన పడి అనంతరం కోలుకున్నారు. పోరంకి,శాలిపేటలో నివసించే షేక్ హరుకున్నీసా సచివాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.ఆమె భర్త ఇస్మాయిల్ అదనపు కట్నం కోసం వేధిస్తూ 20212 జులై 18న టీ కాసే గిన్నెతో ఆమెపై దాడి చేసి,గాయపరిచాడు. ఆమె దిశ పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేయమగా పెనమలూరు పోలీస్‌స్టేషన్ నుండి 7 నిముషాల్లో భాధితురాలి వద్దకు చేరుకొని ఆమెని రక్షించి,అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి పంపి,నిందితుని కస్టడీలోకి తీసుకున్నారని సభాముఖంగా ఆహుతులు ఆయన గురించి వివరించారు. ఈయన వైఎస్ఆర్ లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డును సాధించిన దృష్ట్యా పలువురు పోలీసులు ఆయనకు అభినందనలు తెలిపారు.



ముఖ్యమంత్రి నుండి అవార్డును స్వీకరిస్తున్న దృశ్యం

# పౌర సరఫరాల సంస్థలో వెయ్యి కోట్లు కుంభకోణం

## సిబిఐ విచారణ జరిపించాలి: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సివిల్ సప్లయ్స్‌లో భారీ ఎత్తున గత మూడేళ్ళుగా ఎవ్వరూ ఊహించలేని విధంగా వెయ్యికోట్ల రూపాయలకుపైగా భారీ కుంభకోణం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణ చేయించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఈ జిల్లాలోనే సుమారు రూ.900 కోట్ల నుండి రూ.1000కోట్లు బియ్యాన్ని మాయం చేయడం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఇక రాష్ట్రం మొత్తం మీద మూడేళ్ళ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లయ్స్ సంస్థల్లో ఇంకెన్ని కోట్ల కుంభకోణం జరిగి ఉంటుందోనని అనుమానంగా ఉందని ఆయన అన్నారు. దీనిపై సీఎం జేబు సంస్థలు అయిన సిబిసిఐడి, ఏసీబిలతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి రావని, వేలకోట్ల కుంభకోణంపై తక్షణమే సిబిఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే సీఎం స్పందించి చర్యలు చేపట్టకపోతే ఈ భారీ కుంభకోణం వెనుక సీఎం హస్తం ఉందని అనుమానించాల్సి వస్తుందన్నారు. ఈ దోపిడీ ప్రభుత్వంలో సీఎం నుంచి ఎమ్మెల్యే దాకా ప్రతి ఒక్కరు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ, కొంతమంది అవినీతి అధికారులను అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని పూర్తిగా దారి మళ్ళించేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నుంచి జిల్లాలో కనీస మద్ధతు ధర కంటే ఒక పుట్టి ధాన్యానికి రూ.4వేలు తక్కువగా మధ్యవర్తుల ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేసిన రూ.4వేలను రైస్‌మిల్లర్‌లతో కుమ్మక్కై ఆయా ప్రాంతాల వైకాపా ఎమ్మెల్యేలు, నాయకులు అడ్డగోలుగా రైతులను ముంచేస్తూ దోచేస్తున్నారని ఆరోపించారు. తాను వ్యవసాయశాఖామంత్రిగా గత ప్రభుత్వంలో ఆనాటి సీఎం చంద్రబాబు అండతో కనీస మద్ధతు ధర నుంచి ధాన్యం కొనుగోళ్ళు చెల్లింపుల వరకు రైతన్నలకు అండగా ఉండి ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతన్నలకు చెల్లింపులు చేశామన్నారు. ఈ వైకాపాలో ఒక వైపున ఒక పుట్టి ధాన్యానికి 150 కేజీలు అధికంగా తీసుకుంటూ కనీస మద్ధతు ధర కూడా చెల్లించకపోగా, మరోవైపున ధాన్యం కొనుగోలు చేసి 6నెలలు పూర్తి అయినా చెల్లింపులు చేయకపోవడం దారుణమన్నారు. దానిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. పక్కనున్న తెలంగాణ రైతులకు మద్ధతు ధర చెల్లించడంతోపాటు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ, కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని చెప్పి ఇప్పటి వరకు జమ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించాడు. ఇప్పటికైనా సీఎం జగన్ కళ్ళు తెరిచి పక్క రాష్ట్రం సీఎంని చూసి సిగ్గు తెచ్చుకుని రైతులకు అండగా ఉండాలని కోరారు. రైతులకు, హమాలీలకు, గోతాలకు, రైస్‌మిల్లర్‌లకు ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చి ఉంటే ఇంత దోపిడి జరిగేది కాదు కదాని సోమిరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన వ్యవసాయశాఖామంత్రికి రైతుల గోడు వినిపించదని, కేవలం గ్రావెల్, ఇసుక, భూముల కబ్జా మాఫియాలతో కలిసి దోచుకునేందుకే సమయం సరిపోవడం లేదని విమర్శించారు. వాస్తవాలు ఇలా ఉండగా సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అది చేశాం, ఇది చేశాం, అన్ని కోట్లు ఇచ్చాం, ఇన్ని కోట్లు ఇచ్చామంటూ పచ్చి అబద్ధాలతో నిస్సిగ్గుగా కోట్ల రూపాయల ఖర్చుతో తమ సొంత భజన బ్యాచ్ మీడియాలో ప్రకటనల రూపంలో అబద్ధాలు చెప్పడం క్షమించరాని నేరమన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అన్ని సేవలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

**బాపట్ల,నవంబర్1,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు మెరుగుపర్చె విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి,ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అర్హులైన వారికి అందించాలని శిశు సంక్షేమశాఖ పిడి శైలజ తెలిపారు.స్థానిక పిడి కార్యాలయంలో జిల్లాలోని ఐసిడిఎస్,అంగన్‌వాడీ సూపర్ వైజర్లకు మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిడి శైలజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రిస్కూల్ పిల్లలకు ఆధార్ సీడింగ్ గురించి,రక్తహీనత గురించి అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీకేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం తల్లులుత్రాగేవే తీసుకునే విధంగా చూడాలన్నారు.పిల్లల ఎత్తు,బరువులు తూచిఎస్‌ఎం,ఎస్‌యుడబ్ల్యూలో ఉన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అన్ని సేవలు సక్రమంగా జరిగే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిడిపివోలు,సూపర్‌వైజర్లు,తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్‌విద్యార్థుల సేవలు అభినందనీయం

**బాపట్ల,నవంబర్1,ప్రభాతవార్త:** బాపట్ల వ్యవసాయ కళాశాల బిఎస్సీ చివరి సంవత్సరపు విద్యార్థులు గ్రామంలో నిర్వహిస్తున్న వివిధ రకాల సేవలు అభినందనీయమని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జి.పూర్ణచంద్రరావు అన్నారు.మండల పరిధిలోని కంకటపాలెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ కళాశాల విద్యార్థుల చే నిర్వహిస్తున్న జాతీయ సేవా శిబిరం ముగింపు కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో పాల్గొన్న డీన్ మాట్లాడుతూ మండల పరిధిలోని కంకటపాలెం, నరసాయ పాలెం,జమ్ముల పాలెం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత ఆరు రోజులుగా చేసిన సేవా కార్యక్రమాలు స్వచ్ఛభారత్,మహిళలకు పెరటితోటల పెంపకంపై అవగాహన,విత్తనాల పంపిణీ,పార్థీనియం నిర్మూలన కార్యక్రమాలు,వెటర్నరీ క్యాంప్,డెంటల్ క్యాంపు,రక్తదాన కార్యక్రమాలు,ఐక్యతదినోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించారన్నారు.వారికి ప్రత్యేక అభినందనలుతెలియజేసారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.గ్రామంలో పండించే పంటలు వాటిలో చీడ పీడలు వాటి నివారణ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసన్నకుమారి, జ్యోతి, రవిబాబు, ఉషారాణి, అర్జునరావు, ఆచార్యులు విజయాభినందన,శివన్నారాయణ,కోటేశ్వరరావు,కె.శ్రీనివాసరావు,సుధజాకబ్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.



# పచ్చ పురుగు,నాప పురుగు నివారణ పద్ధతులపై రైతులు అవగాహ కల్గి ఉండాలి

**బాపట్లరూరల్,నవంబర్1,ప్రభాతవార్త:** పచ్చ పురుగు,నాప పురుగు నివారణ పద్ధతులపైరైతులు అవగాహన కల్గి ఉండాలని శాస్త్రవేత్త జి.సాంబశివరావు అన్నారు. మండల పరిదిలోని నరసాయపాలెం,మూలపాలెం,జమ్ములపాలెం గ్రామాల్లోని పంట పోలాలను మంగళవారం వ్యవసాయాది .కారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త జి.సాంబశివరావు మాట్లాడుతూ వరిపంటలో ని పచ్చ పురుగు,నాప పురుగు నివారణకుతీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించామన్నారు.ఆకు ముడత పురుగు లేదా అకు చుట్టు పురుగు నివారణకు ఎకరానికి కార్బాస్ హైడ్రో క్లోరైఫైడ్ 400గ్రాములు, ప్రొఫినోఫాస్(క్యూరాక్రాన్) 400గ్రాములు,క్లోరాంట్రినిరి (పోల్-కారజన్)60=50మిల్లి గ్రాములు,ఫ్లూక్లెంబమైడ్ 480ఎస్‌సి-40మిల్లగ్రాములు పిచికారి చేయాలన్నారు.అదే విధంగా గోదుమరంగు దోమ ,తెల్ల దోమ నివారణకు ఎకరానికి దుబ్బుకు 5-10 దోమలు ఉన్నట్లయితే ఎసిపేట్ 300 గ్రాములు,మోనోక్రోటోపాస్-న్యూవాక్రాన్ 440 మిల్లి గ్రాములు పిచికారి చేయాలన్నారు. దుబ్బుకు9 10-15 ఉన్నట్లయితే ఎకరానికి డైనోటిపెరాన్ 80 గ్రాములు లేదా డైమోట్రాజోన్(చెస్)120 గ్రాములు లేదా ట్రైఫ్లూమాజోన్ 94 మిల్లి గ్రాములు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి,డిడిఎవియనిర్మల,ఎడిఎ ఎ,లక్ష్మి,ఎఓ శారద,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వంలో కల్లుగీత కార్మికులకు అన్యాయం జరుగుతుంది

## -నూతన కల్లుగీత పాలసీతో గీత కార్మికులకు ఒరిగేది శూన్యం

బాపట్ల,నవంబర్ 1,ప్రభాతవార్త:వైసిపి ప్రభుత్వంలో కల్లుగీత కార్మికులకు తీవ్ర అనా య్యయం జరుగుతుందని,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కల్లుగీత పాలసీతో గీత కార్మికులకు ఒరిగేది ఏమి లేదని తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహకకార్యదర్శితాతా జయప్రకాష్‌నారాయణ అన్నారు.స్థానిక పారీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ మీ జే బ్రాండ్ మద్యం విక్రయం కోసం లక్షల మందిని ఇబ్బందిపెడతారా అని ప్రశ్నించారు.రా ష్ట్రంలో 1100 సొసైటీలలో రెండు లక్షల మందికిపైగా గీత కార్మికులు వృత్తి పై ఉన్నారన్నారు. కానీ 95వేల మంది ఉన్నారంటూ వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.గత తెలగుదేశం ప్రభుత్వం గీ కార్మికుల సంక్షేమం కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.100 కోట్లు నిధులు ఇచ్చారన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కల్లుగీతకార్పోరేషన్ ను నిర్వీర్యం చేసి కుల విభజన చేసి 5 కార్పోరేషన్‌లు విడగొట్టారన్నారు.పేరుకే కార్పోరేషన్‌లు కాని బడ్జెట్లో మాత్రం నిధులు లేవన్నారు. ఇప్పటి వరకు ఒక్క గీత కార్మాకుడికైనా కార్పోరేషన్ ల ద్వారా లబ్ధి జరగలేదన్నారు. గీతకార్మికుల కన్నా మద్యం విక్రయాలే ఈ ప్రభుత్వానికి ముఖ్యమన్నారు.కల్లుగీత సంఘాల కార్మికులతో చర్చిందానికి పాలసీని ఏకపక్షంగా ఏవిధంగా ప్రకటిస్తారన్నారు.గీత కార్మికులకు ప్రయోజనం కలిగేలా నూతన పాలసీని ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పరిశా రమేష్ గౌడ్,తిరుమలరావు,వెంకట మునీశ్వరరావు,కందుల బాలకోటేశ్వరరావు,సూరగాని శేఖర్ ,కర్రీ శ్రీనివాసరావు,మారీదు దుర్గారావు,కృష్ణగౌడ్,బొలగాని తిరుమలరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

**పొన్నూరు, నవంబర్ 1,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ గరికపాటి అమృత సూచించారు. స్థానిక ఐదవ వార్డులో బాలాజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ షుగర్, బిపి విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహా మేరకు మందులను వాడాలన్నారు. తమ వైద్యశాల ఆధ్వర్యంలో సేవా భావంతోనే ప్రతి వార్డులో ప్రధాన్యతా క్రమంలో ఇలాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.జ్యోతిర్మయి, డైరెక్టర్ సయ్యద్ బాజి, షేక్ బాజి, బొద్దులూరి రంగారావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపి ఎస్‌ఆర్‌ఎంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ సదస్సులు

**--3నుంచి 6వ తేది వరకు సైంటిఫిక్ సెషన్స్ --3న ఏపి గవర్నర్,మంత్రులు,ఎమ్మెల్సీల రాక,ఇస్రో డిఏఈ ఆధ్వర్యంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్**

**మంగళగిరి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సమావేశాలకు ఏపి ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం వేదికగా మారింది.ఈనెల 3నుంచి 6వ తేదివరకు అకాడమీ వార్షిక సదస్సులు జరుగనున్నాయి.వీటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఘనంగా ఏర్పాట్లు చేస్తుంది.ఈ సందర్భంగా 3వ తేది ఉదయం 11.30గంటకు ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీలు ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక సైంటిఫిక్ ఎగ్జిబిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ హరిచందన్ ప్రారంభించనున్నారు.రాష్ట్ర అటవీ,పవర్,సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గౌరవ అతిధిగాను,ముఖ్యమంత్రి సలహాదారు ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ప్రత్యేక ఆహ్వానితులు గా కార్యక్రమానికి విచ్చేస్తున్నారు.బెంగళూరుకు చెందిన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంస్థ ఏటా 3రోజులపాటు అకాడమీ వార్షిక సమావేశాలను నిర్వహిస్తుంటుంది.1934లో బెంగళూరు కేంద్రంగా ఈ సమావేశాలు మొదలయ్యాయి.కాగా ఈ ఏడాది మన రాష్ట్రంలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటికీ అరుదైన నిర్వహణ బాధ్యతలు లభించాయి.నవంబర్ 4,5,6తేదీల్లో సమావేశాలు యూనివర్సిటీలో జరగనున్నాయి.

**--నూతన పరిశోధనల ఆవిష్కరణలే సదస్సుల లక్ష్యం**

బోధన,పరిశోదనల్లో నాణ్యతే ఏ విద్యా సంస్థకైనా కీలకం,ఈ రెండు అంశాల్లోనూ భారత్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలు ప్రపంచ యవనికపై సత్తా చాటుతున్నాయి.ఫలితంగా దేశీయంగా ఎన్నో నూతన ఆవిష్కరణలు తెరమీదకు వస్తున్నాయి.ఈ తరహా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాని న్ని యువతకు ఆలవర్చి కొత్త సృజనకు ప్రాణం పోయడమే ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లక్ష్యం.ఇందుకోసం ఏడాదికోసారి దేశంలోని వివిధ పట్టణాల్లో మూడు రోజులపాటు వార్షిక సదస్సులు నిర్వహించి శాస్త్రవేత్తల సూచనలు,ఆలోచనలను ఔత్సాహిక -పరిశోధకులకు అందిస్తుంది.



ప్రస్తుతం అకాడమీ ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ యువి వాగ్మరే కోరిక మేరకు 88వ వార్షిక సదస్సులను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించేందుకు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివరి ్సటీ ముందుకొచ్చింది.పరిశోధనా రంగంలో నిష్ణాతులైన శాస్త్ర వేత్తలు,కేంద్ర ప్రభుత్వ ఫండింగ్ ఏజెన్సీలైన డిఎస్టీ,డిబిటి,సీఎస్ఆర్,డిఆర్వో తదితర సంస్థల నుంచి ఎమినెంట్ సైంటిస్టులు సుమారు 300మంది వరకూ హాజరవుతున్నారు.వీరందరికీ అవసరమైన అన్ని సదుపాయాలును ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటుచేసి బాధ్యతలను ఆయా కమిటీలకు అప్పగించింది.

**--ప్రతిష్టాత్మకంగా సైంటిఫిక్ ఎగ్జిబిషన్**

ఈ సందర్భంగా జాతీయస్థాయిలో సైంటిఫిక్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తున్నారు.ఇస్రో,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ సంస్థలు దీనికి సహకారం అందిస్తున్నాయి.ఉపగ్రహ ప్రయోగాల పరికరాలు మెడల్ శాటిలైట్లు,ఇతరత్రా కీలక పరికరాలు,మెషీన్లను ప్రదర్శనలో ఉంచుతున్నారు.నాలుగురోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ ను అందుబాటులో ఉంచుతారు .రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ళు,కాలేజి విద్యార్థులను యూనివర్సిటీ ఆహ్వానిస్తుంది.వీరికి అవసరమైన రవాణా సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తుంది.

**--ఏర్పాట్లుపూర్తి ....**

ఇండియన్ **అకాడమీ** ఆఫ్ సైన్స్ వార్షిక సదసు ్సల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను యూనివర్సిటీ పూర్తి చేసింది.యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ కె.ఆరోరా,ప్రొఫెసర్ వైస్ చాన ్సలర్ ఆచార్య నారాయణరావులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ బి.రాజశేఖర్,టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నాగరాణి,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా బాస్కర్లతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి లు హాజరవుతున్నారు.

# ప్రిన్సిపాల్‌గా స్వరూపరాణి బాధ్యతల స్వీకరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త:**
వర్సిటీ ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వ ప్రిన్సిపాల్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి నుంచి స్వరూపరాణి బాధ్యతలు తీసుకున్నారు. ఈ రోజు నుంచి రెండేళ్ళ వరకు ప్రిన్సిపాల్‌గా ఆమె విధులు నిర్వహించనున్నారు. ఈసందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. అనంతరం పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు స్వరూపరాణికి శుభాకాంక్షలు తెలిపారు.



# కాపులును దగా చేసిన వైకాపా

**పెదకాకాని,నవంబర్1,ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్‌లో గల జనసేన కార్యలయం నందు మంగళవారం విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన మండల అధ్యక్షుడువీరెళ్ళ వెంకటేశ్వరావు మాట్లాడుతూ కాపులను దగా చేసి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిదాని.ప్రభుత్వం వచ్చి మూడు సవంత్సరాలు అవుతూన్న కాపులుకు ఎలాంటి అభివృద్ధి చేయిలేదాని.రాజమండ్రిలో జరిగిన కాపు మంత్రుల,కాపు యంపిలు,కాపుఎమ్మెల్సీలు సమావేశంలో జనసేన మీద పవన్ కళ్యాణ్ మీద చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.కాపు కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం చేశారాని.ఇ.డబ్ల్యూ.ఎస్. 5శాతం రిజర్వేషన్ తీసివేసి కాపు యువతకు ఉద్యోగాల విషయంలో తీరని ద్రోహం చేశారాని తెలిపారు.ఈ కార్యక్రమంలోపెదకాకాని జనసేస మండల ఉపాధ్యక్షుడు పి.శేషయ్య,వి.ఎసయ్య,పీనియర్ నాయకులు బండారు అప్పారావు,జెట్టిమారుతీకుమార్,బి.శ్రీనువాసు,టి.అప్పారావు,జనసేన మండల ప్రధానకార్యదర్శివి.సుబ్రమణ్యం,జనసేనగ్రామ అధ్యక్షుడు యమ్.శ్రీనువాసు,ఉపాధ్యక్షుడు టి.కోటేశ్వరరావు,కొప్పురావూరు జనసేనగ్రామ అధ్యక్షుడు పాండు తదితరులు పాల్గొన్నారు

# వికాస ఎన్నికల నోటిఫికేషన్ జారీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త:**
వర్సిటీలో బోదనేతర సిబ్బందికి ఎన్నికల సందడి మొదలైంది. మంగళవారం వికాస ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్‌లో నామినేషన్ల స్వీకరణ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు గడువు ఇచ్చారు. అలాగే నామినేషన్ల ఉపసంహరణకు 7వ తేదీ మధ్యాహ్నం 2గం.వరకు సమయం కేటాయించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన వారి జాబితాను అదే రోజు సాయంత్రం 4గం.లకు వెల్లడిస్తారు. కాగా ఎన్నికల తేదీ ఈనెల 11గా నిర్ణయించారు. ఉదయం 10.గం. నుంచి 1.గం.వరకు ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. అనంతరం 2గం.30.ని॥ నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని మురళీమోహన్ పేర్కొన్నారు.అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు ఒక్కొక్కటి చొప్పున, రెండు సంయుక్త కార్యదర్శులు, ఒక కోశాధికారి, 9మంది కార్యవర్గ సభ్యులు పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇదిలా ఉండగా వర్సిటీలో ఉద్యోగులు ఎన్నికల బరిలో నిలిచే వారు తమ అభ్యర్థిత్వాన్ని బలపర్చుకునేందుకు ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. ఈక్రమంలో ఎవరికి వారు తమ బలబలాను నిరూపించుకునేందుకు వారి వారి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల బరిలో మూడు ప్యానల్స్ బరిలో ఉంటాయనే ప్రచారం జరుగుతుంది.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**పెదకాకాని,నవంబర్1,ప్రభాతవార్త:** పెదకాకాని గ్రంధాలయాధికారి ఆధ్వర్యంలో ఎపి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించటం జరిగింది. ముఖ్యఅతిధిగా ఎం.పి.పి స్కూల్ ఉపాధ్యాయురాలు పి.జోత్స్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంనుండి విడిపోయి 1953 అక్టోబర1న అంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించగా 1956నవంబర్1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావటంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా అంధ్రప్రదేశ్‌గా మారిందాని తెలిపారు.తోలి భాషప్రయుక్త రాష్ట్రంగా అంధ్రప్రదేశ్ గుర్తింపు పోందింది.తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహరీ దీక్షకు పూనుకుని దీక్షలోను అనువర్పించి రాష్ట్ర ఏర్పాటుకు కారకుడైనఅమరజీవి పోట్టిశ్రీరాములు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గోన్నారు.తదుపరి దేశభక్తి గీతాలు పోటీలను నిర్వహించి వారాకి భహుమతులు ఇవ్వటం జరిగింది.

# త్యాగమూర్తి పొట్టి శ్రీరాములుని స్మరించుకుందాం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు1, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని వర్సిటీలో పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించారు. వీసి పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు త్యాగఫలం మరువలేమన్నారు. నేటియువత ఆయన



చూపిన మార్గంలో నడవాలన్నారు. ఆదర్శవంతమైన మార్గంలో నడవాలన్నారు. త్యాగమూర్తిని స్మరించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమరజీవులైన శ్రీరాములు త్యాగఫలమే నేటి ఆంధ్రప్రదేశ్ జాతిజనుల ఆత్మగౌరవవం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతీ తెలుగువాడికి గర్వకారణంమని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వివరించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సిద్ధయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, ఇతర అధికారులు పొట్టి శ్రీరాములుకు అంజలి ఘటించారు.

# ఉర్దూ పాఠశాలలో ఉర్దూ ఉపతనిఖీ అధికారి పరిశీలన

**గుంటూరు విద్య, నవంబర్ 1, ప్రభాతవార్త :** తాడికొండ మండలం రావెల,పాములపాడు గ్రామాల్లోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండి ఖాశీం మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.పాఠశాలలో అమలువుతున్న మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించారు.ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా రేపటినుండి ప్రారంభమయ్యే సిబిఏ పరీక్షలకు ఓఎమ్మార్ షీట్లు విద్యార్థులచే ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థికి పరీక్షలు నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు ముందుస్తుగా చేసుకోవాలని సూచించారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ గౌస్ మరియు షకీలా పాల్గొన్నారు.

# అవినీతి రహిత దేశ నిర్మాణంలో విద్యార్థులే ముఖ్యభూమికలు

**గుంటూరు విద్య, నవంబర్ 1, ప్రభాతవార్త :**
నీతివంతమైన విద్యాబోధన ద్వారా పౌరులుగా ఎదిగే విద్యార్థులు అవినీతికి వ్యతిరేకంగా సమాజంలో పౌరులుగా ఎదగాలని తద్వారా దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందుతుందని అవినీతి నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం నాగరాజు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ కాన్సెప్ట్ పాఠశాలలో అవినీతి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గుంటూరు రేంజ్ యాంటీ కరప్షన్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీఐ నాగరాజు మాట్లాడుతూ అవినీతితో కూడిన సమాజం ద్వారా మానవీయ విలువలు దిగజారి అశాంతి,అలజడులు చేసుకుంటాయని తద్వారా ఆదేశ అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోతాయని,అరాచకం రాజ్యమేలుతుందని చెప్పారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అవినీతి రహిత సమాజం కోసం అనిన రకాలుగా కృషి జరుగుతుందని తెలిపారు.అవినీతిని గుర్తించి కట్టడి చేసేందుకు తమ శాఖ ఆధ ్వర్యంలో వెబ్‌సైట్స్ ,టోల్ ఫ్రీ,ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచామని చెప్పారు.గుంటూరు రేంజ్ విజిలెన్స్ ఎసీ ్,ఏఎస్పీ జె.వెంకట్రావు ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక వారోత్సవాలు పాఠశాలలు,కళాశాలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో సిఐ రవిబాబు,పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్,ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం పరమ పవిత్రం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 1, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ పద్మావతి కళ్యాణవేదికపై నవంబర్ 1,2 తేదీల్లో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో తిరుప్పావై అమృతవర్షిణీ డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయికి చే ధారావాహిక ప్రవచనములో భాగంగా ఈరోజు కార్తీక మహాత్మ్యంపై ప్రవచించారు.తొలుత ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,లంకా విజయబాబు లు జ్యోతిప్రకాశం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ కోగంటి శ్రీరంగనాయకి ప్రవచిస్తూ కార్తీక మాసంలో స్నానం,దీపదానం,దీపారాధన ఈ మూడింటి గురించి స్కంధపురాణంలో స్నానం, దీపదానం,దీపారాదణ చేయుట వలన కలు ఫలితాలను గురించి కథల రూపంలో సోదాహరణంగా భక్తులకు తెలియజేశారు.ఉదయం 6గంటలకు స్వామివారి తిరునక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం జరిగింది,అనంతరం 108సువర్ణ అష్టదళ పద్మాల విశేష పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు మాధవస్వామి బృందం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సాయంత్రం కొండబోలు శివరామ్‌ప్రసాద్,ఉమాశంకర్ దంపతుల ఆధ్వర్యంలో విశేషంగా స్వామివారి తిరునక్షత్రం సందర్భంగా శ్రీవారి పుష్పయాగం కనుల పండువగా జరిగింది. శ్రీ నారాయణం ప్రసాదాచార్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజానంతరం విశేషంగా పాల్గొన్న మహిళలు,భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.



# మొబైల్ లాండ్రీ యూనియన్ సమావేశం

**గుంటూరు విద్య, నవంబర్ 1, ప్రభాతవార్త :** గుంటూరు టౌన్ మొబైల్ లాండ్రీ యూనియన్ సమావేశం ఏటి అగ్రహారం 4వలైన్‌లో యూనియన్ అధ్యక్షులైన మీరంపల్లి బాలలింగయ్య అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి వట్టికూటి సాంబయ్య లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు రేట్లు పెరిగే కొద్ది లాండ్రీ వృత్తిదారులు రేట్లు పెంచుకోవాలని రజకులు లాండ్రీపై ఆధారపడి జీవిస్తున్నారు.లాం డ్రీ వృత్తిని మెరుగుపరచుకొని జీవనం సాగించాలని తాము పిల్లలను ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రతి రజకుడు కష్టపడి చదివించుకోవాలని రజకులకు అభివృద్ధికొరకు ప్రతి రజక వృత్తిదారుడుకి రూ.5లక్షలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.బాలలింగయ్య మాట్లాడుతూ యూనియన్ బలపడేందుకు వచ్చే నెలలో నూతన కమిటీ ఎన్నుకొని సంఘాన్ని అభివృద్ధి పరచుకోవాలని సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆవులమందు నరసింహరావు,మారెళ్ళ ఆంజనేయులు,చెన్నూరు చెన్నకేశవులు,కాలవ ఆంజనేయులు,పగడాల ఈశ్వరరావు,తదితరులు పాల్గొని సంఘాభివృద్ధి కోసం సభ్యులు సూచనలు చేశారు.



# కివీస్‌జట్టుకు తడాఖా చూపించిన ఇంగ్లిష్ బ్యాటర్లు



## 20 పరుగుల తేడాతో కివీస్ ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్ బట్లర్

**బ్రిస్బేన్:** సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్‌జట్టు తన తడాఖాచూపించింది. వరుస విక్టరీలతో దూసుకుపోతున్న న్యూజిలాండ్‌జోరుకు కళ్లెంవేసింది జోస్ బట్లర్‌సేన. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి 159 పరుగులుమాత్రమే చేసింది. దీనితో 20 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ కొట్టింది ఇంగ్లండ్. గ్లెన్ ఫిలిప్స్ 367 బంతుల్లో 62 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడుసిక్సర్లతో సూపర్ ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. కేన్ విలియమ్సన్ 40 బంతుల్లో 40 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్లలోక్రిస్‌వోక్స్ సామ్‌కరన్ చెరో రెండు వికెట్లు తీసారు. బెన్‌స్టోక్స్ మార్క్‌వుడ్ చెరోవికెట్ దక్కించుకున్నారు. ఈ విక్టరీతో ఇంగ్లండ్ రెంబోస్థానానికి ఎగబాకింది. న్యూజిలాండ్ అగ్రస్థానంలోనే కొనసాగింది. ఈమెగా టోర్నీలో కివీస్‌కు ఇదే తొలి ఓటమి. 180 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. న్యూజిలాండ్ ఓపెనర్ డేవాన్ కాన్వే కేవలం మూడు పరుగులుమాత్రమేచేసి క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కి క్యాచౌట్ అయ్యాడు. దీనితో 8 పరుగులకే తొలివికెట్ కివీస్ నష్టపోయింది. తర్వాత కాసేపటికే మరో ఓపెనర్ ఫిన్ అలెన్ కూడా సామ్‌కరన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. అలెన్ 11 బంతుల్లో 16 పరుగులు చేసాడు. దీనితో జట్టు స్కోరు 28 పరుగులవద్ద రెండో వికెట్ నష్టపోయింది కివీస్‌జట్టు. తర్వాత కెప్టెన్ కేన్ విలియమ్సన్‌తో కలిసిన గ్లెన్‌ఫిలిప్ జట్టును ఆదుకున్నాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో వీరిద్దరూ 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితేప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని స్టోక్స్ విడదీశాడు. 40 పరుగులుచేసిన కేన్ విలియమ్సన్ ఆదిల్‌ఆషీద్‌కి క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితోమూడో వికెట్‌కి 91 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత గ్లెన్‌ఫిలిప్స్ అర్థసెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. చివరిలో ఇంగ్లండ్ బౌలర్లు సూపర్‌బౌలర్లుగా మారారు. గెలుపుదిశగా సాగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తలకిందులైంది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. 36 బంతుల్లో 62 పరుగులుచేసిన ఫిలిప్స్‌కూడా ఔట్ అవడంతో కివీస్ చివరి 15బతుల్లో 45పరుగులు అవసరం అయింది. అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ రెచ్చిపోయింది. జట్టు బ్యాటర్లు రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 179పరుగులుచేసిన ఇంగ్లండ్ జట్టులో జాస్ బట్లర్ 47 బంతుల్లో 73 పరుగులుచేసింది.ఏడుఫోర్లు రెండు సిక్సర్లు ఉన్నాయి. అలెక్స్ హేల్స్ 40 బంతుల్లో 52 పరుగులు ఏడుఫోర్లుఒక సిక్సర్ అర్థసెంచరీలతో చెలరేగారు. చివరిలో లియామ్ లివింగ్‌స్టోన్ 14 బంతుల్లో 20 పరుగులు చేసాడు. హ్యారీబ్రూక్ ఏడు, మొయిన్ ఆలీ ఐదు బ్యాటింగ్‌లోనిరాశ పరిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో లూకీ ఫెర్గుసన్ రెండు వికెట్లుతీసాడు. టిమ్‌సౌథీ, మిచెల్ శాంట్నర్, ఇష్‌సోదీ తలా ఒక వికెట్‌తీసారు.

# ఆట



**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు ఇపుడు పెద్ద సమస్య వచ్చిపడింది. గ్రూప్‌వన్ కీలకపోరులో న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ 20 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇంగ్లండ్‌కు సెమీస్ ఛాన్స్ మెరుగుపడితే ఆస్ట్రేలియాకు కొత్త కష్టం వచ్చింది. న్యూజిలాండ్‌సైతం ఈ ఓటమితో సులువుగా సెమీస్‌కు చేరలేని దుస్థితి ఏర్పడింది. వర్షం కారణంగా గ్రూప్‌వన్‌లో మూడు మ్యాచ్‌లు రద్దవడం, ప్రధాన జట్లు న్యూజిలాండ్, ఆసీస్, ఇంగ్లండ్ పోటాపోటీగా తలపడుతుండటంతోగ్రూప్వన్ సెమీఫైనల్ ఆసక్తికరంగా ఉంది. నాలుగు మ్యాచ్‌లు పూర్తయేనాటికి న్యూజిలాండ్ ఐదు పాయింట్లుతో గ్రూప్‌వన్‌లో అగ్రస్థానంలో నిలిచింది.

ఇంగ్లండ్‌సైతం ఐదు పాయింట్లతోనే రెండోస్థానంలో ఉంటే ఆస్ట్రేలియాకూడా అవే పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. ఆసీస్ తొలిమ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ

## ఆసీస్‌కు చిక్కులు తెచ్చిన కివీస్ ఓటమి

విజయాన్ని అందుకోవడంతో ఆ జట్టు రన్‌రేట్ 2.233గా ఉండటంతో అగ్రస్థానంలో ఉంది. అస్ట్రేలియా రన్‌రేట్ 0.304నెగిటివ్‌గా ఉండటంతో కలవరపెడుతోంది. నాలుగు ఐదు స్థానంలో ఉన్న శ్రీలంక ఐర్లాండ్ సెమీస్‌రేసు నుంచి తప్పుకున్నాయి. ఎలాంటి సమీకరణాలు లేకుండా న్యూజిలాండ్ సెమీస్‌చేరాలంటే శుక్రవారం ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో విదిగా గెలవాలి. సేఫ్‌సైడ్‌గా మెరుగైన రన్‌రేట్‌కూడా రావాలి. కివీస్ ఓడినా వర్షంతో రద్దయినా ఆజట్టు సెమీస్ అవకాశాలు కోల్పోయినట్లే. రద్దయితే కివీస్‌ఖాతాలో ఒక పాయింట్‌చేరుతుంది.

అప్పుడు ఆజట్టు సెమీఫైనల్‌చేరాలంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా ఆడే తదుపరి మ్యాచ్‌ల్లో ఒకటి రద్దవ్వాలి. అప్పుడు మెరుగైన రన్‌రేట్‌కారణంగా కివీస్‌టోర్నీలో ముందడుగు వేస్తుంది. ఇంగ్లండ్ శ్రీలంకతో శనివారం జరిగేమ్యాచ్‌లో తప్పక గెలవాలి. ఓడినా రద్దయినా ఆ జట్టు కథ ముగిసినదే. ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్‌తో శుక్రవారం మ్యాచ్లఓజరిగే మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవాలి. వందకుపైగా పరుగులు తేడా ఉండాలి. అలా అయితేనే జట్టుసెమీస్‌కు వెళుతుంది. ఓడినా, రద్దయినా జట్టుకథ కంచికే. మొత్తంమీదగ్రూప్‌వన్‌సెమీఫైనల్ మ్యాచ్‌లు చిన్నదేశాలు, వర్షంతోపాటు రన్‌రేట్‌పై ఆధారపడి ఉన్నాయి.

## బ్యాటింగ్‌లో రాహుల్‌కు కోహ్లీ పాఠాలు

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్ వైఫల్యాలు కొనసాగుతున్ననేపథ్యంలో ఇపుడు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ పాఠాలు ఆతడికి అనివార్యం అయ్యాయి. మూడు మ్యాచ్‌లు కలిపి 22 పరుగులుమాత్రమేచేసిన రాహుల్‌ను జట్టునుంచి తొలగించాల్సిందేనంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్న తరునంలో రాహుల్ బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఆడటం అనుమానమేనని అంచనాలు వేస్తున్నారు. బంగ్లామ్యాచ్‌కు ముందు టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో బిజీగా ఉంది. టీమిండియా రన్‌మెషిన్ కోహ్లీ కెఎల్‌రాహుల్‌కు బ్యాటింగ్ పాఠాలు చెప్పడం ఆసక్తికరంగా ఉంది. ప్రస్తుతం ఈ విడియోవైరల్‌గా మారింది. నెట్స్‌లో చాలాసేపు రాహుల్, కోహ్లీ మాట్లాడుకుంటూ కనిపించారు. ఈ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్ బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్‌కూడా రాహుల్‌ప్రాక్టీస్‌ను గమనించారు. కోహ్లీతో 20 నిమిషాలపాటుమాట్లాడిన రాహుల్ నెట్స్‌లోప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రాక్టీస్‌లోకూడా రాహుల్‌వద్దకువెళ్లిన కోహ్లీ ఫుట్‌వర్క్, స్టాన్స్ విషయంలో చిట్కాలు కొన్ని చెప్పాడు.



## అఫ్ఘాన్‌పై శ్రీలంక ఘనవిజయం

### ఆరువికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా గబ్బా వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘ నిస్తాన్ మీద శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి శ్రీలంక విజయాన్ని ముద్దా డింది. దీనితో సెమీస్‌కు వెళ్లేందుకు అవకాశాలను శ్రీలంక సజీవంగానే ఉంచుకుంది. మ్యాచ్‌లో ధనంజయ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 42 బంతుల్లో 66 పరుగులుచేసి జట్టు విజయం సాధించడంలో కీలకంగా మారాడు. కుశాల్‌మెండిస్ 27 బంతుల్లో 25 పరుగుల ఉచరిత్ 18 బంతుల్లో 19 పరుగులు రాజపక్ష 14 బంతుల్లో 18 పరుగులుచేసారు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో హసరంగామూడు వికెట్లు, లాహీరు కుమార రెండు వికెట్లు తీయగా ధనంజయకూడా ఒక వికెట్‌తీసాడు. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచు కున్న ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 144 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంకముందుంచారు.ఓపెనర్ గుర్బాజ్ 24బంతులుఆడి 28 పరుగులుచేయగా ఉస్మాన్‌ఘని 27 బంతులకు 27 పరుగులుచేసాడు. ముజీబుర్ రెహ్మాన్ రెండు వికెట్లు తీయగా రషీద్‌ఖాన్ రెండుతీసినా లక్ష్యఛేదనలో శ్రీలంకను కట్టడిచేయలేకపోయారు.

## బంగ్లాజట్టుతో అమీతుమీకి టీమిండియా రెఢీ

### నేడు అడిలైడ్‌లో రెండుజట్లమధ్య అసలైన పోరు

**అడిలైడ్:** టీ20 ప్రపంచకప్ 2022లో దక్షిణాఫ్రికా చేతిలో ఖంగుతిన్న టీమిండియా మరో కీలకపోరుకు సిద్ధం అయింది. బుధవారం అడిలైడ్ వేదికగా బంగ్లా దేశ్‌తో పోటీపడుతోంది. సెమీస్‌రేసులో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిందే. భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్నజట్టే అయినా ఏమాత్రం లైట్‌తీసుకోడానికి అవకాశం లేదు. 2016 టి20 ప్రపంచకప్‌లో బంగ్లా ఓడించినంతపనిచేసింది. ఈ క్రమంలోనే టీమిండియా అన్ని విధాలుగా సిద్ధమవుతోంది. అయితే ఈమ్యాచ్‌లో అడిలైడ్ పిచ్ కోహ్లీకి కలిసొస్తుంది.ఇప్పటివరకూ మూడు ఫార్మాట్లలోకలిపి తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన విరాట్ 13 ఇన్నింగ్స్‌లో 843పపరుగులుచేసాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉండగా అత్యధికస్కోరు 141. అడిలైడ్‌లో ఒకే ఒక టి20 మ్యాచ్ ఆడిన విరాట్ 90పరుగులతో అజేయంగా ఉన్నాడు. అసలే వర్షం ముప్పు ఉన్న ఈమ్యాచ్‌లో ఫలితం తేడా కొడితే భారత్ తట్టాబుట్టాసర్దుకుని ఇంటికి రావాల్సిందేనని కామెం ట్‌చేస్తున్నారు. గ్రూప్2లో ఐదు పాయింట్లతో దక్షిణాఫ్రికా టాప్‌లో ఉండగా భారత్ 4 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సైతం నాలుగుపాయింట్లతో ఉన్నప్పటికీ రన్‌రేట్‌కారణంగా మూడోస్థానానికి పరిమితమైంది. భారత్ సెమీస్ చేరాలంటే బంగ్లాదేశ్‌పై గెలవడంతోపాటు జింబాబ్వేను ఓడించాలి. ఈ రెండింటిలో ఒక్కటి ఓడినా వర్షంతో రద్దయినా విపత్కరపరిస్థితులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.



## ఫిఫా వరల్డ్‌కప్‌కు పాల్ పోగ్బా దూరం!

**దోహా:** ప్రపంచవ్యాప్తంగా అత్యంత క్రేజ్ ఉన్న సాకర్ సమరానికి కొద్దిరోజులుమాత్రమే మగిలి ఉంది. ఈనెల 20నుంచి డిసెంబరు 18వరకూ జరగనున్న ఫిఫా వరల్డ్‌కప్ మెగా టోర్నీకోసం అభిమానులు ఆసక్తితో ఉన్నారు. 2018లో అంచనాలకు భిన్నంగా ఫేవరేట్ టీమ్స్‌కు చెక్‌పెడుతూ టైటిల్ ఛాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్ ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది. గత ప్రపంచకప్‌లో ఫ్రాన్స్ విజేతగా నిలవడంతో ఆజట్టుస్టార్ ఆటగాడు, మిడ్ పీల్డర్ పాల్ పోగ్బాది కీలకపాత్ర. అయితే ఈసారి మాత్రం ఫ్రాన్స్ ఆశలు అవిరయ్యేలా ఉన్నాయి.ఇప్పటికే స్టార్‌ప్లేయర్ ఎన్‌గోలో కాంటే గాయంతో ఫిఫా వరల్డ్‌కప్‌కు దూరంకాగా తాజాగా పోల్ పోగ్బా కూడా సాకర్ సమరంనుంచి వైదొలిగాడు. సెప్టెంబరులో మోకాలికి సర్జరీచేయించుకున్న పోగ్బా ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఆతని ఏజెంట్ రఫేలా పిమెంటా వివరాలు వెల్లడించింది. ప్రపంచకప్‌కు ముందే తన క్లబ్‌టీమ్ జువెంటస్‌కు అందుబాటులో ఉంటాడని భావించారు. కానీ 29ఏళ్ల పోగ్బా కోలుకోడానికి మరింత సమయం పడుతుంది. గడచిన రెండువారాల్లోజరిపిన వైద్య సమీక్షలుచూస్తేపోగ్బా తన మోకాలిసర్జరీనుంచి పూర్తిగా కోలుకోలేదని తేలినట్లు ఆమె చెప్పింది.

# వాణిజ్యం


## జిఎస్‌టి వసూళ్లు రూ.1.50 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. అక్టోబరు నెలకుగానూ రూ.1,51,718 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాదితో పోలిస్తే వసూళ్లు 16.6 శాతం మేర పెరగడం విశేషం. గతేడాది ఇదే సమయంలో రూ.1.30 లక్షల కోట్ల మేర జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. తాజా వసూళ్లలో సిజిఎస్‌టి కింద రూ.26,039 కోట్లు, ఎన్‌జిఎస్‌టి కింద రూ.33,396 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. ఐజిఎస్‌టి కింద రూ.81,778 కోట్లు సమకూరినట్లు పేర్కొంది. రూ.10,505 కోట్లు సెస్సుల రూపంలో వసూలైనట్లు వెల్లడించింది. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ యేడాది ఏప్రిల్‌లో అత్యధిక వసూళ్లు నమోదయ్యాయి. ఆ నెలలో రూ.1.67 లక్షల కోట్లు జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. వసూళ్లపరంగా అక్టోబరు నెల రెండోస్థానంలో నిలిచింది. మరోవైపు రూ.1.4 లక్షల కోట్లపైన జిఎస్‌టి వసూళ్లు నమోదవ్వడం ఇది వరుసగా ఎనిమిదోసారి. జిఎస్‌టి అమల్లోకి వచ్చాక తొమ్మిదో సారి కావడం విశేషం. ఇక తెలుగు రాష్ట్రాల జిఎస్‌టి వసూళ్ల విషయానికి వస్తే, ఎపిలో గతేడాది ఇదే నెలలో రూ.2879 కోట్లు వసూళ్లు జరగ్గా, ఈ యేడాది రూ.3,579 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. గతేడాదితో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లలో 24శాతం వృద్ధి నమోదైంది. తెలంగాణలో గతేడాది అక్టోబర్‌లో రూ.3,854 కోట్లతో పోలిస్తే ఈ యేడాది 11శాతం అధికంగా 4,284 కోట్ల రూపాయలు వసూళ్లు జరిగినట్లు కేంద్రం తెలిపింది.



## తగ్గిన వాణిజ్య సిలిండర్ల ధర

**ముంబై, నవంబరు 1:** ద్రవ్యోల్బణంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు నవంబర్ 1న ఇంధన కంపెనీలు కొంత ఊరటనిచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్లపై ఏకంగా రూ.115.50ను తగ్గించాయి. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. దేశంలో జులై నెల నుంచి ఇప్పటి వరకు వీటి ధరలను చమురు సంస్థలు మార్చకుండా స్థిరంగా కొనసాగిస్తున్నాయి. ఢిల్లీలో 19 కిలోల ఇండియన్ గ్యాస్ సిలిండర్ కొత్త ధర రూ.1,744గా ఉండగా, గతంలో రూ.1,859.50గా ఉంది. ముంబైలో రూ.1,696కి చేరుకున్నాయి. చెన్నైలో రూ.1,893కి చేరుకోగా, కోల్‌కతాలో రూ.1,846కి చేరుకున్నాయి. ఢిల్లీలో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.1,053గా ఉండగా, కోల్‌కతాలో రూ.10,79, చెన్నైలో 1,068.50, ముంబైలో రూ.1,052గా నమోదవుతున్నాయి. జులై వాణిజ్య సిలిండర్ ధర రూ.9 తగ్గింది. జూన్‌లో రూ.198, ఆగస్టులో రూ.36, సెప్టెంబర్‌లో రూ.100, అక్టోబర్ నెలలో రూ.25.50 చొప్పున తగ్గించింది. నవంబర్ నెలలో కంపెనీలు రూ.115.50 మేర తగ్గించింది. మొత్తంగా చూస్తే జూన్ నుంచి ఇప్పటి వరకు వాణిజ్య సిలిండర్ ధర రూ.619 మేర తగ్గింది. ఇది కమర్షియల్ సిలిండర్ వినియోగదారులకు పెద్ద ఊరట.



## టాటా స్టీల్ మాజీ ఎండి మృతి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత ఉక్కు మనిషిగా పేరొందిన ఇరానీ టాటా స్టీల్ రిటైర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ జంషెడ్ జె ఇరానీ సోమవారం అర్ధరాత్రి జంషెడ్‌పూర్‌లో కన్నుమూసినట్లు టాటాస్టీల్ తెలిపింది. ఇరానీ 2011లో టాటా స్టీల్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి పదవీ విరమణ పొందారు. టాటా స్టీల్ కంపెనీ పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన జంషెడ్ ఇరానీ 43యేళ్ల పాటు సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అతను జూన్, 1936న నాగ్‌పూర్‌లో జిజి ఇరానీ, ఖోర్షెడ్ ఇరానీలకు జన్మించాడు. అతనికి భార్య డైసీ, ముగ్గురు పిల్లలున్నారు. గుణాత్మక ఉద్యమానికి మార్గదర్శకులలో ఇరానీకి గుర్తింపు ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడగల నాణ్యతను కొనసాగించినప్పటికీ, ప్రపంచంలోనే అతి తక్కువ ధర కలిగిన ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించడంపై దృష్టిసారించి, టాటా స్టీల్‌ను తిరిగి ఆవిష్కరించుకునేలా అతను ప్రారంభించాడు. అతను 2003లో టాటా ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించాడు. జూన్2, 1936న నాగ్‌పూర్‌లో జిజి ఇరానీ, ఖోర్షెడ్ ఇరానీ దంపతులకు జన్మించారు. అతను 1956లో సైన్స్ కళాశాల నుంచి బిఎస్‌ఇ, 1958లో నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి జియాలజీలో ఎంఎస్‌ఇ పొందాడు. తర్వాత అతను యుకెలోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయానికి జెఎన్‌గా వెళ్లాడు. టాటా స్కాలర్, అక్కడ అతను 1960లో మెటలర్జీలో మాస్టర్స్, 1963లో పిహెచ్‌డిని పొందాడు. ఇరానీ 1963లో షెఫీల్డ్‌లోని బ్రిటీష్ ఐరన్ అండ్ స్టీల్ రీసెర్చ్ అసోసియేషన్‌తో తన వృత్తిపరమైన వృత్తిని ప్రారంభించాడు. అయితే దేశం పురోగతికి దోహద పడాలని ఎల్లప్పుడూ తహతహలాడేవాడు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌కు అసిస్టెంట్‌గా 1968లో టిస్కోలో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. అతను 1978లో జనరల్ సూపరింటెంట్‌గా, 1979లో జనరల్ మేనేజర్‌గా, 1985లో టాటా స్టీల్‌కు ప్రెసిడెంట్‌గా మారారు. ఆ తర్వాత 1988లో టాటా స్టీల్‌కు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసి 2001లో పదవీ విరమణ చేశారు. అతను 1981లో బోర్డ్ ఆఫ్ టాటా స్టీల్‌లో చేరారు. 2001 నుంచి ఒక దశాబ్దం పాటు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. టాటా స్టీల్, టాటా సన్స్‌తో పాటు, డాక్టర్ ఇరానీ టాటా మోటార్స్, యు టాటా టెలిసర్వీసెస్‌తో పాటు టాటా గ్రూప్ కంపెనీలకు డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.



## అమెరికా సంస్థ నిర్ణయంతో యాక్సిస్ బ్యాంకు పతనం

**ముంబై, నవంబరు 1:** అమెరికాలోని బోస్టర్ ఆధారిత బైన్ కేపిటల్ మంగళవారం మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉందని సమాచారం. ఇందుకు ఫ్లోర్ ధర ఒక్కో షేరుకు రూ.888గా నిర్ణయించబడినట్లు తెలుస్తోంది. దీనికి ముందు మార్కెట్లు ముగిసే సమయానికి యాక్సిస్ బ్యాంకు షేర్లు రూ.906 వద్ద ముగిశాయి. బైన్ కేపిటల్‌కు యాక్సిస్ బ్యాంకులో మూడు ఫండ్‌ల ద్వారా 4.24 శాతం వాటాను కలిగి ఉంది. యాక్సిస్ బ్యాంకు మూల ధన స్థావరాన్ని విస్తరించడంలో సహాయపడటానికి నవంబరు 2017లో బోస్టన్‌కు చెందిన బైన్ ఒక ప్రైవేట్ రుణదాతలో రూ.11,626 కోట్లపెట్టుబడి పెట్టే ఒక కన్సార్టియానికి నాయకత్వం వహించింది. యేడాది ప్రాతిపదికన 25.25శాతం పెరిగింది. గడచిన ఆరు నెలల్లోనే 20శాతం రాబడిని అందించింది. అక్టోబరు 27, 2022న ఈ షేరు యేడాది గరిష్టమైన రూ.920కి చేరుకుంది. స్టాక్ యేడాది కనిష్ట ధర రూ.618.25గా ఉంది.



## ఈక్విటీ సూచీలకు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల అండ

**ముంబై, నవంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లకు మద్దతు నిచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 61,065.58 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 374.76 పాయింట్లు లాభపడి 61,121.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 133.20 పాయింట్లు పెరిగి 18,145.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.65 రూపాయల వద్ద స్థిరపడింది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, విప్రో వింటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, రిలయన్స్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీయ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో బలమైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సన్‌ఫారా షేర్లు ఇంట్రాడే మూడు శాతానికిపైగా పెరిగి 1,048 రూపాయల వద్ద రికార్డు గరిష్టానికి చేరాయి.

## యుపిఐ లావాదేవీలు 730 కోట్లు

**ముంబై, నవంబరు 1:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ లావాదేవీలు అక్టోబరులో రికార్డుస్థాయిలో 730 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవాల విలువ రూ.12.11 లక్షల కోట్లని తెలిపింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్యలో 73శాతం, విలువ 57శాతం పెరిగాయి. 2021 అక్టోబరులో లావాదేవీల సంఖ్య 325 కోట్లే కావడం విశేషం. పండుగ సీజన్ నేపథ్యంలోనే లావాదేవీల సంఖ్య, విలువ గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్లుగా లావాదేవీలు విస్తరిస్తూ వస్తున్నాయి. కొవిడ్ కారణంగా మధ్యలో కొన్ని నెలలు మినహాయిస్తే ప్రతినెలా వృద్ధి నమోదవుతూనే ఉంది. ఈ యేడాది మేలో తొలిసారి యుపిఐ లావాదేవీల విలువ రూ.10 లక్షల కోట్లు దాటింది.

## బైజూస్ ఉద్యోగులకు ఉద్వాసన

### క్షమించాలంటూ సిఇఒ రవీంద్రన్ భావోద్వేగం

**ముంబై, నవంబరు 1:** ఎడ్టెక్ మేజర్ బైజూస్ ఇటీవలి కాలంలో భారీగానష్టాలను మూటకట్టుకుంది. కరోనా తర్వాత భారీగా అడ్వర్టైజింగ్ కోసం వెచ్చించడంతో ఈ స్టార్టప్ పరిస్థితి కొంత దిగజారింది. ఖర్చులను తగ్గించుకోవటానికే ఇప్పుడు ఉద్యోగులను భారీగా తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. బైజూస్ దాదాపు 2,500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. దీనిపై వ్యవస్థాపకుడు, సిఇఒ రవీంద్రన్ స్పందించారు. ఈ నిర్ణయాన్ని తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, అందుకు తనకు 'నిజంగా క్షమించాలని' ఆయన ఇ-మెయిల్ ద్వారా కోరారు. తొలగింపునకు గురవుతున్న ఉద్యోగులు తనలో 5శాతమేనని ఆయన వ్యాఖ్యానించారు. లాభాలు ఆర్జించాలంటే భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇ-మెయిల్‌లో వెల్లడించారు. కంపెనీని సుస్థిరమైన వృద్ధిబాటలో నడిపించేందుకు తీసుకున్న నిర్ణయంగా చెప్పారు. దీనిని లే ఆఫ్ కింద చూపడడం లేదని, కంపెనీని స్థిరమైన వృద్ధిబాటలో ఉంచడం ద్వారా తొలగించిన ఉద్యోగులను తిరిగి తీసుకురావడం ఇప్పుడు తనకున్న ప్రథమ ప్రాధాన్యతని భావోద్వేగ వీడ్కోలు నోట్‌లో ఉద్యోగకులకు తెలిపారు. ఉద్యోగులు తన జీవితంలో భాగమని అందులో వ్యాఖ్యానించారు. దేశంలో అత్యంత విలువైన స్టార్టప్ అయిన బైజూస్ గత నాలుగు సంవత్సరాలుగా విపరీతంగా అభివృద్ధి చెందింది. "ఇప్పుడు స్థిరంగా అభివృద్ధి చెందడం" లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి 2018-21 హైపర్ గ్రోత్ సంవత్సరానికి కంపెనీ వెల్లడించింది. కానీ 2022 కంపెనీ వ్యాపారంలో అనుకోని మార్పును తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించిన కంపెనీ ప్రస్తుతం లాభదాయకతకు ప్రాధాన్యత ఇస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14